RNI. No: TELTEL/2023/88215

# తెలంగాణ దిశ

TELANGANA DISHA TELUGU DAILY
తెలుగు దినపత్రిక

| మల్కాజిగిరి | సంపుటి : 3 | సంచిక : 121 | ఎడిటర్ : మెరుగు చంద్రమోహన్ | శనివారం,నవంబర్,1,2025 | పేజిలు : 8 వెల : రూ.4/- |
|---|---|---|---|---|---|
| MALKAJGIRI | VOLUME : 3 | ISSUE NO : 121 | EDITOR : MERUGU CHANDRAMOHAN | Saturday,November,1,2025 | PAGES : 8 RS : 4 /- |





## క్యూబా లొంగిపోదు

**- అమెరికా ప్రోద్బలంతోనే ఉగ్రవాదం**
**- క్యూబా విదేశాంగమంత్రి రోడ్రిగ్జ్**

న్యూయార్క్ : క్యూబా ఎప్పటికీ సామ్రాజ్యవాదులకు లొంగిపోదని క్యూబా విదేశాంగ మంత్రి ఎడ్వర్డో రోడ్రిగ్జ్ స్పష్టం చేశారు. ఐక్యరాజ్య సమితి జనరల్ అసెంబ్లీలో " క్యూబాపై యూఎస్ విధించిన ఆర్థిక, వాణిజ్య ఆంక్ష లను ముగించాలి " అనే తీర్మానాన్ని అమెరికా వ్యతిరే కించింది. క్యూబాపై తీర్మానానికి 165 దేశాలు అను కూలంగానూ, 7 దేశాలు వ్యతిరేకంగానూ ఓటు వేశా యి. 12 దేశాలు ఓటింగ్‌కు దూరంగా ఉన్నాయి. క్యూబా లో ప్రజాస్వామ్యం లేదని, మానవ హక్కుల ఉ ల్లంఘనలు జరుగుతున్నామని ఉగ్రవాదులకు మద్దతు తెలుపు తుందని ఆరోపించింది.





హైదరాబాద్,తెలంగాణ దిశ: తెలంగాణ మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణ స్వీకారం చేశారు.గవర్నర్ జి ష్ణుదేవ్ వర్మ ఆయనతో ప్రమాణం చేయించారు. కార్యక్రమంలో సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రులు పా ల్గొన్నారు. హైదరా బాద్ రాజ్‌భవన్‌లో జరిగిన ఈ కార్యక్రమంలో గవ ర్నర్ జిష్ణుదేవ్ వర్మ అజారుద్దీన్‌ తో ప్రమాణం చేశారు. అల్లా సాక్షిగా ఇంగ్లీషులో ఆయన ప్రమాణం చేశారు. అంతరం గవర్న్, సిఎంలు పుష్పగుచ్చాలు ఇచ్చి అభి నందనలు తెలియ చేశారు. మధ్యాహ్నం 12.15 గంటల ప్రాంతంలో ప్రమాణ స్వీకారం చేయించారు. కేబినెట్ విస్తరణలో భాగంగా ఆయన ఒక్కరే మంత్రి గా ప్రమాణం చేశా రు. ఈ కార్యక్రమానికి సీఎం రేవంత్ రెడ్డి, పలువురు మంత్రులు హాజరయ్యారు. నూతన మంత్రికి శు భాకాంక్షలు తెలిపారు. ఇంతకీ ఏశాఖను కేటాయి స్తారు అనే అంశంపై క్లారిటీ లేదు.మంత్రి వర్గ విస్తరణపై గత కొన్ని రోజులుగా ఏఐసీసీలో కసరత్తు జరిగింది. రాష్ట్రమంత్రి వర్గ విస్తరణకు ఇటీవల ఏఐసీసీ గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. ప్రస్తుతం రాష్ట్ర కేబినెట్‌లో 15 మంది ఉండగా.. మరో ముగ్గురికి మంత్రి పదవులు ఇచ్చేందుకు అవకాశముంది. అయితే, ముస్లిం మైనార్టీ వర్గానికి చెందిన అజాహరుద్దీన్‌కు మాత్రమే ప్రస్తుతం మంత్రి పదవి ఇవ్వాలని నిర్ణయించారు.



## మంత్రిగా అజారుద్దీన్ ప్రమాణం

**- రాజ్‌భవన్‌లో ప్రమాణం చేయించిన గవర్నర్**
**- సిఎం రేవంత్ , మంత్రులు తదితరుల హాజరు**




## బీహార్ ఎన్డీయే కూటమి మేనిఫెస్టో విడుదల

**- బీహార్ అసెంబ్లీ ఎన్నికలకు ఎన్డీయే 'సంకల్ప్ పత్ర' విడుదల**
**- కోటి ఉద్యోగాలు, ప్రతి జిల్లాలో మెగా స్కిల్ సెంటర్ ఏర్పాటు హామీ**
**- రైతులకు ఏటా రూ.9,000.. 'కర్పూరీ ఠాకూర్ కిసాన్ సమ్మాన్ నిధి' ప్రకటన**
**- ఈబీసీ కుటుంబాలకు రూ.10 లక్షల ఆర్థిక సాయం, ప్రత్యేక కమిటీ ఏర్పాటు**
**- పేదల కోసం ఉచిత రేషన్, విద్యుత్, వైద్యంతో 'పంచామృత్ గ్యారెంటీ'**

పాట్నా:బీహార్ అసెంబ్లీ ఎన్నికల కోసం అధికార ఎన్డీయే కూటమి శు క్రవారంమేనిఫెస్టో విడుదల చేసింది. కోటి ఉద్యోగాల హామీతోపాటు కోటి మంది మహిళలను లక్షాధికారులుగా చేయడమే తమ లక్ష్యంగా అందులో ప్రకటించుకుంది. నేడు పాట్నాలోని మౌర్య హెూటల్‌లో నిర్వహించిన ఈ కార్యక్రమంలో బిజెపి జాతీయాధ్యక్షుడు జేపీ నడ్డా ముఖ్య అతిథిగా పాల్గొని ఎన్డీయే జాయింట్ మేనిఫెస్టోను విడుదల చేశారు. ఈ కార్యక్రమంలో ముఖ్యమంత్రి నితీష్ కుమార్‌తో పాటు కేంద్ర మంత్రి ధర్మేంద్ర ప్రధాన్, మిత్రపక్షాల నేతలు పాల్గొన్నారు. బీహార్ అసెంబ్లీ ఎన్నికల తొలి దశ పోలింగ్‌కు సరిగ్గా వారం ఉంది. నవంబర్ 6 లోపు.. నేషనల్ డెమొక్రటిక్ అలయన్స్ వికసిత్ బీహార్ కోసమంటూ ఎన్నికల మేనిఫెస్టోను ఎన్డీయే కూటమి విడుదల చేసింది. వలస కార్మికుల సంఖ్య అధికంగా ఉన్న రాష్ట్రంలో కోటి ఉద్యోగాల హామీ కీలక ప్రకటనగా మారింది. అలాగే.. మహిళా సాధికారత పేరిట లక్షపతి దీదీల హామీపైనా చర్చ జరిగే అవకాశం కనిపిస్తోంది.





## సలహాదారులుగా సుదర్శన్ రెడ్డి, ప్రేమ్‌సాగర్ రావులు

## ఇద్దరికీ క్యాబినేట్ హోదాతో నియామకాలు

హైదరాబాద్,తెలంగాణ దిశ: సీఎం రేవంత్ రెడ్డి ప్రభుత్వం మరో వ్యూహాత్మక నిర్ణయం తీసుకుంది. సీనియర్ నేత, బోధన్ ఎమ్మెల్యే సుదర్శ న్‌రెడ్డిని ప్రభుత్వ సలహాదారుగా నియమిస్తూ ప్రభుత్వం ఉత్తర్వులుజారీచేసింది. ఈనేపథ్యం లోఆయనకు ఆరు గ్యారంటీల అమలు బాధ్యతలు అప్పగిం చిఅంది.కేబినెట్ విస్తరణలో చోటు దక్కకపోవడంతో నిరాశ చెందినసుదర్శన్ రెడ్డికి ఇ ప్పుడు కీలకమైన బాధ్యత లభించ డం,పార్టీఅంతర్గత రాజకీయాల్లో సమతుల్యత సాధించే ప్రయత్నంగా విశ్లేషకులు భావిస్తున్నారు.మంత్రిపదవి ఆశిం చినమరో సీనియర్ నేత,మంచి ర్యాల ఎమ్మెల్యేప్రేమ్ సాగర్ రావును సివిల్ సప్లై కార్పొరేషన్ ఛైర్మన్‌గా నియమిస్తూ అధిష్టానం నిర్ణయం తీసుకుంది.మొత్తాని కి, బుజ్జగి ంపు చర్యలు సఫలీ కృతమైనట్లు కాంగ్రెస్ భావిస్తోంది.

## శత్రువుల ఇంట్లోకి చొరబడి మరీ కొడతాం

**ప్రధాని మోదీ హెచ్చరిక**

**- సర్దార్ పటేల్ 150వ జయంతి వేడుకల్లో ప్రధాని మోదీ ప్రసంగం**
**- 'ఆపరేషన్ సిందూర్'తో భారత్ శక్తి ఏంటో ప్రపంచానికి తెలిసిందన్న మోదీ**
**- గత ప్రభుత్వాలు ఓటు బ్యాంకుల కోసం దేశ భద్రతను విస్మరించాయని విమర్శ**
**- దేశంలో నక్సలిజాన్ని చాలా వరకు నియంత్రించామని వెల్లడి**
**- చట్టవిరుద్ధ చొరబాటుదారులందరినీ ఏరివేస్తామని ప్రతిజ్ఞ**

గుజరాత్: శత్రువులకు భారత్ ఇచ్చే సమాధానం ఇప్పుడు చాలా స్పష్టంగా, బలంగా, ప్రపంచానికి కనిపించేలా ఉందని ప్రధానమంత్రి నరేంద్ర మోదీ అన్నారు. సర్దార్ వల్లభ్‌భాయ్ పటేల్ 150వ జయంతిని పురస్కరించుకుని శుక్రవారం గుజరాత్‌లోని 'స్టాట్యూ ఆఫ్ యూనిటీ' వద్ద జరిగిన కార్యక్రమంలో ఆయన ప్రసంగించారు. 'ఆపరేషన్ సిం దూర్' ద్వారా శత్రు భూభాగంలోకి ప్రవేశించి మరీ దాడులు చేయగల మని భారత్ నిరూపించిందని ఆయన స్పష్టం చేశారు."ఎవరైనా భారత్ వైపు కన్నెత్తి చూసే సాహసం చేస్తే, భారత్ వారి ఇంట్లోకి చొరబడి మరీ దెబ్బకొడుతుందని 'ఆపరేషన్ సిందూర్'తో ప్రపంచమంతా చూసింది. పాకిస్థాన్‌కు, ఉగ్రవాద నిర్వాహకులకు భారత్ అసలైనశక్తి ఏంటో బాగా తెలుసు" అని ప్రధాని అన్నారు. దేశ భద్రత విషయంలో తమ ప్రభుత్వ దృఢ వైఖరి, సర్దార్ పటేల్ ఆశయాలకు అనుగుణంగానే ఉందని ఆయన పేర్కొన్నారు. జాతీయ ఐక్యతా దినోత్సవం (రాష్ట్రీయ ఏక్తా దివస్) సందర్భంగా ప్రధాని కాంగ్రెస్‌పై తీవ్ర విమర్శలు చేశారు. కాంగ్రెస్ పార్టీ పటేల్ ఆశయాలను పూర్తిగా మరిచిపోయిందని ఆరోపిం చారు. కేవలం బాహ్య శత్రువులకే కాకుండా నక్సలిజం, చొరబాట్లు వంటి అంతర్గత సవాళ్లను ఎదుర్కోవడంలో కూడా తమ ప్రభుత్వానికి పటేల్ ఆదర్శాలే మార్గనిర్దేశం చేస్తున్నాయని తెలిపారు.





## తెలంగాణ రైతులపై మొంథా దెబ్బ

- కొట్టుకు పోయిన కల్లాల్లో ఆరబోసిన ధాన్యం
- కోయని వరి చేలన్నీ నీట మునిగన దృశ్యం
- గోడదెబ్బ..చెంపదెబ్బలా రైతుల పరిస్థితి

వరంగల్,తెలంగాణ దిశ:: మొంథా తుఫాన్ ప్రభావంతో తెలంగాణ వ్యాప్తంగా రైతులు తీవ్రంగా నష్టపోయారు. పలుచోట్ల ఆరబోసిన ధాన్యం కొట్టుకుపోయింది. అలాగే పలుచోట్ల పంట లు నీట మునిగాయి. గోడదెబ్బ చెంపదెబ్బలా రైతుల పరిస్థితి దయనీయంగా ఉంది. ప్రభుత్వానికి అందిన వ్యవసాయ శాఖ ప్రాథమిక నివేదిక ప్రకారం.. రాష్ట్రవ్యాప్తంగా సుమారు ఐదు లక్షల ఎకరాల్లో పంటలు దెబ్బతిన్నాయి.పంజా విసిరిన మొంథా తుఫాన్ దాటికి తల్లడిల్లుతున్న అన్నదాతలను, నిరాశ్రయులను ప్రభుత్వం ఆదుకో వాలని మండల ప్రజలు అర్థిస్తున్నారు. మూడు, నాలుగు నెలలు కష్టపడి పెంచి పెద్ద చేసిన పొలాలు చేతికందే దశలో ఒక్క వర్షం అతలాకుతలం చేసింది. రెండు మూడు రోజుల్లో వరి కోయడానికి సిద్ధంగా ఉ న్న రైతులను తుఫాను నిండా ముంచింది. కురిసిన భారీ వర్షంతో పొలాలు కింద పడిపోయి మడికట్లలో నీళ్లు నిలిచిపోయి గొలుసు మొత్తం వాలిపోయింది. ఎక్కడో చోట తప్ప దాదాపు అన్ని పొలాలు నేలవాలాయి. వరి కోయని రైతుల పరిస్థితి ఒకలా ఉంటే కోసిన రైతుల కన్నీటివ్యథ మరో తీరుఉన్నది. అమ్ముకునేందుకు కళ్ళాల్లో పోసి ఆరబోసిన తరుణంలో వర్షం రావడంతో తడిసి ముద్దయి పోయాయి. వర్షం వస్తుందన్న సమాచారంతో రాశులుగా పోసిన ప్పటికీభారీ వర్షానికి తడిసి పోయాయి. మరోవైపు కల్లాల నుంచి నీళ్లు బయటకు పోలేని పరిస్థితుల్లో పూర్తిగా నీటిమట్ట మయ్యా యి. భారీ వర్షాలకు కుంటలు, వాగులు పొంగిపొర్లడంతో పలు గ్రామాలకు రాకపోకలు బంద్ అయ్యాయి.




**పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదికలు**
**మృథి చెందిన వారికి 5లక్షల రిహారం**
**ఎకరా పంట నష్టానికి 50వేలు చెల్లింపు**
**ఇసుకమేటలు తొలగించేందుకు ప్రణాళికలు**
**వరంగల్ వరద ప్రాంతాల్లో సిఎం ఏరియల్ సర్వే**
**కలెక్టరేట్‌లో అధికారులతో రేవంత్ సమీక్ష**

## మొంథా తుఫాన్‌తో 12 జిల్లాల్లో ప్రభావం

హనుమకొండ,తెలంగాణ దిశ: 'మొంథా' తుపాను ప్రభావంతో తెలంగా ణలోని 12 జిల్లాల్లో తీవ్ర నష్టం వాటిల్లిందని ముఖ్య మంత్రి రేవం త్‌రెడ్డి అన్నారు. పంట నష్టం, ఆస్తి నష్టం, దెబ్బతిన్న రోడ్లపై నివేదిక లు తెప్పించాలని, ప్రజాప్రతినిధుల వద్దకు వచ్చిన నివేదికలను కలెక్ట ర్లకు పంపాలన్నారు. అన్ని నివేది కలు సమీకరించి నిర్ణీత విధానం లో కేంద్రానికి నివేదించాల్సి ఉం టుందన్నారు. రాష్ట్రంలో వరదలపై సీఎం రేవంత్‌రెడ్డి హనుమకొండ కలెక్టరేట్‌లో సమీ క్ష నిర్వహిం చారు. తుపాను న ష్టాలపై కేంద్ర నిధులు రాబట్టుకో వాల్సి ఉందని, ఈ విషయంలో అలసత్వం ప్రదర్శించవద్దని అధి కారులకు సూచించారు. నిర్లక్ష్యం వహించిన అధికారులపై చర్యల కు వెనుకాడబోమని హెచ్చరించా రు. ధనిక రాష్ట్రమని కేంద్రం నుంచి రావాల్సిన నిధులు వదులుకునే ప్రసక్తే లేదన్నారు.

# ఏఎస్ రావునగర్ లో ఘనంగా మాజీ ప్రధాని ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలు



**ఏఎస్ రావునగర్, అక్టోబర్ 31, (తెలంగాణ దిశ)** :భారత మాజీ ప్రధానమంత్రి స్వర్గీయ ఇందిరా గాంధీ వర్ధంతి వేడుకలను శుక్రవారం రాధికా చౌరస్తాలో ఘనంగా నిర్వహించారు. కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ ఆధ్వర్యంలో జరిగిన వేడుకలలో ఇందిరా గాంధీ చిత్ర పటానికి పూలమాలవేసి నివాళులర్పించారు. కాంగ్రెస్ పార్టీ ఏఎస్ రావునగర్ డివిజన్ అధ్యక్షులు కేశెట్టి ప్రసాద్ మాట్లాడుతూ భారతదేశ రాజకీయ చరిత్రలో మాజీ ప్రధానమంత్రి ఇందిరా గాంధీ ప్రవేశపెట్టిన సంస్కరణలు దేశ అభివృద్ధికి పునాది వేశాయని అన్నారు. ముఖ్యంగా సామాజిక సమానత్వం, పేదరిక నిర్మూలన, రైతుల అభివృద్ధి లక్ష్యాల దిశగా ఆమె చేపట్టిన నిర్ణయాలు నేటికీ దేశ విధానాలపై ప్రభావం చూపుతున్నాయన్నారు. ఇందిరా గాంధీ నాయకత్వంలో దేశంలో వ్యవసాయ రంగంలో విప్లవాత్మక మార్పులు చోటు చేసుకున్నాయన్నారు. హరిత విప్లవం ద్వారా అధిక దిగుబడులు ఇచ్చే విత్తనాలు, ఎరువుల వినియోగం, నీటి సదుపాయాల పెంపు, విద్యుత్ సరఫరా వంటి చర్యలు చేపట్టడం ద్వారా భారతదేశం ఆహార ధాన్య ఉత్పత్తిలో స్వయం సమృద్ధి సాధించిందన్నారు. రైతుల జీవన ప్రమాణాలు మెరుగు పడడంతో పాటు దేశ ఆర్థిక స్థిరత్వానికి ఇది



బలమైన ఆధారంగా నిలిచిందన్నారు .కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు కొత్త అంజిరెడ్డి మాట్లాడుతూ బ్యాంకుల జాతీయకరణతో ఆర్థిక నియంత్రణ ప్రభుత్వం చేతుల్లోకి వచ్చిందన్నారు. ముఖ్యంగా1969లో 14 ప్రధాన వాణిజ్య బ్యాంకులను, 1972లో బీమా రంగాన్ని ప్రభుత్వ ఆధీనంలోకి తీసుకురావడం ఇందిరా గాంధీ తీసుకున్న కీలక నిర్ణయాలలో ఒకటిన్నారు. ఈ సంస్కరణలతో చిన్న వ్యాపారులు, రైతులు, పేద ప్రజలకు బ్యాంకు రుణాలు సులభంగా లభించే మార్గం ఏర్పడిందన్నారు. ప్రజా రంగాన్ని బలపరచడం ద్వారా ఆర్థిక వ్యవస్థలో సమానత్వం దిశగా అడుగులు వేసామని అన్నారు..గరీబీ హటావో నినాదంతో దేశంలో పేదరిక నిర్మూలన కోసం విశేష కృషి చేశారని కొనియాడారు. ఇందులో భాగంగా గ్రామీణాభివృద్ధి, చిన్న పరిశ్రమల ప్రోత్సాహం, మహిళల ఆర్థిక స్వాలంబన కోసం అనేక కార్యక్రమాలు చేపట్టినట్లు గుర్తు చేశారు. పేద వర్గాల అభ్యున్నతికి అనుగుణంగా ఇందిరా గాంధీ తీసుకున్న



విధానాల వల్ల సామాజిక న్యాయం దిశగా కీలక ఘట్టంగా నిలిచిందన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు బొజ్జ రాఘవరెడ్డి, మాజీ కార్పొరేటర్ పజ్జూరి పావని రెడ్డి, పాకాల రాజు, పెద్ది నాగరాజు, పెద్ది శ్రీనివాస్, అజీజ్, ముదిగొండ లింగస్వామి, ఓబీసీ సెల్ స్టేట్ కన్వీనర్ పి. రామలింగం, అల్లురయ్య, తాడూరి అనిల్ కుమార్, ఎస్. శ్రీకాంత్ రెడ్డి తాళ్లపల్లి సందీప్ గౌడ్, భద్రగామ నరసింహ, సింగం కిరణ్, మామిడి శ్రీనివాస్‌లి లిబాజీ భాష, ప్రభాకర్ విజేందర్. తాడూరి ఉషారాణి, సునీత, రాణి, సంధ్య, మాధవి, ఎస్ కె, సలీం, ఎస్ఎం సాహెబ్, జీఎస్ఎన్. రావు, ఎస్ఎం. పీరా, అల్లాబక్షి, సుభాని, మస్తాన్ వలీ, రహమతుల్లా, దస్తగిరి, ఇబ్రహీం, ఎస్ కె. జానీ రహమతుల్లా, కె. విజయలక్ష్మి, మహాలక్ష్మి, రెహమాన్, జానీ, ముత్తు, విజయ్, ఆనందరావు, పద్మావతి, పద్మ, రాధా, నిర్మల, విజయ, లక్ష్మి, పద్మ, లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# గ్రేడ్ మీ ఏఐ సాఫ్ట్ వేర్ తో పేపర్ కరెక్షన్

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**పాఠశాలల్లో చదువుకునే విద్యార్థుల ఎగ్జామ్ పేపర్ లు దిద్దడం టీచర్ లకు ఒక పరీక్ష లాగా ఉంటుంది. కానీ ఇప్పుడు ఉపాధ్యాయులతో అవసరం లేదు. అత్యాధునికి టెక్నాలజీ అందుబాటులోకి వచ్చిన తర్వాత ఎగ్జామ్ పేపర్లను కూడా ఏఐ దిద్దుతుంది. దేశంలోనే మొట్టమొదటిసారిగా హైదరాబాద్ శివరాంపల్లిలోని గాయత్రి హైస్కూల్లో పైలెట్ ప్రాజెక్టు కింద ఏఐ టెక్నాలజీతో ఎగ్జామ్ పేపర్లను దిద్దుతున్నారు. పాఠశాలల్లో విద్యార్థులు రాసే పరీక్ష పత్రాలను ఇక మీదట ఆర్టిఫిషియల్ ఇంటలిజెన్స్(ఏఐ) సహకారంతో దిద్దే సాఫ్ట్‌వేర్ ప్రపంచ వ్యాప్తంగా అందుబాటులోకి వచ్చింది. పాఠశాలల్లో పరీక్ష పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులకు తలనొప్పిగా ఉండేది. ఎక్కువ సమయం పరీక్షా పేపర్లను దిద్దడానికే కేటాయించాల్సి వస్తుంది. నెల పరీక్షలు మొదలుకొని క్వార్టర్లకీ, హాఫ్ ఇయర్లీ, వార్షిక పరీక్షలకు విద్యార్థులు రాసిన పేపర్లు దిద్దాలంటే ఉపాధ్యాయులు చాలా ఇబ్బంది పడేవారు. ప్రస్తుతం మార్కెట్లోకి అత్యాధునిక టెక్నాలజీ అందుబాటు లోకి వచ్చింది. దీంతో ఉపాధ్యాయుల పనిభారం కూడా తగ్గుతోందంటున్నా పాఠశాల నిర్వాహకులు. ఇందుకోసం లిలిలి.ఐతీజీటవఎవ.జీతి.ఇనీఎ అనే టెక్నాలజీని రూపొందించారు. దీని ద్వారా తరగతిలో ఉండే 50 మంది విద్యార్థుల పరీక్ష పత్రాలను రెండు నుంచి ఐదు నిమిషాలలోపు దిద్ది మార్కులు ఇచ్చే విధంగా 'గ్రేడ్ మీ ఏఐ' సాఫ్ట్‌వేర్ పనిచేస్తుంది. పరీక్ష పత్రాలను దిద్ది మార్కులు వేయడమే కాకుండా, ఎక్కడ తప్పు జరిగింది. ఎలా సరిదిద్దుకోవాలో కూడా ఈ సాఫ్ట్‌వేర్ సూచిస్తుంది. దీని ద్వారా ఉపాధ్యాయులకు విద్యార్థుల పరీక్ష పత్రాలను దిద్దడం ఈజీగా మారింది. శివరాంపల్లిలోని శ్రీగాయత్రి హైస్కూల్లో 'గ్రేడ్ మీ ఏఐ' ద్వారా పరీక్ష పత్రాలను దిద్దే కార్యక్రమాన్ని పైలట్ ప్రాజెక్టు గా ప్రారంభించారు. విద్యార్థులకు ఇచ్చిన పరీక్ష పత్రాన్ని ఫొటో తీసి అప్లోడ్ చేయాలి. తర్వాత విద్యార్థులు రాసిన జవాబు పత్రాన్ని ఫొటో తీసి అప్ లోడ్ చేస్తే ఒకటి నుంచి రెండు నిమిషాలలోపు జవాబు పత్రాన్ని కరెక్షన్ చేసి మార్కులు ఇస్తుంది. దాంతో పాటు ఎక్కడ పొరపాటు జరిగింది.. ఎలా సరిదిద్దుకోవాలో కూడా సూచిస్తుంది.

# కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి

## - ఘనంగా ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవ వేడుకలు

## - ఏఐటీయూసీ రాష్ట్ర మాజీ ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్



**కుషాయిగూడ, అక్టోబర్ 31, (తెలంగాణ దిశ)** :కార్మిక హక్కుల సాధనలో ఏఐటీయూసీ విశేష కృషి చేసిందని అల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్(ఏఐటీయూసీ) మాజీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్ అన్నారు. ఏఐటీయూసీ 106వ ఆవిర్భావ దినోత్సవాన్ని పురస్కరించుకొని శుక్రవారం ఏఐటీయూసీ కాప్రా సమితి ఆధ్వర్యంలో ఈసీఐఎల్ చౌరస్తాలో కార్మిక జెండాను ఏఐటీయూసీ సీనియర్ నేత ఎస్. శంకర్ రావు ఎగురవేశారు. ఈ సందర్భంగా ఏఐటీయూసీ రాష్ట్ర మాజీ%అ%ప్రధాన కార్యదర్శి విఎస్. బోస్ మాట్లాడుతూ బొంబాయి నగరంలో 1920 అక్టోబర్ 31 వ తేదీన ప్రముఖ స్వాతంత్ర్య సమరయోధులు లాలా లజపతిరాయ్ అధ్యక్షతన ఆల్ ఇండియా ట్రేడ్ యూనియన్ కాంగ్రెస్ (ఏఐటీయూసీ) ఏర్పడిందన్నారు. నాటి నుంచి కార్మిక వర్గ హక్కుల కోసమేగాక దేశ స్వాతంత్ర్యం కోసం అనేక పోరాటాలు చేసిందన్నారు. ఆ తర్వాత ఆధునిక భారతదేశ నిర్మాణం కోసం అద్వితీయమైన కృషి చేసిందన్నారు. ఇందులో భాగంగా అసాధారణ త్యాగాలు, బలిదానాలు, పోలీసు దాష్టీకాలు, పెట్టుబడుదారీ గూండాల దాడులు, యావత్ జీవిత శిక్షలు, మరణ దండనలతో ఏఐటీయూసీ చరిత్ర యావత్తు ఎరుపెక్కిందన్నారు. కోట్లాది మంది కార్మిక వర్గ గొంతుకగా వారి గుండెల్లో స్థానం సంపాదించుకుందన్నారు. ఈ కార్యక్రమంలో సీపీఐ రాష్ట్ర సమితి సభ్యులు జీ. దామోదర్ రెడ్డి, సీపీఐ జిల్లా కార్యవర్గ సభ్యులు ధర్మేంద్ర, సత్య ప్రసాద్, ఏఐటీయూసీ కాప్రా మండల కార్యదర్శి మిరియాల సాయిలు, ఏఐటీయూసీ నేతలు నారా నర్సింహా, బాబురావు, రాఘవేంద్ర, శ్రీనారాయణ, మోహన్, ఎల్లయ్య, కోల దయనంద్, నర్సింహా రావు, స్వామి దాస్, శ్రీనివాస్, నగేష్, ఆనంద్, గిరిబాబు, శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# నేడు నాగారంలో విద్యుత్ సరఫరాలో అంతరాయం కలిగే ప్రాంతాలు




**నాగారం, అక్టోబర్ 31, (తెలంగాణ దిశ)** :చెట్ల కొమ్మల తొలగించే పనితో పాటు 11 కెవి లీడర్ ఫీడర్ నిర్వహణ (ఎబి స్విచ్ రెక్టిఫికేషన్) కారణంగా శనివారం 33/11 కెవి చక్రిపురం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి శిల్పా నగర్ ఫీడర్ లో 10 ఉదయం గంటల నుండి మధ్యాహ్నం రెండు గంటల వరకు విద్యుత్తు సరఫరా నిలిపి వేయనున్నట్లు నాగారం విద్యుత్ అసిస్టెంట్ ఇంజనీర్ ఎ. రాజేంద్ర ప్రసాద్ తెలిపారు. ఈ కారణంగా శిల్పా నగర్, యెల్లా రెడ్డి కాలనీ, సత్యనారాయణ కాలనీ రోడ్ నెం 1 నుండి 12, శివ సాయి ఎన్క్లేవ్, లోటస్ కాలనీ, జెడి ఎన్క్లేవ్, ఓం సాయి నగర్, కేబుల్ కాలనీ, బాల్ రాజ్ రెడ్డి నగర్, మారుతీ గార్డెన్స్, తిరుమల రాఘవేంద్ర కాలనీ, ప్రభాకర్ రీ ప్రతాప్ మోడి, సాయి ప్రతాప్ ఎన్క్లేవ్, సాయి ప్రతాప్ ఎన్క్లేవ్ నగర్, మల్లికార్జున నగర్, అన్నపూర్ణ కాలనీ, శ్రీనివాస నగర్ లలో విద్యుత్ సరఫరాలో అంతరాయం ఉంటుందని తెలిపారు అదేవిధంగా 33/11 కెవి నాగారం సబ్ స్టేషన్ పరిధిలోని 11 కెవి గాంధీ నగర్ ఫీడర్ పరిధిలో ఉదయం 11 గంటల నుండి 11.30 గంటల వరకు విద్యుత్ సరఫరా నిలిపివేస్తామని తెలిపారు. ఈ కారణంగా గాంధీ నగర్, మాదిరెడ్డి మల్లా రెడ్డి కాలనీ, బిఎమ్ఆర్ ఎన్క్లేవ్, వెస్ట్ గాంధీ నగర్, భవానీ నగర్, శివాలయం, శివానంద పూరి కాలనీ లలో విద్యుత్ సరఫరాకు అంతరాయం కలుగుతుందని తెలిపారు. విద్యుత్ వినియోగదారులు సహకరించాలని ఆయన కోరారు.

# దేశ ఏకీకరణకు కృషి చేసిన మహానేత సర్దార్ పటేల్

## - సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా "ఐక్యత కోసం పరుగు"

## - కుషాయిగూడ ఏసిపి వెంకట్ రెడ్డి







కుషాయిగూడ, అక్టోబర్ 31, (తెలంగాణ దిశ) :జాతీయ సమైక్యత దినోత్సవం పురస్కరించుకొని భారత తొలి హెూంమంత్రి సర్దార్ వల్లభాయ్ పటేల్ జయంతి సందర్భంగా కుషాయిగూడ పోలీసుల ఆధ్వర్యంలో "ఐక్యత కోసం పరుగు" నిర్వహించారు. ఈ సందర్భంగా ఏఎస్ రావునగర్ లోని రాధిక చౌరస్తా నుంచి నేరేడ్ మెట్ చౌదస్తా వరకు 2కె రన్ నిర్వహించారు.పోలీసు అధికారులు, సిబ్బంది, విద్యార్థులు, స్థానిక ప్రజలు పెద్ద సంఖ్యలో దేశ సమైక్యత పరుగులో ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా సర్దార్ పటేల్ సేవలను స్మరించుకున్నారు. ఆయన దేశ ఏకీకరణలో చేసిన కీలక పాత్రను జ్ఞాపకం చేసుకున్నారు. ఈ సందర్భంగా కుషాయిగూడ ఏసిపి వై. వెంకట్ రెడ్డి మాట్లాడుతూ సర్దార్ పటేల్ దేశ ఏకీకరణకు కృషి చేసిన మహానేత అని అన్నారు. ఆయన స్ఫూర్తితో మనం అందరం ఐక్యత, శాంతి, సమగ్రత దిశగా ముందుకు సాగాలని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో కుషాయిగూడ సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి, కుషాయిగూడ డిటెక్టివ్ ఇన్ స్పెక్టర్ వెంకటేశ్వర్లు, నేరేడ్ మెట్ సర్కిల్ ఇన్ స్పెక్టర్ సందీప్ కుమార్, సబ్ ఇన్‌స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, వెంకన్న, శ్రీను, సాయిలు, సతీష్, విజయ్, జాతీయ క్రీడాకారిణి నందిని అగసర, గాయని సాహితీతో పాటు సుమారు ఐదు మంది పాల్గొన్నారు.

# అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా పోలీసుల క్యాండిల్ ర్యాలీ







అమరవీరుల సంస్కరణ వారోత్సవాలలో భాగంగా శుక్రవారం రాత్రి ఏఎస్ రావునగర్ లోని ఎగ్జిబిషన్ గ్రౌండ్ నుంచి ఎఎస్ రావునగర్ చౌరస్తా వరకు 150 మందితో క్యాండిల్ ర్యాలీ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో సర్కిల్ ఇన్ స్పెక్టర్ ఎల్. భాస్కర్ రెడ్డి,సబ్ ఇన్ స్పెక్టర్లు సుధాకర్ రెడ్డి, వెంకన్న, అనిల్, కాలనీవాసులు విఎస్. బోస్, శంకర్ రావు, మల్లికార్జున్ రావు తదితరులు పాల్గొన్నారు.

(కుషాయిగూడ, తెలంగాణ దిశ)

# పద్మ భూషణ్ డాక్టర్ ఏఎస్ రావుకు ఘనంగా నివాళులు



పద్మ భూషణ్ డాక్టర్ ఏఎస్ రావు 22వ వర్ధంతి సందర్భంగా డాక్టర్ ఏఎస్ రావు పురస్కార మండలి ప్రాంగణంలో మండలి సభ్యులు పూలమాలను సమర్పించి శ్రద్ధాంజలి ఘటించారు. వక్తలు మాట్లాడుతూ డాక్టర్ ఏఎస్ రావు భారత దేశ శాస్త్రీయ ప్రగతికి ఎనలేని కృషి చేశారని, నేటి యువతరం ఏఎస్ రావును ఆదర్శంగా తీసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమంలో పురస్కార మండలి అధ్యక్షులు ప్రొఫెసర్ సి. నాగేశ్వర రావు, కార్యదర్శి కె. రామరాజు, ఇతర కార్యవర్గ సభ్యులు పాల్గొని శ్రద్ధాంజలి ఘటించారు.

(ఏఎస్ రావునగర్, తెలంగాణ దిశ)

# జూబ్లీహిల్స్ ఉప ఎన్నికల్లో బిఆర్ఎస్ పార్టీ 'మాట-ముచ్చట'





**జూబ్లీహిల్స్, అక్టోబర్ 31, (తెలంగాణ దిశ)** :జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలలో టిఆర్ఎస్ అభ్యర్థి మాగంటి సునీత గోపినాథ్ విజయాన్ని కాంక్షిస్తూ శుక్రవారం బిఆర్ఎస్ నేతలు "మాట ముచ్చట" కార్యక్రమాన్ని నిర్వహించారు. ఈ సందర్భంగా బిఆర్ఎస్ రాష్ట్ర సీనియర్ నాయకులు చింతల వెంకటేశ్వర్ రెడ్డి ఆధ్వర్యంలో బోరబండ డివిజన్ లోని క్లస్టర్ –6 స్వరాజ్ నగర్, బంజారా నగర్ లలో స్థానిక నాయకులతో కలిసి అలీ కేఫ్ హెూటల్లో ఈ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం చింతల చింతల వెంకటేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ కాంగ్రెస్ నాయకులు హైదరాబాదులో చేస్తున్న అరాచక పాలనను దృష్టిలో పెట్టుకుని జూబ్లీహిల్స్ ప్రజలు నవంబర్ 11న జరగనున్న ఉప ఎన్నికలలో బిఆర్ఎస్ పార్టీ అభ్యర్థి మాగంటి సునీత కారు గుర్తుపై ఓటు అత్యధిక మెజారిటీ తో గెలిపించాలని కోరారు ఈ కార్యక్రమంలో స్థానిక బిఆర్ఎస్ పార్టీ బూత్ కమిటీ సభ్యులు ఎండి. జానీమియా, కార్తీక్, యాదాద్రి భువనగిరి జిల్లాకు చెందిన నాయకులు కార్యకర్తలతో పాటు కుత్బుల్లాపూర్ నాయకులు, కార్యకర్తలు పాల్గొన్నారు.



# అమరవీరుల వారోత్సవాల్లో భాగంగా ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన

కుషాయిగూడ ట్రాఫిక్ పీఎస్ ఆధ్వర్యంలో శుక్రవారం పోలీసు అమరవీరుల సంస్మరణ వారోత్సవాల సందర్భంగా తాళ్లూరి థియేటర్ చౌరస్తాలో ట్రాఫిక్ నిబంధనలపై అవగాహన కల్పించారు. తోపుడు బండ్ల వ్యాపారులు, చిరు వ్యాపారులు, ప్రజలకు, ప్రయాణికులకు అవగాహన కల్పించారు. అదే విధంగా పోలీసు అమరవీరుల త్యాగాలకు సంఘీభావం ప్రకటించారు. అమరవీరులకు నివాళులు అర్పించారు. ఈ కార్యక్రమంలో సబ్ ఇన్ స్పెక్టర్లు జి. మధు,ఎన్.భాస్కర్, ట్రాఫిక్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

(కుషాయిగూడ, తెలంగాణ దిశ)

# సంపాదకీయం

## ఆరెస్సెస్ చుట్టూ కర్ణాటక రాజకీయాలు!

ఒకవైపు ప్రియాంక్ ఖర్గే.. ఇంకోవైపు యతీంద్ర సిద్ధరామయ్య.. ఇద్దరు కాంగ్రెస్ యువ నేతలు ఆల్ ఆఫ్ సడెన్ గా ఆరెస్సెస్ పై విరుచుకుపడడం కర్ణాటక రాజకీయాల్లో హాట్ టాపిక్ అయింది. ఒకరు ఏఐసీసీ అధ్యక్షుడు మల్లికార్జున ఖర్గే కొడుకు. ప్రస్తుతం కర్ణాటక ప్రభుత్వంలో మంత్రి. మరొకరు కర్ణాటక సీఎం సిద్ధరామయ్య కొడుకు. ఎమ్మెల్సీగా ఉన్నారు. ఒకరు ఆరెస్సెస్ ను బ్యాన్ చేయాలి.. పబ్లిక్ ఈవెంట్లకు ఎలాంటి పర్మిషన్లు ఇవ్వొద్దంటే.. మరొకరు.. ఆరెస్సెస్, తాలిబాన్ మైండ్ సెట్ ఒకటే అని, హిందూయిజాన్నే మొత్తం తీసుకురావాలనుకుంటోందన్నారు. దీంతో ఒక్కసారిగా అలజడి పెరిగింది. ఉన్నట్లుండి ఈ ఇద్దరూ ఆరెస్సెస్ ను టార్గెట్ చేసుకోవడం వెనుక ఏం జరుగుతోందన్నది కీ ఫ్యాక్టర్ గా మారింది. అసలు కర్ణాటకలో ఆరెస్సెస్ ఉండొద్దు.. ఆ పదమే వినిపించొద్దు.. యూత్ మైండ్ సెట్ పాడు చేస్తున్నారు.. రాజ్యాంగ వ్యతిరేక పనులు చేస్తున్నారంటూ ప్రియాంక్ ఖర్గే కౌంటర్ ఇచ్చారు. సంఘ్ పై విమర్శల వరకు అయితే వివాదం ఉండేది కాదు. ప్రభుత్వ స్థలాల్లో రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్ కార్యకలాపాలను నిషేధించాలని కోరుతూ కర్ణాటక ఐటీ మంత్రి ప్రియాంక్ ఖర్గే సీఎం సిద్ధరామయ్యకు లేఖ రాసిన తర్వాత కర్ణాటకలో రాజకీయ వివాదం చెలరేగింది. కర్ణాటక కాంగ్రెస్ లో సంఘ్ వ్యతిరేక రాగాలు. లేఖలో ఏముందంటే.. ప్రభుత్వ పాఠశాలలు, ఆట స్థలాలు దేవాలయాలలో సంఘ్ శాఖలు, సమావేశాలను నిర్వహించడం ద్వారా పిల్లలు, యువతలో విభజన ఆలోచనలను ఆర్ఎస్ఎస్ వ్యాపింపజేస్తోందని ఆరోపించారు. అలాంటి కార్యక్రమాలు రాజ్యాంగ విరుద్ధమని, జాతీయ ఐక్యతా స్ఫూర్తికి వ్యతిరేకమన్నారు. వాటిని పూర్తిగా బ్యాన్ చేయాలని స్వరం పెంచుతున్నారు. పోలీసుల అనుమతి లేకుండా జరిగే సంఘ్ శాఖల్లో దండ ఉపయోగిస్తారని, కర్రసాములు ఉంటాయని, పిల్లలు, యువతపై చెడు ప్రభావాన్ని చూపుతాయన్నారు ప్రియాంక్ ఖర్గే. అందుకే ప్రభుత్వ గ్రౌండ్లలో, బైఠక్ అనో, సాంఘిక్ అనో ఏ సమావేశం పెట్టినా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలను నిషేధించాలన్నారు. ఆ దిశగానే కర్ణాటకలో కథ ముందుకెళ్లింది. సర్కార్ కూడా సంఘ్ కార్యకలాపాలపై అడుగు ముందుకేస్తోంది. కర్ణాటక కాంగ్రెస్ నేతల్లో సంఘ్ వ్యతిరేక స్వరాలు. ప్రియాంక్ ఖర్గే అక్కడితో ఆగలేదు. ఆర్ఎస్ఎస్ ప్రతిపాదించిన ఫండమెంటలిస్టిక్ భావజాలం కారణంగా భారత ప్రధాన న్యాయమూర్తి బిఆర్ గవాయ్ పై షూ విసిరే వాతావరణం ఏర్పడిందన్నారు. రాజ్యాంగం ఆదర్శాలను ? ఐక్యత, సమానత్వం సమగ్రతను ? నిలబెట్టే లక్ష్యంతో పని చేసుకువెళ్దామని, అలాంటి ప్రయత్నాలను నిరోధించే లక్ష్యంతో పని చేసే వ్యక్తులను సంస్థలను అడ్డుకోవాలన్న స్వరాలు కర్ణాటక కాంగ్రెస్ లో పెరుగుతున్నాయి. అయితే కర్ణాటకలో ఆర్ఎస్ఎస్ కార్యక్రమాలను ప్రైవేట్‌గా నిర్వహించుకోవచ్చని, ప్రభుత్వ సంబంధిత స్థలాలు, బహిరంగ ప్రదేశాల్లో మాత్రం అనుమతించొద్దంటున్నారు. సంఘ్ ను తాలిబాన్లతో పోల్చిన యతీంద్ర. అటు మల్లికార్జున ఖర్గే కుమారుడు అలా లేఖ రాయగానే.. ఇలా కర్ణాటక ముఖ్యమంత్రి సిద్ధరామయ్య కుమారుడు, కాంగ్రెస్ నాయకుడు యతీంద్ర సిద్ధరామయ్య రాష్ట్రీయ స్వయంసేవక్ సంఘ్‌ను తాలిబన్లతో పోల్చడం పెను దుమారానికి కారణమైంది. తాలిబన్ విదేశాంగ మంత్రి అమిర్ ఖాన్ ముత్తాకి భారత పర్యటన సందర్భంగా యతీంద్ర ఈ కామెంట్ చేయడం చర్చనీయాంశంగా మారింది. మరో కాంగ్రెస్ నాయకుడు బికె హరిప్రసాద్ కూడా ఆర్ఎస్ఎస్ కార్యకలాపాలపై ఆంక్షలు విధించాలని డిమాండ్ చేశారు. సో కర్ణాటక కాంగ్రెస్ లో ఇప్పుడు ఆరెస్సెస్ వ్యతిరేక స్లోగన్స్ పెరుగుతున్నాయి. కోరస్ పెరుగుతోంది. ఉన్నట్లుండి ఎందుకిలా? సంఘ్ గురించి ఏం తెలుసు అని బీజేపీ కౌంటర్. సంఘ్ పై కాంగ్రెస్ నేతలు ఇంతలా ఫైర్ అవుతుంటే.. బీజేపీ ఊరుకుంటుందా.. గట్టిగానే కౌంటర్లు ఇస్తోంది. ఆర్ఎస్ఎస్ నేపథ్యం, ఆ సంస్థ నిర్వహిస్తున్న కార్యకలాపాలు తెలియని వారు మాత్రమే ఇలాంటి కామెంట్లు చేస్తారని కర్ణాటక బిజెపి అధ్యక్షుడు బి.వై. విజయేంద్ర కౌంటర్ ఇచ్చారు. బాధ్యతాయుతమైన పదవిలో ఉన్న ప్రియాంక్ ఖర్గే రాసిన లేఖ ఆయన మూర్ఖత్వాన్ని ప్రదర్శిస్తుందన్నారు. కాంగ్రెస్ రెండు మూడు సార్లు ఆర్ఎస్ఎస్‌ను నిషేధించిందని, కానీ తర్వాత ఆ నిషేధాలను ఉపసంహరించుకుందని విజయేంద్ర అన్నారు. మరి తప్పు లేకపోతే బ్యాన్ ఎందుకు ఎత్తేస్తారని క్వశ్చన్ చేశారు. ఆరెస్సెస్ వ్యతిరేక కామెంట్లు అన్నీ పదవులు కాపాడుకునేందుకు, గాంధీ కుటుంబాన్ని సంతృప్తి పరచడమే లక్ష్యంగా ఉన్నాయంటోంది బీజేపీ. సంఘ్ సేవను ఖర్గే అభినందించారన్న కర్ణాటక బీజేపీ. ఈ డైలాగ్ వార్ సందర్భంగా కర్ణాటక బిజెపి మల్లికార్జున ఖర్గేకు సంబంధించి ఓ ఫోటో షేర్ చేసింది. ఈ ఫోటో 2002 నాటిది. ఇందులో మల్లికార్జున ఖర్గే ఉన్నారు. బెంగళూరులోని నాగవారాలో జరిగిన ఆర్ఎస్ఎస్ కార్యక్రమానికి మల్లికార్జున్ ఖర్గే హాజరైన ఈ పాత ఫోటోను షేర్ చేసింది బీజేపీ. 2002లో కర్ణాటక హోంమంత్రిగా ఉన్నప్పుడు వెళ్లిన సీన్ ను ఎగ్జాంపుల్ గా చూపింది. మీ నాన్న స్వయంగా క్యాంప్ ను సందర్శించి, సామాజిక సేవా కార్యకలాపాలను అభినందించి, పూర్తి సహకారాన్ని అందిస్తే.. ఇవాళ మీరు కాంగ్రెస్ హైకమాండ్‌ను ఆకర్షించేందుకు షో చేస్తున్నారా అని ప్రియాంక్ ఖర్గేను ఉద్దేశించి కామెంట్ పెట్టింది. ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి వెళ్లాడన్న ప్రియాంక్. అయితే ఈ పోస్ట్ పై ప్రియాంక్ ఖర్గే రియాక్ట్ అయ్యారు. బిజెపి వాదన తప్పుడు ప్రచారం అని కొట్టిపారేశారు. శాంతిభద్రతలకు భంగం కలిగించకుండా ప్రజలను హెచ్చరించడానికే తన తండ్రి అప్పటి పోలీస్ కమిషనర్ సాంగ్లియానాతో కలిసి ఆరెస్సెస్ క్యాంప్ సైట్ దగ్గరికి వెళ్లారని పోస్ట్ పెట్టారు. దేశ చట్టానికి కట్టుబడి ఉండాలి లేదా పరిణామాలను ఎదుర్కోవడానికి సిద్ధంగా ఉండాలి అని మల్లికార్జున్ ఖర్గే స్పష్టం చేశారన్న మాటల్ని గుర్తు చేశారు. సో మొత్తంగా కర్ణాటకలో ఇప్పుడు ఆరెస్సెస్ కేంద్రంగా సరికొత్త పొలిటికల్ గేమ్ సడెన్ గా కనిపించడం ఆసక్తికరంగా మారింది. అటు ఖర్గే కుమారుడు, ఇటు సిద్ధరామయ్య కుమారులిద్దరూ సంఘ్ కు వ్యతిరేకంగా ఒకేసారి రాగం ఎత్తుకోవడంతో తెరవెనుక ఏం జరిగి ఉంటుందా అన్న చర్చ జరుగుతోంది..

# కనీస పెన్షన్ పెంపు ఎప్పుడు.?




- ఇపిఎఫ్ఓ పింఛనుదారుల ప్రశ్న
- తాజా సిబిటి సమావేశంపై అసంతృప్తి
- కొత్త నిబంధనలపైనా విమర్శలు

న్యూఢిల్లీ : కనీస పెన్షన్ పెంపు ఎప్పుడు జరుగుతుందని ఉద్యోగుల భవిష్యనిధి సంస్థ (ఇపిఎఫ్ఓ) పింఛనుదారులు ప్రశ్నిస్తున్నారు. ఇటీవల జరిగిన ఇపిఎఫ్ఓ సెంట్రల్ బోర్డ్ ఆఫ్ ట్రస్టీ (సిబిటి) సమావేశంలోనూ దీనిపై నిర్ణయం తీసుకోకపోవడంపై పెన్షన్‌దారులు అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. తమ ప్రధాన డిమాండ్లను మరోసారి పట్టించుకోలేదని ఆందోళన వ్యక్తం చేస్తున్నారు. ఇపిఎస్-95 పథకానికి చెందిన వేలమంది పెన్షన్‌దారులు ఎప్పటినుంచో కనీస పెన్షన్ మొత్తాన్ని పెంచాలని డిమాండ్ చేస్తున్నారు. ప్రస్తుతం రూ. 1000గా ఉన్న నెలకు కనీస పెన్షన్‌ను రూ.7,500 పెంచాలని డిమాండ్ చేశారు. ఇటీవల జరిగిన సెంట్రల్ బోర్డు ఆఫ్ ట్రస్టీస్ సమావేశంలో ఈ అంశం చర్చకు వస్తుందని అంతా భావించారు. కానీ, దీనిపై ఎలాంటి నిర్ణయమూ వెలువడకపోవడంపై అంతా నిరాశ వ్యక్తంచేస్తున్నారు. ఇటీవల జరిగిన సిబిటి సమావేశంలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. పీఎఫ్ పాక్షిక విత్‌డ్రాకు సంబంధించిన 13 సంక్లిష్టమైన నిబంధనలను సీబీటీ ఒకే నిబంధనగా క్రమబద్ధీకరించింది. మూడు రకాలుగా.. 'ముఖ్యమైన అవసరాలు' (అనారోగ్యం, విద్య, వివాహం), 'గృహ అవసరాలు', 'ప్రత్యేక పరిస్థితులు'గా వర్గీకరించింది. ఇకపై చందాదారులు తమ పీఎఫ్‌లోని ఉద్యోగి, యజమాని వాటా సహా పీఎఫ్ నిధిలో అర్హమైన బ్యాలెన్స్‌లో 100 శాతం వరకు విత్‌డ్రా చేసుకోవచ్చు. అలాగే విత్‌డ్రా లిమిట్స్ కూడా పెంచింది. చదువు కోసం 10 సార్లు, వివాహం విషయంలో 5 సార్లు వరకు పాక్షిక విత్‌డ్రా చేసుకోవచ్చు. ప్రస్తుతం ఈ రెండింటికీ మూడుసార్లే తీసుకొనేందుకు అనుమతి ఉంది. అన్ని పాక్షిక ఉపసంహరణలకు చందాదారుల కనీస సర్వీసును 12 నెలలకు తగ్గించింది. అయితే వీటిపై విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. ముఖ్యంగా ముందస్తు ఉపసంహరణలకు సంబంధించిన గడువును 2 నెలల నుంచి 12 నెలలకు పెంచడం, ఇపిఎస్ మొత్తం ఉపసంహరణకు వేచి ఉండే కాలాన్ని సైతం 2 నెలల నుంచి 36 నెలలకు సవరించడం, ప్రావిడెంట్ ఫండ్ ఖాతాలో 25 శాతం కనీస నిల్వలు ఉండాలన్న నిబంధన తీసుకురావడంపై చందాదారులు, ప్రతిపక్ష పార్టీలు ఆగ్రహం వ్యక్తంచేస్తున్నాయి. ఈ నిబంధనలను వెంటనే వెనక్కి తీసుకోవాలని డిమాండ్ చేస్తున్నారు. 'ఇపిఎఫ్ఓ తీసుకొచ్చిన కొత్త నిబంధనలు చాలా క్రూరమైనవి. ముఖ్యంగా పెన్షనర్లు, ఉద్యోగం కోల్పోయిన వారికి తమ సేవింగ్స్ అందకుండా చేస్తున్నారు. ఉద్యోగం పోయిన వారు ప్రావిడెంట్ ఫండ్ కోసం ఏడాది పాటు (ఇంతకుముందు 2 నెలలు) వేచి చూడాలి. పెన్షన్ నిధి అందుకోవాలన్నా మూడేళ్లు ఆగాలి. గతంలో ఇది 2 నెలలు మాత్రమే. 25 శాతం పీఎఫ్ సొమ్ము లాక్ అవ్వడం వల్ల ఎవరికీ ప్రయోజనం ఉండదు. ఇది సంస్కరణ కాదు.. దోపిడీ! ప్రధాని మోడీ వెంటనే జోక్యం చేసుకుని సామాన్యుల జీవితాలతో చెలగాటం ఆడకుండా చూడాలి' అని కాంగ్రెస్ ఎంపి మాణికం ఠాగూర్ డిమాండ్ చేశారు. అలాగే, "ఒక ఉద్యోగి ఏదైనా కారణంతో ఉద్యోగం కోల్పోతే.. ఆ వ్యక్తి బిల్లులు, ఈఎంఐలు ఎలా చెల్లిస్తాడు? ఒకవేళ ఏడాది తర్వాత నిధిని తీసుకున్నా కేవలం 75 శాతం మాత్రమే ఉపసంహరించుకో గలడు. మిగిలిన 25 శాతం మొత్తం కోసం రిటైర్మెంట్ దాకా వేచి చూడాలి. తమ నిధులను ఉపసంహరించుకోలేకుండా చేస్తే మధ్యతరగ తి వ్యక్తి మనుగడ ఎలా?" అని కూడా ప్రశ్నించారు. ఈ కొత్త నిబంధనలను వెంటనే ఉపసంహరించుకోవాలని కాంగ్రెస్ అధికార ప్రతినిధి షమా మహ్మద్ డిమాండ్ చేశారు. నిబంధనల సరళతరం పేరుతో కష్టపడి సంపాదించిన సొమ్మును దోచుకుంటున్నారని విమర్శించారు. 25 శాతం కనీస నిల్వ నిబంధన రిటైర్మెంట్ వరకు ఉపసంహరించుకునే అవకాశం ఇవ్వకపోవడం సరికాదని తప్పుబట్టారు. కాగా, సిబిటి సమావేశంలో కనీస పెన్షన్ పెంపు అంశాన్ని చర్చించకపోయినప్పటికీ.. ఈ అంశం కేబినెట్ పరిశీలనలో ఉందని కేంద్ర కార్మిక మంత్రి మన్సుఖ్ మాండవియా వెల్లడించారు. సిబిటి అజెండాలో ఈ అంశం లేకపోయినప్పటికీ.. కార్మిక సంఘాల నేతలు ఈ అంశం లేవనెత్తడంతో ఆయన ఈవిధంగా స్పందించారు. కేబినెట్ దీనిపై నిర్ణయం తీసుకుంటుందని పేర్కొన్నారు.


# అటు అక్క, ఇటు తమ్ముడు..

### ఓటర్లు ఆ గట్టునుంటారా? ఈ గట్టునుంటారా?

**హైదరాబాద్,తెలంగాణ దిశ:** అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. జూబ్లీహిల్స్ ఉప ఎన్నిక రాజకీయం రసవత్తరంగా సాగుతోంది. కాంగ్రెస్, బీఆర్ఎస్ ప్రచారాన్ని హోరెత్తిస్తున్నాయి. కాంగ్రెస్ నుంచి నవీన్ యాదవ్, బీఆర్ఎస్ నుంచి మాగంటి సునీత పోటీ చేస్తుండగా..వారిద్దరికి మద్దతుగా ఆ అక్కా తమ్ముడు అందరి దృష్టిని ఆకట్టుకుంటున్నారు. వాళ్లే ప్రముఖ కాంగ్రెస్ నాయకుడు, దివంగత నేత పీ జనార్ధన్‌రెడ్డి కూతురు విజయారెడ్డి, తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి.ప్రస్తుతం విజయారెడ్డి అధికార కాంగ్రెస్ పార్టీలో ఉండగా.. ప్రతిపక్ష బీఆర్ఎస్ పార్టీలో విష్ణువర్ధన్ రెడ్డి కొనసాగు తున్నారు. దీంతో ఇప్పుడు జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అక్క కాంగ్రెస్ గెలుపు కోసం శ్రమిస్తుండగా.. తమ్ముడేమో కాంగ్రెస్జెండాను ఎగరనీయనంటూ ప్రతిన పూనుతున్నారు. ఇలా వీళ్లిద్దరూ జూబ్లీహి ల్స్ ఉప ఎన్నికలో తమ పార్టీ గెలుపు కోసం తీవ్రంగా శ్రమిస్తున్నా రు. అటు విజయారెడ్డి, ఇటు విష్ణువర్ధన్రెడ్డి ఇద్దరు పీజేఆర్ వారసులు. గతంలో ఇద్దరు కాంగ్రెస్‌లో పనిచేశారు. జూబ్లీహిల్స్ నుంచి విష్ణువర్ధన్‌రెడ్డి, ఖైరతాబాద్‌లో విజయారెడ్డి పాలిటిక్స్ చేసుకుంటూ వచ్చారు. ఆ తర్వాత విజయారెడ్డి బీఆర్ఎస్‌లో చేరి కార్పొరేటర్‌గా కూడా ఎన్నికయ్యారు. అయితే గత అసెంబ్లీ ఎన్నికల ముందు విజయారెడ్డి కాంగ్రెస్‌లోకి వెళ్లగా..విష్ణువర్ధన్‌రెడ్డి కారెక్కేశారు. అయితే పీజేఆర్ గతంలో ఖైరతాబాద్ ఎమ్మెల్యేగా పనిచేశారు.అప్పుడు జూబ్లీహిల్స్ బస్తీలు ఖైరతాబాద్ సెగ్మెంట్లోనే ఉండేవి. ఆ ఏరియాల్లో పీజేఆర్‌కు మంచి పట్టు ఉండేది. ఇప్పటికీ జూబ్లీహిల్స్‌లో పీజేఆర్‌కు పెద్ద ఎత్తున అభిమానులు ఉన్నారు. ఈ ఈక్వేషన్‌లో అటు కాంగ్రెస్ విజయారెడ్డి ద్వారా..ఇటు బీఆర్ఎస్ విష్ణువర్ధన్‌రెడ్డితో పీజేఆర్ అభిమానులను, బస్తీ వాసులకు ఆకట్టుకునే ప్రయత్నం చేస్తున్నాయి.ఇదే సమయంలో పీజేఆర్ తనయుడు విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్‌లో బీఆర్ఎస్ గెలుపు బాధ్యతను భుజాన వేసుకున్నారు. మాగంటి గోపీనాథ్ మరణంతో వచ్చిన ఈ ఉప ఎన్నికను పర్సనల్‌గా తీసుకున్న విష్ణువర్ధన్రెడ్డి..పార్టీ అభ్యర్థి మాగంటి సునీతను గెలిపించుకునేందుకు శాయశక్తులా పనిచేస్తున్నారు. ఆమె వెంటే ఉంటూ సొంత సోదరిలా ఆమె గెలుపే తన గెలుపుగా భావిస్తూ జూబ్లీహిల్స్ గల్లీ గల్లీ తిరుగుతున్నారు.తాను బతికి ఉన్నంతవరకు ఇక్కడ కాంగ్రెస్ జెండాను ఎగురనివ్వనంటూ భీషణ శపథం కూడా చేశారు విష్ణు. ఆ బాధ్యత తానే తీసుకుంటున్నానని విష్ణువర్ధన్ రెడ్డి గంటాపథంగా చెబుతున్నారు. ఇలా జూబ్లీహిల్స్‌లో అటు అక్కా, ఇటు తమ్ముడు.. ఒకరు కాంగ్రెస్ కోసం, మరొకరు బీఆర్ఎస్ కోసం తీవ్రంగా శ్రమించడం రాజకీయ వర్గాల్లో ఆసక్తి రేపుతోంది. ఎందుకంటే వీళ్లిద్దరూ జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో అభ్యర్థులు కాదు.కానీ ఒకరు మాజీ ఎమ్మెల్యే అయితే, మరొకరు జీహెచ్ఎంసీ కార్పొరేటర్. విష్ణువర్ధన్ రెడ్డి జూబ్లీహిల్స్ మాజీ ఎమ్మెల్యేగా రెండు సార్లు మాగంటి గోపీనాథ్‌పై పోటీ చేసి ఓడిపోయారు. కానీ ఇప్పుడు అదే మాగంటి కుటుంబం కోసం ఆయన సతీమణి సునీత తరఫున బీఆర్ఎస్‌ను గెలిపించుకునేందుకు పనిచేస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది. జూబ్లిహిల్స్ నుంచి మళ్ళీ తాను ఎమ్మెల్యే కావాలని బలంగా కోరుకోవాల్సిన విష్ణువర్ధన్ రెడ్డి..ఇప్పుడు మాగంటి సునీత కోసం పనిచేయాల్సి రావడం ఆసక్తికరంగా మారింది.ఇక ప్రస్తుతం కార్పొరేటర్‌గా ఉన్న విజయారెడ్డి కూడా ఎప్పటినుంచో ఎమ్మెల్యేగా పోటీ చేయాలని అనుకుంటున్నారు. ఖైరతాబాద్ నియోజకవర్గ టికెట్ ఆశిస్తున్న విజయారెడ్డికి అవకాశం మాత్రం రావడం లేదు. కానీ ఇప్పుడు కాంగ్రెస్ అభ్యర్థి నవీన్ యాదవ్ గెలుపు కోసం సీరియస్‌గా పనిచేస్తూ..అధిష్టానం దృష్టిలో పడేందుకు..పార్టీ రాష్ట్ర పెద్దలను మన్ననలను పొందేందుకు విజయారెడ్డి ప్రయత్నం చేస్తున్నారట. జూబ్లీహిల్స్‌లో నవీన్ యాదవ్‌ను గెలిపిస్తే వచ్చే ఎన్నికల్లోనైనా తనకు ఖైరతాబాద్ టికెట్ దక్కడానికి ప్లస్ పాయింట్‌గా మారుతుందని లెక్కలు వేసుకుంటున్నారట విజయా రెడ్డి. ఫ్యూచర్ పొలిటికల్ ప్లాన్‌లో భాగంగా అక్కా కాంగ్రెస్ గెలుపుకోసం..తమ్ముడు బీఆర్ఎస్ విజయం కోసం శ్రమిస్తుండటం ఇంట్రెస్టింగ్‌గా మారింది.

# ఎన్నికలపై గందరగోళ పరిస్థితులను సృష్టించిన కాంగ్రెస్ సర్కార్

**పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చన్న హైకోర్టు , సుప్రీంకోర్టు తీర్పుతో**
**లోకల్ ఎలక్షన్స్ ఉంటాయో ఉండవో ననే అయోమయ స్థితి**
**గ్రామాలకు గడ్డుకాలం గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితులను తెచ్చిపెట్టిన రేవంత్ రెడ్డి ప్రభుత్వం**
**కేంద్ర ప్రభుత్వ నిధులతో గ్రామాల్లో అభివృద్ధి పనులు**
**బిజెపి జిల్లా అధికార ప్రతినిధి సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర**



**కరీంనగర్,తెలంగాణ దిశ:** కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 22 నెలలు కావస్తున్న గ్రామ పాలనను గాడిలో పెట్టేఆలోచన చేయకపోవడం దురదృష్టకరమని రెండేళ్ల కాలంగా గ్రామపరిపాలన వ్యవస్థసక్రమంగా లేక నేడుగ్రామాలుఅనేక సమస్య లతోకొట్టుమిట్టాడు తున్నాయని బిజెపిజిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్‌బోర్డు సభ్యులుబొంతల కళ్యాణ్ చంద్ర అన్నారు. గురువారం కరీంనగర్లో ఆయనమాట్లాడుతూకాంగ్రెస్‌సర్కార్ అధికా రంలోకి వచ్చాక గ్రామాల అభివృద్ధి గురించి పట్టించుకున్న పాపాన పోలేదనిఆయన విమర్శించారు.గ్రామాల అభివృద్ధికోసం ఒక్క రూపా యి కూడా ఖర్చు చేయలేని దుర్భర స్థితిలో రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఉందని ఆయన ఘాటుగావ్యాఖ్యానించారు.నేడు గ్రామాల్లో జరుగుతు న్న అనేక అభివృద్ధి పనులు పూర్తిగా కేంద్ర ప్రభుత్వ నిధులు( ఈజీ ఎస్)తో జరుగుతుంటే కాంగ్రెస్ ప్రభుత్వం ఆ పనుల ఘనత తమదేనని , గ్రామ ప్రజానీకాన్ని మోసం చేస్తూ ఇన్నేళ్లుగా గొప్పలు చెప్పుకుంటూకాలం వెళ్ల దీసుకొచ్చిందన్నారు. బీసీలకు 42 శాతం రిజర్వేషన్ లతో స్థానిక సంస్థల ఎన్నికలు వెళతామన్న రేవంత్ రెడ్డి ప్రభుత్వం కు హైకోర్టు , సుప్రీంకోర్టు షాక్ ఇచ్చిందన్నారు. పాత రిజర్వేషన్ పద్ధతిలోనే ఎన్నికలు నిర్వహించుకోవచ్చని కోర్టు తీర్పు ఇవ్వడంతోఆ ఎన్నికలు ఉంటాయో ఉండవో ననే గందరగోళ, అయోమయ పరిస్థితులను రేవంత్ రెడ్డి ప్రభుత్వంతీసుకువచ్చి, రాజకీయ డ్రామాలు మొదలుపెట్టిందని ఆయన విమర్శించారు.అసలే గ్రామాల్లో పరిపాలన వ్యవస్థ లేక గడ్డుకాల పరిస్థితులు ఉన్నాయని తెలిపారు. ముఖ్యంగా గ్రామాల్లో రాజకీయ అధికారాలను చేపట్టాలని అనుకుంటున్న గ్రామ స్థాయి నాయకులకు అత్యంత గడ్డు పరిస్థితి ఎదురవుతోందన్నారు. గ్రామస్థాయిలోనిలదొక్కుకోవాలనుకుంటున్న నాయకులకు పంచాయ తీపరిషత్ ఎన్నికలుకీలకమని భావిస్తుంటే కాంగ్రెస్ ప్రభుత్వం మాత్రం ఈ ఎన్నికలను చాలా వరకూ వివాదాల్లోకి నెట్టేసిందన్నారు. స్థానిక సంస్థల ఎన్నికలను కోర్టు కేసుల్లో పెట్టించి బీసీ రిజర్వేషన్ల అంశంతో కాంగ్రెస్ అనవసర రాజకీయాలు చేస్తుందని ఆయన మండిపడ్డారు బీసీల రిజర్వేషన్ అంశం తేలే వరకు స్థానిక సంస్థల ఎన్నికలను నిర్వహించే ఆలోచన కాంగ్రెస్‌చేస్తున్న ప్రకటనలతో మొత్తం మీద ప్రభుత్వానికి ఎన్నికలు నిర్వహించాలనే ఆలోచన ఇప్పట్లో లేదని స్పష్టంగా అర్థమవుతుందన్నారు. బీసీ రిజర్వేషన్లకు హామీ ఇచ్చాం జీవోలు ఇచ్చేసి ఎన్నికలకు వెళితే కోర్టు కేసుల్లో పడితే ఇబ్బందులు వస్తాయని తెలిసికూడా ఈ వ్యవహారంలోఇతరపార్టీల మీద బురదచల్ల లనే దుర్మార్గపు ఆలోచనతో కాంగ్రెస్ సర్కార్ ఉన్నట్లు స్పష్టంగా కనబడుతుందన్నారు. ముఖ్యంగా రాజ్యాంగాన్ని సవరించుకండా రిజర్వేషన్లు ఇవ్వలేని పరిస్థితులు ఉంటే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మోదీని దింపేసి రాహుల్ ను ప్రధానిని చేసి రిజర్వేషన్లు ఇస్తామని ప్రకటనలు చేయడం హాస్యస్పదంగా ఉందన్నారు. రిజర్వేషన్లు అసాధ్యమని తెలిసినప్పుడు ఓ జీవో జారీ చేసి..కోర్టుల ద్వారా ఒకే చేయించుకోగలమని రేవంత్ రెడ్డి ప్రభుత్వం ఎలా అనుకుందిరి జర్వేషన్ల వ్యవహారంలో రాష్ట్ర ప్రాసెస్ చెల్లుబాటు కాదని న్యాయని పుణులు చెబుతున్నారని హైకోర్టు సుప్రీంకోర్టు తీర్పు లు కూడా అదే విషయాన్ని స్పష్టం చేశాయని ఆయన ఈ సందర్భంగా గుర్తు చేశారు. 42 శాతం రిజర్వేషన్ల తో నే ఎన్నికలకు వెళ్తామన్న కాంగ్రెస్ వైఖరి చూస్తుంటే ఇప్పట్లో లోకల్ ఎలక్షన్స్ నిర్వహించాలనే ఆలోచన ప్రభుత్వానికి లేదనేది స్పష్టంగా అర్థమవుతుందన్నారు.

# బాలయోగం!



పతంజలి యోగసూత్రాల్లో ఉన్న ఆసనాలు 'పెద్దలకు మాత్రమే' అని ముద్ర పడిపోయింది. కానీ, మొక్కగా ఉన్నప్పుడే ఎరువు దిట్టంగా పడితే.. అది బలంగా పెరుగుతుంది. చిన్న వయసులోనే యోగ సాధన అలవాటు చేస్తే పిల్లలకు ఆరోగ్య యోగం పడుతుంది. ప్రత్యేక మైన ఆసనాలు వేయడం వల్ల విద్యార్థుల్లో ఏకాగ్రత పెరుగుతుంది. వారు శారీరకంగా,
మానసికంగా దృఢంగా తయారవుతారు. కాబట్టి, పిల్లల జీవనశైలిలో యోగాను భాగం చేయండి. బడులు తెరిచే సమయం ఆసన్నమవుతుంది. అంతకుముందే.. మీ పిల్లల యోగాభ్యాసానికి అంకురార్పణ చేయండి.

సాధారణంగానే పిల్లలు చురుగ్గా ఉంటారు. వారికి ప్రత్యేకంగా యోగా, వ్యాయామం లాంటివి అవసరంలేదని చాలామంది భావిస్తుంటారు. అయితే, ఇదంతా నిన్నటి మాట. నేటితరం పిల్లలంతా చదువులు మొదలుకొని ఆటపాటలన్నిటికీ ఆన్‌లైన్‌పైనే ఎక్కువగా ఆధారపడుతున్నారు. మైదానంలో ఆటలకు దూరమవుతున్నారు. ఫలితంగా.. అధిక బరువు, ఊబకాయం లాంటి సమస్యల బారిన పడుతున్నారు. ఇక ఆన్‌లైన్ గేమ్స్‌తో ఏకాగ్రత కోల్పోతున్నారు. మరికొందరు పిల్లలు అతిచురుకుగా తయారవుతున్నారు. శక్తికి మించిన పనులు చేస్తూ.. లేనిపోని సమస్యలను కొని తెచ్చుకుంటున్నారు. దీన్నే వైద్య పరిభాషలో 'ఏడీహెచ్‌ఏ ప్రవర్తన' అని పిలుస్తున్నారు.

బుద్ధిగా చదువుకునే పిల్లలైనా.. ఉదయం నుంచి సాయంత్రం వరకూ పుస్తకాల్లోనే తలలు దూర్చేస్తున్నారు. దాంతో, వెన్నెముక, మెడ నొప్పులతో బాధపడుతున్నారు. ఇక చదువుల ఒత్తిడి.. కాలుష్యంతో శ్వాసకోశ సమస్యలు.. రోగ నిరోధక శక్తి తగ్గడం.. ఎత్తు తక్కువగా ఉండటం.. ఇలా ఎన్నెన్నో సమస్యలతో సతమతం అవుతున్నారు. వీటన్నిటికీ 'యోగా' చక్కని పరిష్కారం చూపుతుందని నిపుణులు చెబుతున్నారు. కాబట్టి, పిల్లలకు యోగాను అలవాటు చేస్తే.. వారి శారీరక, మానసిక ఆరోగ్యం మెరుగుపడుతుందని అంటున్నారు. పిల్లల కోసం..తాడాసనం: పిల్లల్లో నాడీ వ్యవస్థను బలోపేతం చేస్తుంది. ఫలితంగా.. వారిలో ఏకాగ్రత పెరుగుతుంది. మానసిక స్థిరత్వం మెరుగుపడుతుంది. పిల్లలు ఎత్తు పెరిగేందుకూ సాయపడుతుంది.

మార్జర్యాసనం: ఎక్కువసేపు కూర్చొని చదివే పిల్లలకు.. ఈ ఆసనం ఎన్నో ప్రయోజనాలు అందిస్తుంది. వెన్నెముకను బలోపేతం చేయడంతోపాటు నడుము, మెడ నొప్పి నుంచి ఉపశమనం కలిగిస్తుంది. మెడ, భుజాలు, వెన్ను కండరాలు ఆరోగ్యంగా తయారవుతాయి. నాడులు ఉత్తేజితం అవుతాయి. మలబద్ధకం సమస్య తగ్గుముఖం పడుతుంది.

సేతుబంధ సర్వాంగాసనం: ఇది వెన్నెముక ఆరోగ్యానికి భరోసా ఇస్తుంది. నాడీ వ్యవస్థను ప్రశాంతంగా ఉంచుతుంది. ఉదర కండరాలను పటిష్ఠంగా మారుస్తుంది. నడుముచుట్టూ పేరుకుపోయిన కొవ్వును కరిగించి.. ఊబకాయాన్ని తరిమేస్తుంది.

భుజంగాసనం: ఈ ఆసనంలో శరీరాన్ని ఎత్తడం వల్ల వీపు కండరాలు, ఉదరం బలపడతాయి. వీపు, మెడకు సంబంధించిన అన్ని రకాల నొప్పులనూ ఇది నివారిస్తుంది.

వృక్షాసనం: తొడ కండరాలను బలోపేతం చేస్తుంది. పిల్లలను శారీరకంగా దృఢంగా మారుస్తుంది. పిల్లలు ఎత్తు పెరిగేందుకు సహాయపడుతుంది.

ధనురాసనం: వీపును విల్లులా వంచి చేసే ఈ ఆసనంతో.. పిల్లల ఛాతీ, వీపు సాగుతాయి. వెన్నుపూస కండరాలు బలోపేతం అవుతాయి. ఊపిరితిత్తుల సామర్థ్యం పెరిగి.. శ్వాసకోశ సమస్యలు తగ్గుముఖం పడతాయి. రక్త ప్రసరణ మెరుగుపడి.. రోగ నిరోధక శక్తి పెరుగుతుంది.

అధోముఖ శ్వానాసనం: పిల్లల్లో బద్ధకాన్ని తరిమేయడంలో.. ఈ ఆసనం ముందుంటుంది. అధోముఖ శ్వానాసనంతో తలకు రక్త ప్రసరణ బాగా జరుగుతుంది. దాంతో, మెదడు చురుగ్గా తయారవుతుంది. కాళ్లు, చేతులు, భుజాల కండరాలను బలంగా చేసి.. నడుము నొప్పిని తగ్గిస్తుంది.

పద్మాసనం: ఈ యోగాసనంతో కండరాల ఉద్రిక్తత తగ్గుతుంది. పిల్లల మెదడును ప్రశాంతంగా మారుస్తుంది. ఫలితంగా ఏడీహెచ్‌ఏ సమస్య దూరమవుతుంది.

ఈ ఆసనాలన్నీ సులభంగా చేయగలిగేవే! పిల్లలకు సురక్షితమైనవి కూడా! అయితే.. పెద్దల పర్యవేక్షణలోనే పిల్లలు ఆయా ఆసనాలు సాధన చేయడం మంచిది. కొన్నాళ్లపాటు నిపుణుల దగ్గర శిక్షణ తీసుకోవడం తప్పనిసరి అని గుర్తుంచుకోండి.



నిదానంగా అలవాటు..: ఈకాలపు 'స్మార్ట్' పిల్లలు యోగా క్లాసులకు వెళ్లడానికి అంతగా ఆసక్తి చూపించరు. కొంచెం కష్టమే అయినా.. వాళ్లకు నిదానంగా యోగాను అలవాటు చేయాలి. మూడేండ్ల నుంచే పిల్లలు యోగాసనాలు మొదలుపెట్టొచ్చు. పిల్లలకే ప్రత్యేకమైన యోగా తరగతులకు తీసుకెళ్లండి. అక్కడ సరదాగా ఉండే ఆసనాలతో మొదలుపెట్టి.. వారిలో ఆసక్తిని కలిగిస్తారు. పిల్లల యోగాకు సంబంధించిన పుస్తకాలను ఇవ్వండి. వాటితో కలిగే ప్రయోజనాలను వారికి వివరించండి.

మొదటిరోజు నుంచే గంటలు గంటలు కాకుండా.. నిమిషాలతోనే మొదలుపెట్టండి. పిల్లలు యోగాపై మనసు నిలిపేలా.. మీ ఇంట్లోనే ఓ ప్రశాంతమైన వాతావరణాన్ని సృష్టించండి. టెర్రస్‌పై మొక్కలు పెంచడం, చిన్నపాటి వాటర్ ఫౌంటెయిన్ ఏర్పాటు లాంటివి చేయండి. తప్పకుండా చేయాల్సిందేనని పిల్లలను బలవంతం చేయకండి. వారు ఆసక్తి చూపినప్పుడే ఆసనాలు వేయించండి.

జాగ్రత్తలు: భోజనం తర్వాత యోగాసనాలు వేయొద్దు. దీనివల్ల పిల్లల్లో అసౌకర్యం కలుగుతుంది. ఖాళీ కడుపుతోనైనా.. తేలికపాటి ఆహారం తిన్న 10–15 నిమిషాల తర్వాతైనా..

యోగాను ప్రారంభించాలి. ఏ వ్యాయామమైనా అతిగా చేయకూడదు. వారంలో నాలుగైదు రోజులు.. అరగంట చొప్పున యోగా చేస్తే సరిపోతుంది.

మీరూ పిల్లలతో కలిసి యోగా చేస్తుంటే..మీ వేగాన్ని తగ్గించుకోండి. ఎందుకంటే.. పిల్లలు మిమ్మల్నే అనుసరిస్తారు. వేగంగా ఆసనాలు వేయడానికి ప్రయత్నించి.. గాయపడే ప్రమాదం ఉంటుంది.యోగా చేసేటప్పుడు మధ్యమధ్య విశ్రాంతి తీసుకునేలా చూడండి. పిల్లలు వేసే ప్రతి ఆసనంతో ఎలాంటి ప్రయోజనాలు ఉంటాయో వారికి వివరించండి. దానివల్ల ఆ వ్యాయామం ఎందుకు చేయాలో వారికి అవగాహన ఏర్పడుతుంది.

# షుగర్, గుండె జబ్బులు ఉన్నవారికి వరం ఈ పండ్లు.. కనిపిస్తే వదలకండి..!




ఆరోగ్యంగా ఉండేందుకు, శక్తితోపాటు పోషకాలు కూడా లభించేందుకు పండ్లను తినాలని వైద్యులు చెబుతుంటారు. పండ్లను ఆహారంలో భాగం చేసుకోవడం వల్ల అనేక లాభాలను పొందవచ్చు. సీజనల్‌గా అందుబాటులో ఉండే పండ్లతోపాటు ఇతర అన్ని రకాల పండ్లను కూడా తరచూ తినాలని పోషకాహార నిపుణులు సైతం సూచిస్తుంటారు. అయితే చాలా మంది అనేక రకాల పండ్లను తింటుంటారు. కానీ పియర్స్ అని పిలవబడే ఈ పండ్లను చాలా తక్కువగా తింటారు. ఇవి మనకు ఫ్రూట్ స్టాల్స్‌తోపాటు సూపర్ మార్కెట్‌లలోనూ లభిస్తాయి. బాగా పండిన పియర్స్ పండ్లు పసుపు రంగులో ఉంటాయి. కొద్దిగా పండినవి ఆకుపచ్చ రంగులో ఉంటాయి. పియర్స్ పండ్లనే బేరి పండ్లు అని కూడా పిలుస్తారు. వీటిని తరచూ ఆహారంలో భాగం చేసుకుంటే అనేక లాభాలు పొందవచ్చని వైద్య నిపుణులు చెబుతున్నారు.

జీర్ణ వ్యవస్థకు..: పియర్స్ పండ్లలో ఫైబర్ అధికంగా ఉంటుంది. ఒక మీడియం సైజ్ పియర్ పండును తినడం వల్ల సుమారుగా 6 గ్రాముల మేర ఫైబర్ పొందవచ్చు. ఈ పండ్లను ఫైబర్‌కు మంచి మూలంగా చెబుతారు. ఒక పియర్ పండును తినడం ద్వారా మనకు రోజుకు కావల్సిన ఫైబర్‌లో సుమారుగా 25 శాతం వరకు లభిస్తుంది. ఫైబర్ వల్ల జీర్ణ వ్యవస్థ ఆరోగ్యంగా ఉంటుంది. పేగుల్లో మలం కదలికలు సరిగ్గా ఉంటాయి. దీంతో మలబద్దకం తగ్గుతుంది. పియర్ పండ్లు ప్రో బయోటిక్ ఆహారాల జాబితాకు చెందుతాయి. ఇవి జీర్ణ వ్యవస్థలో ఉండే మంచి బ్యాక్టీరియాను వృద్ధి చెందేలా చేస్తాయి. దీంతో జీర్ణ శక్తి పెరుగుతుంది. మనం తిన్న ఆహారంలో ఉండే పోషకాలను శరీరం సరిగ్గా శోషించుకుంటుంది. రోగ నిరోధక శక్తి పెరిగేలా చేస్తాయి.

బరువు తగ్గేందుకు..: అధికంగా బరువు ఉన్నవారు పియర్స్ పండ్లను ఆహారంలో భాగం చేసుకుంటే ఎంతో మేలు జరుగుతుందని డైటిషియన్లు చెబుతున్నారు. ఈ పండు ఒక్కదాన్ని తింటే చాలు కడుపు నిండిన భావన కలుగుతుంది. దీంతో ఆహారం తక్కువగా తింటారు. ఇది బరువు తగ్గేందుకు సహాయం చేస్తుంది. బరువును నియంత్రణలో ఉంచుతుంది. పియర్ పండ్లలో యాంటీ ఆక్సిడెంట్లు, ఫ్లేవనాయిడ్స్, ఆంథో సయనిన్స్, క్వర్సెటిన్, ఫినోలిక్ సమ్మేళనాలు, విటమిన్ సి అధికంగా ఉంటాయి. ఇవి మన శరీరానికి హాని చేసే ఫ్రీ ర్యాడికల్స్‌ను నిర్మూలిస్తాయి. దీంతో ఆక్సీకరణ ఒత్తిడి తగ్గుతుంది. కణాలకు జరిగే నష్టంనివారించబడుతుంది. ఫలితంగా గుండె జబ్బులు, క్యాన్సర్, నాడీసంబంధ సమస్యలు రాకుండా సురక్షితంగా ఉండవచ్చు.

గుండె జబ్బులు రాకుండా..: పియర్స్ పండ్లలో యాంటీ ఇన్ ఫ్లామేటరీ గుణాలు ఉంటాయి. ఇవి శరీరంలో అంతర్గతంగా ఏర్పడే వాపులను తగ్గిస్తాయి. దీంతో టైప్ 2 డయాబెటిస్, గుండె జబ్బులు రాకుండా నివారించవచ్చు. పలు రకాల క్యాన్సర్లు రాకుండా అడ్డుకునే శక్తి కూడా ఈ పండ్లకు ఉందని సైంటిస్టులు చేపట్టిన అధ్యయనాల్లో తేలింది. పియర్స్ పండ్లను తింటే కొలెస్ట్రాల్ లెవల్స్ తగ్గుతాయి. చెడు కొలెస్ట్రాల్ (ఎల్‌డీఎల్) తగ్గి
మంచి కొలెస్ట్రాల్ (హెచ్‌డీఎల్) పెరుగుతుంది. దీని వల్ల గుండె ఆరోగ్యంగా ఉంటుంది. హార్ట్ ఎటాక్ రాకుండా చూసుకోవచ్చు. పియర్స్ పండ్లలో ఉండే పొటాషియం శరీరంలోని రక్త సరఫరాను మెరుగు పరుస్తుంది. దీంతో బీపీ నియంత్రణలో ఉంటుంది. హైబీపీ ఉన్నవారికి ఈ పండ్లను వరంగానే చెప్పవచ్చు. రోజూ ఒక పియర్ పండును తింటుంటే బీపీ తగ్గుతుంది. స్ట్రోక్స్ వచ్చే అవకాశాలు గణనీయంగా తగ్గిపోతాయి. ఇలా పియర్స్ పండ్లను తినడం వల్ల అనేక అద్భుతమైన లాభాలను పొందవచ్చు.

# కొబ్బరినీళ్లలో తేనె కలిపి తాగితే కలిగే అద్భుతమైన ప్రయోజనాలు




కొబ్బరి నీళ్లు, తేనె.. ఇవి రెండూ మనకు ఆరోగ్యకరమైన ప్రయోజ నాలను అందించేవే. కొబ్బరి నీళ్లను వేసవికాలంలోనే కాదు ప్రతి సీజన్‌లోనూ తాగాలి. వీటిని తాగితే అనేక ఆరోగ్య ప్రయోజనాలు కలుగుతాయి. తేనె కూడా మనకు అద్భుతమైన లాభాలను అందిస్తుంది. అయితే ఈ రెండింటి కాంబినేషన్‌ను మీరు ఎప్పుడైనా ట్రై చేశారా. కొబ్బరినీళ్లు, తేనె కాంబినేషన్ మనకు ఎన్నో విధాలుగా ఉపయోగపడుతుంది. ఈ రెండింటినీ కలిపి తీసుకోవచ్చు. వీటిని కలిపి తీసుకుంటే అద్భుతమైన ప్రయోజనాలు ఉంటాయని వైద్య నిపుణులు చెబుతున్నారు. కొబ్బరినీళ్లు, తేనెను కలిపి తీసుకుంటే శరీరానికి శక్తి లభించి ఉత్సాహంగా మారుతారు. చురుగ్గా పనిచేస్తారు. శరీరంలో శక్తి స్థాయిలు పెరుగుతాయి. రోజంతా ఉత్సాహంగా ఉంటారు. నీరసం, అలసట తగ్గిపోతాయి.

జ్వరం నుంచి కోలుకుంటారు..: జ్వరం వచ్చిన వారు ఈ రెండింటి కాంబినేషన్ తీసుకుంటే త్వరగా జ్వరం నుంచి కోలుకుంటారు. ఉత్సాహం వస్తుంది. నీరసం పోతుంది. ఈ రెండింటి కాంబినేషన్‌ల వల్ల శరీరం హైడ్రేటెడ్‌గా ఉంటుంది. శరీరంలోని ద్రవాలు సమతుల్యంలో ఉంటాయి. ఎలక్ట్రోలైట్స్ సరైన స్థాయిలో ఉంటాయి. దీంతో డీహైడ్రేషన్ బారిన పడకుండా ఉంటారు. అలాగే శరీరంలోని వేడి తగ్గిపోతుంది. తేనె, కొబ్బరి నీళ్లను కలిపి తీసుకోవడం వల్ల రోగ నిరోధక శక్తి పెరుగుతుంది. కొబ్బరినీళ్లలో ఉండే ఎలక్ట్రోలైట్స్, విటమిన్ సి, తేనెలో ఉండే యాంటీ ఆక్సిడెంట్లు, యాంటీ మైక్రోబియల్ గుణాలు రోగ నిరోధక వ్యవస్థను పటిష్టంగా మారుస్తాయి. దీంతో శరీరం వ్యాధులు, ఇన్‌ఫెక్షన్లకు వ్యతిరేకంగా పోరాటం చేస్తుంది. రోగాలను త్వరగా తగ్గేలా చేస్తుంది.

జీర్ణ వ్యవస్థ ఆరోగ్యానికి..: కొబ్బరినీళ్లు, తేనెల మిశ్రమాన్ని తాగితే ప్రీ బయోటిక్ ఆహారంలా పనిచేస్తుంది. అంటే జీర్ణ వ్యవస్థలో మంచి బ్యాక్టీరియాను పెంచుతుందన్నమాట. దీంతో పొట్టలో ఉండే అసౌకర్యం తగ్గుతుంది. విరేచనాల సమస్య తగ్గుతుంది. అజీర్తి, గ్యాస్, కడుపు ఉబ్బరం, మలబద్దకం. అసిడిటీ వంటి జీర్ణ సమస్యలు అన్నీ తగ్గిపోతాయి. తేనె, కొబ్బరినీళ్లు రెండింటిలోనూ యాంటీ ఆక్సిడెంట్లు అధికంగా ఉంటాయి. ఇవి ఆక్సీకరణ ఒత్తిడిని తగ్గించి కణాలకు జరిగే నష్టాన్ని నివారిస్తాయి. దీంతో గుండె జబ్బులు, క్యాన్సర్ వంటి ప్రాణాంతక వ్యాధులు రాకుండా జాగ్రత్త పడవచ్చు. కొబ్బరినీళ్లు, తేనె మిశ్రమం గొంతులో ఏర్పడే గరగరను సైతం తగ్గిస్తుంది. గొంతు నొప్పి, మంట కూడా తగ్గిపోతాయి. దగ్గు, జలుబు నుంచి ఉపశమనం లభిస్తుంది. శ్వాస నాళాల్లో ఉండే అడ్డంకులు తొలగిపోయి శ్వాస సరిగ్గా లభిస్తుంది.

ఎలా తీసుకోవాలి..?: కొబ్బరినీళ్లు, తేనె మిశ్రమాన్ని తీసుకోవడం వల్ల అనేక ప్రయోజనాలు ఉన్నప్పటికీ డయాబెటిస్ ఉన్నవారు, బరువు అధికంగా ఉన్నవారు డాక్టర్ సూచన మేరకు ఈ మిశ్రమాన్ని తీసుకోవాల్సి ఉంటుంది. ఇక ఒక గ్లాస్ కొబ్బరినీళ్లకు గాను ఒక టీస్పూన్ తేనెను కలిపి తాగాల్సి ఉంటుంది. దీన్ని ఉదయం పరగడుపునే సేవిస్తే మంచిది. దీంతో రోజంతా ఉత్సాహంగా ఉంటారు. శరీరంలో శక్తి స్థాయిలు తగ్గవు. ఎంత పనిచేసినా నీరసం, అలసట రావు. అలర్జీలు ఉన్నవారు. కిడ్నీ సమస్యలు ఉన్నవారు ఈ మిశ్రమాన్ని తీసుకోకూడదు. కొబ్బరి నీళ్లు, తేనె మిశ్రమం అందరికీ పడకపోవచ్చు. ఏవైనా లక్షణాలు కనిపిస్తే వెంటనే డాక్టర్‌ను సంప్రదించాలి. మీరు ఏదైనా డైట్‌ను మారిస్తే కచ్చితంగా నిపుణుల సలహా తీసుకోవాల్సి ఉంటుంది.




ఒత్తిడి, ఆందోళన అనేవి నేటి తరం యువతలో సహజం అయిపోయా యి. చాలా మంది ఉద్యోగులు కూడా వీటి బారిన పడుతున్నారు. పని ఒత్తిడితోపాటు ఆర్థిక, కుటుంబ సమస్యలు అధికంగా ఉంటున్నాయి. ఇంకా ఒత్తిడి వచ్చేందుకు అనేక కారణాలు ఉంటున్నాయి. దీర్ఘకాలంలో ఒత్తిడి తీవ్రమైన మానసిక సమస్యగా మారుతుంది. ఇది డిప్రెషన్ కు దారి తీస్తుంది. డిప్రెషన్‌లో ఉన్నవారిని అంత సులభంగా గుర్తించలేరు. అయితే డిప్రెషన్‌లో ఉన్నవారిని సరైన సమయంలో గుర్తిస్తే వారు ఆత్మహత్య వంటి విపరీత ఆలోచన చేయకుండా కాపాడవచ్చు. డిప్రెషన్‌లో ఉన్నవారికి కచ్చితంగా మానసిక వైద్యుల పర్యవేక్షణలో చికిత్సను అందించాలి. దీంతోపాటు ఆహారంలోనూ మార్పులు చేయాలి. ఇలా చేస్తే త్వరగా కోలుకుని మామూలు మనుషులు అవుతారు.

ఆహారం ముఖ్యం..: డిప్రెషన్‌లో ఉన్నవారు కచ్చితంగా రోజూ వ్యాయామం చేయాలి. వాకింగ్, జాగింగ్, రన్నింగ్, స్విమ్మింగ్, సైక్లింగ్, డ్యాన్స్, యోగా వంటివి చేస్తుండాలి. దీంతో ఒత్తిడి, ఆందోళన తగ్గుతాయి. మైండ్ రిలాక్స్ అవుతుంది. డిప్రెషన్ నుంచి బయట పడవచ్చు. రోజూ కచ్చితంగా 7 నుంచి 8 గంటల పాటు నిద్ర ఉండేలా ప్లాన్ చేసుకోవాలి. ఇది మెదడుపై పాజిటివ్ ఎఫెక్ట్‌ను కలిగిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడేలా చేస్తుంది. ఒమెగా 3 ఫ్యాటీ యాసిడ్లు అధికంగా ఉండే చేపలు, అవిసె గింజలు, చియా విత్తనాలు, వాల్ నట్స్‌ను ఆహారంలో భాగం చేసుకోవాలి. ఇవి మెదడును ఆరోగ్యంగా ఉంచడంతోపాటు మానసిక సమస్యలు తగ్గేలా చేస్తాయి. రాత్రి పూట నిద్ర చక్కగా పట్టేలా చేస్తాయి. సంక్లిష్టమైన కార్బొహైడ్రేట్లు కలిగిన తృణ ధాన్యాల లేదా చిరు ధాన్యాలను ఆహారంలో భాగం చేసుకున్నా కూడా మానసిక ప్రశాంతత లభిస్తుంది. డిప్రెషన్ నుంచి బయట పడతారు.

ప్రోటీన్లు కావాలి..: తాజా పండ్లు, ఆకు కూరలు, కూరగాయలను ఆహారంలో భాగం చేసుకుంటే మెదడుపై పాజిటివ్ ప్రభావాన్ని చూపి డిప్రెషన్ నుంచి బయట పడేలా చేస్తాయి. అమైనో యాసిడ్లు ఉండే పప్పు దినుసులు, మాంసం వంటి ఆహారాలను తినడం వల్ల కూడా గణనీయమైన మార్పు కనిపిస్తుంది. రోజువారి ఆహారంలో పెరుగును తీసుకోవాలి. ట్రాన్స్ ఫ్యాట్స్, నూనె పదార్థాలు, జంక్ ఫుడ్, తీపి పదార్థాలు, ఫాస్ట్ ఫుడ్‌ను తినడం మానేయాలి. నీళ్లను తగిన మోతాదులో రోజూ తాగాలి. ఈ సూచనలు పాటిస్తే డిప్రెషన్ నుంచి సులభంగా బయట పడవచ్చు. అలాగే కొన్ని ఇంటి చిట్కాలను కూడా పాటించాల్సి ఉంటుంది.

ఈ చిట్కాలు పనిచేస్తాయి..: రాత్రి పూట పాలలో కాస్త అశ్వగంధ పొడిని కలిపి తాగుతుంటే ఒత్తిడి, ఆందోళన తగ్గి మానసిక ప్రశాంతత లభిస్తుంది. రిలాక్స్ అవుతారు. నిద్ర పట్టడమే కాదు, డిప్రెషన్ నుంచి కూడా బయట పడతారు. అలాగే పాలలో కుంకుమ పువ్వును కలిపి తాగుతున్నా కూడా ఎంతగానో ఉపయోగం ఉంటుంది. కుంకుమ పువ్వులో యాంటీ డిప్రెసెంట్ గుణాలు ఉంటాయి. ఇవి మన మూడ్‌ను మారుస్తాయి. ఒత్తిడి, ఆందోళన నుంచి బయట పడేస్తాయి. మానసిక ప్రశాంతతను అందించి డిప్రెషన్‌ను తగ్గిస్తాయి. అలాగే అరటి పండును ఆహారంలో బాగం చేసుకుంటున్నా కూడా డిప్రెషన్ నుంచి బయట పడతారు. ఈ పండ్లను తింటే సెరటోనిన్ ఉత్పత్తి పెరుగుతుంది. ఇది హ్యాపీ హార్మోన్. కనుక డిప్రెషన్ నుంచి బయట పడేలా చేస్తుంది. ఇలా కొన్ని రకాల సూచనలు, చిట్కాలను పాటిస్తే డిప్రెషన్‌ను తగ్గించుకోవడం పెద్ద కష్టం ఏమీ కాదు.

# ‘ఆ’ భూములూ ఇవ్వాలి




**కాకినాడ,తెలంగాణ దిశ:** సెజ్ కోసం రైతుల నుండి బలవంతంగా తీసుకున్న భూములను వాటి సొంతదారులకు తిరిగి ఇవ్వడానికి రాష్ట్ర ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం ఆహ్వానించదగినది. ఈ నిర్ణయం వల్ల 2,180 ఎకరాలకు చెందిన 1,551 మంది రైతులకు లబ్ధి చేకూరుతుందని ప్రభుత్వం ఉత్తర్వుల్లో పేర్కొంది. కార్పొరేట్ల కోసం రాష్ట్ర వ్యాప్తంగా భూములు గుంజుకుంటున్న సమయమిది! రాష్ట్రంలోని మారుమూల ప్రాంతాల్లోని భూములపై సైతం కార్పొరేట్లు కన్నేశారు. పాలకులు వారికే కొమ్ము కాస్తుండటంతో భూదోపిడి విచ్చలవిడిగా సాగుతోంది. ఈ సమయంలో రాష్ట్ర ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకోవడానికి వెనుక కాకినాడ సెజ్ బాధిత రైతాంగం ఏళ్ల తరబడి సాగించిన పోరాట కోణం, బెదిరింపులకు, ప్రలోభాలకు లొంగని స్థైర్యం ఉంది. నయానా, భయానా మాట వినని రైతుల బ్యాంకు ఖాతాల్లో ఏకపక్షంగా డబ్బు డిపాజిట్ చేసి భూములను స్వాధీనం చేసుకున్నట్లు ప్రభుత్వం ప్రకటించినా, ఆ మొత్తంలో ఒక్క రూపాయిని కూడా తాకని అన్నదాతల ఆత్మగౌరవం, పట్టదల ఉన్నాయి. 2003లో పరిశ్రమల పేరుతో సేకరించిన ఈ భూములు నిరుపయోగంగా ఉండిపోయాయి. అప్పటి ప్రభుత్వాలు పెట్టుబడులు వస్తాయని, ఉద్యోగాలు వస్తాయని, త్వరలో అభివద్ధి జరుగుతుందని హామీలు ఇచ్చినా అవి నెరవేరలేదు. రైతులు తమ పంట భూములు, జీవనాధారాలు కోల్పోయి ఆర్థికంగా కుంగిపోయారు. అయినా, వారి పోరాటం కొనసాగడంతో నిరుపయోగంగా ఉన్న భూములను రైతులకు వెనక్కి ఇవ్వాలని గత వైసిపి ప్రభుత్వం నిర్ణయించింది. ఆ మేరకు ఉత్తర్వులు విడుదలైనప్పటికీ, ఎన్నికల నోటిఫికేషన్ వెలువడటంతో ఆగిపోయిన ఆ ప్రక్రియను ప్రస్తుత ప్రభుత్వం ముందుకు తీసుకుపోవడం మంచి పరిణామం. అయితే, తాజాగా జారీ చేసిన ఉత్తర్వుల్లోనూ ఈ ప్రక్రియను కొందరికే పరిమితం చేయడం బాధాకరం! ఎటువంటి అవార్డు ప్రకటించకుండా నాలుగు వేల ఎకరాలకు పైగా భూములను కాకినాడ సెజ్ కోసం ప్రభుత్వం స్వాధీనం చేసుకుంది. ఆ భూముల రైతులను విస్మరించడం సబబుకాదు. వాటిని కూడా వెనక్కి ఇవ్వాలి.పరిశ్రమల పేరిట రైతాంగం నుండి బలవంతంగా గుంజుకున్న భూములు నిరుపయోగంగా బీళ్లు పడి ఉండటం ఒక్క కాకినాడ సెజ్‌కే పరిమితం కాదు. నెల్లూరు, తిరుపతి, కడప, కర్నూలు, చిత్తూరు, అనకాపల్లి ఇలా రాష్ట్ర వ్యాప్తంగా దాదాపు అన్ని జిల్లాల్లోనూ వేలాది ఎకరాల్లో ఇదే స్థితి. పరిశ్రమల పేరిట వేలాది ఎకరాల భూమిని సంపన్నులు కబ్జా చేస్తున్నారు. పైగా వాటికి ల్యాండ్ బ్యాంకులని పేరుపెట్టి పెత్తనం చలాయిస్తున్నారు. ప్రభుత్వాలు వారికి తాబేదార్లుగా వ్యవహరించడం తగదు. ఇంత పెద్ద ఎత్తున ఖాళీ భూమి ఉన్నా ఇంకా వివిధ పేర్లతో భూములను సేకరించడానికి ప్రభుత్వం ప్రయత్నం చేస్తూనే ఉండటం, రైతులు ప్రతిఘటిస్తుండటం గమనార్హం. గత ఏడాది గణాంకాల ప్రకారమే రైతుల నుండి సేకరించిన భూములు నెల్లూరు జిల్లా కృష్ణపట్నం సెజ్‌లో దాదాపు ఐదు వేల ఎకరాలు, తిరుపతి జిల్లాలో ఆరువేల ఎకరాలు, కర్నూలులో 3,800, కడపలో మూడు వేల ఎకరాల భూములు నిరుపయోగంగా పడి ఉన్నాయి. ఇలా చెప్పుకుంటూ పోతే, ఏదో ఒక పేరుతో భూసేకరణ జరగని జిల్లానే లేదు. అతి కొద్ది చోట్ల మినహా మిగిలిన అన్ని ప్రాంతాల్లోనూ ఈ తరహా భూములు నిరుపయోగంగానే ఉన్నాయి. సిరులు పండించాల్సిన భూములు నిరుపయోగంగా పడి ఉండటం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థకు చేటు. పభుత్వానికి ఏమాత్రం చిత్తశుద్ధి ఉన్నా రాష్ట్ర వ్యాప్తంగా నిరుపయోగంగా ఉన్న భూములన్నింటిని రైతులకు వెనక్కి ఇవ్వాలి. ఈ మేరకు దశాబ్దాల కాలం నుండి సేకరించిన అన్ని రకాల భూములపైన ప్రభుత్వం సమగ్ర సమీక్ష నిర్వహించాలి. వాటిలో పరిశ్రమలు ఏర్పాటైనవి, నిరుపయోగంగా ఉన్న భూముల జాబితాను జిల్లాల వారీగా పారదర్శకంగా ప్రకటించాలి. ఖాళీగా ఉన్న భూములన్నింటిని ఎటువంటి రిజిస్ట్రేషన్, స్టాంప్ డ్యూటీ, పన్నులు లేకుండా భూ యజమానులకు తిరిగి అప్పగించాలి. బీడుబడిన భూములు పంటలతో పచ్చదనం పులుముకోవడం రాష్ట్ర ఆర్థిక వ్యవస్థను మెరుగుపర్చడమే కాదు. గ్రామీణ జీవన విధానంలో స్థిరత్వం తీసుకువస్తాయి. సామాజిక న్యాయ సాధనకు బాటలు వేస్తాయి. ఒత్తిళ్లకు లొంగకుండా, సమిష్టిగా నిర్వహించే పోరాటాలే హక్కుల సాధనకు మార్గమన్న అంశాన్ని కాకినాడ సెజ్‌లో ప్రభుత్వం తీసుకున్న నిర్ణయం మరోసారి ధృవపర్చింది. అటువంటి పోరాటాలను బలోపేతం చేయడమే ప్రజాతంత్ర శక్తుల కర్తవ్యం.

## పశు వైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలి

**- పెద్దపల్లి ఎమ్మెల్యే విజయ రమణారావు**



పెద్దపల్లి,: పాడి రైతులు, పశువుల కాపర్లు మండలంని నిట్టూరు గ్రామంలో ఏర్పాటు చేసిన పశువైద్య శిబిరాన్ని సద్వినియోగం చేసుకోవాలని పెద్దపల్లి ఎమ్మెల్యే చింతకుంట విజయ రమణారావు అన్నారు. గురువారం ఆయన పశుసంవర్ధక శాఖ ఆధ్వర్యం లో ఏర్పాటుచేసిన మెగా పశు వైద్య శిబిరాన్ని ప్రారంభించా రు. గ్రామ, మండల పశు సంక్షేమ విశేషాల గురించి అధికారులను ఎమ్మెల్యే అడిగి తెలుసుకున్నారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ ప్రభుత్వం తరఫున పశు సంక్షేమం, పాడి రైతులకు అమలు చేస్తున్న కృత్రిమ గర్భధారణ సేవలు, గొర్రెల కాపరులకు అందుతున్న టీకాలు,నట్టల నివారణ చర్యల గురించి వివరించారు.మెగా క్యాంప్ లో పశువులకు గాలి కుంటు వ్యాధి టీకాలు వేయడం, చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, వాటి నివారణ, పశువుల ఆరోగ్య సమస్యలు, నివారణ, నట్టల నివారణ చేపట్టడం జరుగుతుందని అవసరమైన పశువుల కాపరులు, పాడి రైతులు వినియోగించుకో వాలని ఎమ్మెల్యేతెలిపారు. అలాగే నిట్టూరు గ్రామంలో 29 దూడలకు నట్టల మందు, 38 పాడి పశువులకు చూడి పరీక్షలు గర్భాశయ సమస్యలు, అన్ని పశువులకు గాలి కుంటు టీకాలు వేయడం జరిగిందని పశు వైద్య సిబ్బంది తెలిపారు. ఈ కార్యక్ర మంలో జిల్లా పశుసంవర్ధక శాఖ అధికారి డాక్టర్ కె విజయ భాస్కర్, అసిస్టెంట్ సంచాలకులు డాక్టర్ శ్రీదేవి, డాక్టర్ వేణుగోపాల రావు, తెలంగాణ పశువు గణన అభివృద్ధి సంస్థ ఎగ్జిక్యూటివ్ ఆఫీసర్ డాక్టర్ సత్య ప్రసాద్ రెడ్డి, వెటర్నరీ సర్జన్ లు డాక్టర్ అఖిల్ రాజు ,డాక్టర్ అనిల్ కుమార్ ,డాక్టర్ సురేష్ ,డాక్టర్ రవి, వెటర్నరీ అసిస్టెంట్లు, పెద్దపల్లి మండల గోపాల మిత్రులు చంద్రయ్య, శ్రీనివాస్ రవీందర్ , మనోహర్ ,లక్ష్మణ్ సంబంధిత అధికారులు, తదితరులు పాల్గొన్నారు.

# ‘ఓపెన్’గా దోచుకోవడానికేనా?



**- ప్రస్తుత ఖరీఫ్‌లో 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి**
**- 50 లక్షల టన్నులే కొనాలని నిర్ణయం**
**- 40 లక్షల టన్నులను బహిరంగ మార్కెట్‌లో అమ్ముకోవాలని రైతులకు సలహా**

**శ్రీకాకుళం,తెలంగాణ దిశ:** వాతావరణ పరిస్థితులు కొంత అనుకూలించడంతో ఈ ఏడాది వరి పంట మంచి దిగుబడి వస్తుందని అధికారులు అంచనా వేస్తున్నారు. అయితే, వచ్చిన పంటనంతటినీ కొనే అవకాశాలు లేవన్న సంకేతాలు కనిపిస్తున్నాయి. పంటలో 55 శాతం మేరకు కొనుగోలుకు ప్రభుత్వం సిద్ధమవుతున్నట్లు తెలుస్తోంది. మిగిలిన ధాన్యాన్ని బహిరంగ మార్కెట్లో అమ్ముకోవాలని రైతులకు ఉచిత సలహా ఇస్తోంది. కొనుగోలు కేంద్రాలకు నిర్దేశించిన లక్ష్యం పూర్తయితే ఆ ధాన్యాన్ని రైతులు నేరుగా మిల్లులకు తీసుకువెళ్లాల్సి ఉంటుంది. దీనికి మద్దతు ధరపై ప్రభుత్వం బాధ్యతపడదు. ప్రభుత్వం ప్రకటించిన మద్దతు ధర ఇచ్చి ధాన్యం తీసుకోవాలని మాత్రమే అధికారులు మిల్లర్లకు చెప్తారు. తేమ శాతం పేరుతో అదనంగా నాలుగైదు కేజీలు ధాన్యం తీసుకోవడం, క్వింటాకు రూ.250 నుంచి 300 వరకు ధర తగ్గించి ఇవ్వడం ఏటా రైతులకు అనుభవమే. ఈసారి ఆ పని అధికారికంగా చేసుకునేందుకు ప్రభుత్వమే మిల్లర్లకు లైసెన్స్ ఇచ్చినట్లయింది. రైతుల నుంచి ప్రతి గింజనూ కొనుగోలు చేస్తామంటూ ఒకవైపు చెప్తూనే మరోవైపు బహిరంగ మార్కెట్లో ధాన్యం అమ్ముకోవాలని రైతులకు సలహా ఇవ్వడంపై తీవ్ర విమర్శలు వినిపిస్తున్నాయి. 2025 ఖరీఫ్ సీజన్‌లో సుమారు 90 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం దిగుబడి వస్తుందని ప్రభుత్వం అంచనా వేస్తోంది. అందులో 50 లక్షల మెట్రిక్ టన్నులను కొనుగోలు చేసేందుకు కేంద్రాలను ఏర్పాటు చేయాలని అధికారులను ఆదేశించింది. రాష్ట్ర పౌర సరఫరాల సంస్థతో పాటు భారత ఆహార సంస్థ (ఎఫ్‌సిఐ) ద్వారా లెవీ సేకరణ చేపట్టనున్నారు. ఇందులో ఎఫ్‌సిఐ ద్వారా 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు కేంద్ర అనుమతించినట్లు తెలిసింది. రాష్ట్ర ప్రభుత్వం మిగిలిన 20 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యాన్ని పౌర సరఫరాల సంస్థ ద్వారా సేకరించనుంది. 2024 ఖరీఫ్‌లో ఎఫ్‌సిఐ 15.92 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేయగా, ప్రస్తుత సీజన్‌లో 30 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలుకు కేంద్రం అనుమతించింది. గతేడాది ఖరీఫ్‌లో రాష్ట్ర ప్రభుత్వం, ఎఫ్‌సిఐ కలిపి 31.52 లక్షల మెట్రిక్ టన్నుల కొనుగోలు చేశాయి. అందులో ఎఫ్‌సిఐ 15.92 లక్షల మెట్రిక్ టన్నులపోను రాష్ట్ర ప్రభుత్వం పౌర సరఫరాల సంస్థ ద్వారా మిగిలిన 15.60 లక్షల మెట్రిక్ టన్నులు కొనుగోలు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం కూడా రెట్టింపు చేసి ఉంటే 60 లక్షల మెట్రిక్ టన్నులకుపైగా ధాన్యాన్ని కొనే పరిస్థితి ఉండేది. ఎఫ్‌సిఐ కొనుగోలు చేస్తుందనే పేరుతో రాష్ట్ర ప్రభుత్వం తన వాటాను పెంచకపోవడంతో రైతులు దళారులపై ఆధారపడాల్సిన పరిస్థితి రానుంది. ఎపి, ఒడిశాల మధ్య వివక్ష: కేంద్రంలోని బిజెపి ప్రభుత్వం ఎపి, ఒడిశా రాష్ట్రాలకు ధాన్యం లెవీ సేకరణ అనుమతిలో వివక్ష చూపుతోందన్న విమర్శలు వినిపిస్తున్నాయి. ఒడిశాలోని బిజెపి ప్రభుత్వానికి 2025-26 ఖరీఫ్ సీజన్‌లో ఎఫ్‌సిఐ ద్వారా 50 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలు చేసేందుకు అప్రూవల్ ఇచ్చినట్లు తెలిసింది. అదే ఎపిలోని టిడిపి కూటమి ప్రభుత్వానికి 30 లక్షల మెట్రిక్ టన్నుల ధాన్యం కొనుగోలుకు మాత్రమే ఎఫ్‌సిఐకి అనుమతి ఇచ్చింది. ఎపితో పోలిస్తే వరి సాగు విస్తీర్ణం, దిగుబడి పరంగా తక్కువ ఉన్నా ఒడిశాకు అదనంగా ధాన్యం కొనుగోలు చేసేందుకు అనుమతించడం విమర్శలకు తావిస్తోంది.

## 108 అంబులెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో సి పి ఆర్, పై అవగాహన సదస్సు..

**జమ్మికుంట,తెలంగాణ దిశ:** ఉమ్మడి కరీంనగర్ జిల్లా 108 అంబులెన్స్ ప్రోగ్రాం మేనేజర్ జనార్ధన్, మరియు జిల్లా మేనేజర్ ఇమ్రాన్ ఆదేశాల మేరకు జమ్మికుంట 108 అంబులెన్స్ సిబ్బంది ఆధ్వర్యంలో జమ్మికుంట ప్రభుత్వ పాఠశాల యందు సిపిఆర్, గురించి మరియు సీజనల్ వ్యాధుల గురించి విద్యార్థులకు అవగాహన సదస్సు నిర్వహించడం జరిగినది. ఇట్టి కార్యక్రమంలో స్కూల్ ప్రిన్సిపాల్ సురేష్, మరియు ఎమర్జెన్సీ మెడికల్ టెక్నీషియన్ అయిలవేణి కుమారస్వామి, అమెరిశెట్టి బద్రీనాథ్, పైలట్ సంపత్ రెడ్డి, బి రమేష్, లతోపాటు ఉపాధ్యాయులు విద్యార్థులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...




## కోటగుళ్ల ను సందర్శించిన హెరిటేజ్ వాలంటర్స్

**జయశంకర్ భూపాలపల్లి,తెలంగాణ దిశ:** జయశంకర్ భూపాల పల్లి జిల్లాలోని జిల్లాలోని గణపురం కోట గుళ్లను సందర్శించిన వరల్డ్ హెరిటేజ్ వాలంటీర్స్ 2025 పది రోజుల శిక్షణలో భాగంగా దేశంలోని వివిధ రాష్ట్రాల నుండి మరియు ఇరాన్ దేశం నుండి శిక్షణనిమిత్తం రామప్ప లో జరుగుతున్న వరల్డ్ హెరిటేజ్ వాలంటీస్ క్యాంపు కి వచ్చిన శిక్షణ విద్యార్థిని విద్యార్థులు శిక్షణలో భాగంగా ఫీల్డ్ విసిట్ కోసం కారంపూర్ కోట గుళ్లను సందర్శించారు వీరికి డాక్టర్ కుసుమ సూర్య కిరణ్ అసిస్టెంట్ టూరిజం ప్రమోషన్ ఆఫీసర్ వారికి ఘనపూర్ దేవాలయాల చరిత్రను వాటి ఇంపార్టెన్స్ ని వివరించారు అలాగే కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ ప్రొఫెసర్ పాండురంగారావు టెక్నికల్ గా ఘనపూర్ దేవాలయం ఆర్కిటెక్చర్ని వివరించారు. అదేవిధంగా కాకతీయ హెరిటేజ్ ట్రస్ట్ శ్రీధర్ రావు మరియు కోఆర్డినేటర్ వరల్డ్ హెరిటేజ్ క్యాంప్ మరియు శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

## ఉరి వేసుకొని ఒకరి మృతి

**కమాన్ పూర్,తెలంగాణ దిశ:** కమాన్ పూర్ మండలం గుండారం గ్రామానికి చెందిన గుర్రాల రాజేశం (60) అనే వ్యక్తి ఉరి వేసుకొని గురువారం మృతి చెందాడు. ఒంటరిగా ఉంటూ గత కొంతకాలంగా అనారోగ్యంతో బాధపడుతూ ఇంట్లోనే దూలానికి ఉరి వేసుకొని ఆత్మహత్యకు పాల్పడ్డాడు.
సంఘటన స్థలానికి ఎస్సై కొట్టే ప్రసాద్ మరియు ఏఎస్ఐ ఖలీల్ ఖాన్ సిబ్బంది రమీజ్ వచ్చి పరిశీలించారు. మృతుని సోదరుడు గుర్రాల చంద్రమౌళి ఫిర్యాదు మేరకు ఎస్సై కొట్టే ప్రసాద్ కేసు నమోదు చేసుకొని దర్యాప్తు చేస్తున్నారు.

# అఫ్ఘాన్‌కు స్నేహహస్తంలో దౌత్యనీతి

ప్రపంచం చాలా విస్తృతం అయిన ప్రాంతం. ఎవరితో అయినా మంచిగా ఉండడమే అవసరం. దౌత్యనీతి కూడా అంతే. ఫలానా వారి కూటమిలో ఉన్నాం కనుక ఇతరులతో సంబంధ బాధవ్యాలు వద్దనుకునే రోజులు కావివి. ఎవరితో అయినా అంటే పొరుగుదేశాలతో సత్సంబంధాలు నెరపాల్సిందే. అఫ్గనిస్తాన్‌లో తాలిబన్ ప్రభుత్వం ఏర్పడ్డ తరవాత ఆ దేశ విదేశాంగ మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీ ఇటీవల భారత్ రావడం, ఆ దేశం కూడా సత్సంబంధాలు కోరుకోవడానికి సూచికగా చూడాలి. మనం ఇరుగుపొరుగుతో మంచిగా ఉండాలని చూడడంలో తప్పులేదు. పాక్‌తో కూడా స్నేహహస్తం చాచినా అందిపుచ్చుకోలేని దౌర్భాగ్యం పాక్ పాలకులది. వారు భారత్‌లో ఉగ్రవాదులను ఉసిగొల్పుతున్న క్రమంలో ఇటీవల ఆపరేషన్ సిందూర్ తో గట్టిగా బుద్ధి చెప్పాం. అయినా దాని గుణం మారడం లేదు. ముఖ్యంగా తాలిబన్లకు పాక్‌తో గొడవులు ఉన్నాయి. మనతో ఎలాంటి గొడవు లేవు. ఈ క్రమంలో మనతో బంధం పటిష్టం చేసుకోవాలని, మన సాయం పొందాలని అఫ్గనిస్తాన్ కోరుకుంటోంది. దీనిని అంగీకరించడం ద్వారా పాక్‌కు చెక్ పెట్టే అవకాశం వచ్చింది. అఫ్గాన్‌తో స్నేహం వల్ల ప్రయోజనాలే తప్ప నష్టం లేదని విదేశాంగ నిపుణులు కూడా చెబుతు న్నారు. ఇదో రకంగా వ్యూహాత్మక అడుగుగా భావిస్తున్నారు. అలాగే చైనా, అమెరికాలకు చెక్ పెట్టే అవకాశం కూడా ఉంది. నిజానికి ఏ దేశ దౌత్య నీతి అయినా దాని సొంత ప్రయోజనాలకు అనుగుణంగా ఉంటుంది. అన్ని దేశాలూ స్వీయ ప్రయోజనాలకు అనుగుణంగా నడుచుకుంటాయి. రష్యాతో చమురు బేరంపై అమెరికా కక్షకట్టినా మనం పెద్దగా పట్టించుకోలేదు. సుంకాలు విధించినా మనం బెదరలేదు. ఇప్పుడు అమెరికాకు మెల్లగా తెలిసి వస్తోంది. భారత్ పవర్ ఏమిటో ట్రంప్ రుచి చూస్తున్నారు. ఈ క్రమంలో తాలిబాన్లతో చిగురిస్తున్న భారత మైత్రి కూడా అంతే. మనతో స్నేహం కోసం వచ్చిన వారిని కాదనలేం. అలాగే తాలిబన్ ప్రభుత్వాన్ని ఇప్పటికీ గుర్తించలేదు. ఓ రకంగా చెప్పాలంటే ఇదొక ఆసక్తికరమైన పరిణామంగానే చూడాలి. దీనిని కొందరు రాజకీయం చేస్తూ...తాలిబన్లతో జతకట్టడమేంటని విమర్శలు చేస్తున్నారు. ఇది వారి సంకుచిత ఆలోచనలను సూచిస్తుంది. భారతీయ జనతా పార్టీ నేతృత్వంలోని నరేంద్ర మోదీ ప్రభుత్వం ఇలా వ్యవహరించడమేంటని దేశంలోని కొందరికి సహజంగా అశ్చర్యం కలిగించవచ్చు. కానీ విదేశాంగ విధానంలో ఇదో గొప్ప ముందడుగుగా చూడాలి. అఫ్ఘానిస్తాన్‌లోని తాలిబాన్లకు పాలానుభవం తక్కువ. మతఛాందసమే వారి ఎజెండా. అయితే దేశంలో ఇది సాగినా ప్రపంచంలో సాగదు. అందుకే వారు కూడా చెలిమి కోసం పరితపిస్తున్నారు. ఈ కారణంగానే వారు పాక్‌తో వైరం కారణంగా భారత్‌కు చేరువవుతున్నారు. అఫ్ఘానిస్తాన్ తాలిబాన్ల ప్రభుత్వాన్ని రష్యా మినహా భారత్‌తో సహా ప్రపంచ దేశాలు ఏవీ ఇప్పటి వరకు గుర్తించలేదు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి అమిర్‌ఖాన్ ముత్తఖీని మోదీ సర్కారు స్వాగతించడం మారుతోన్న దౌత్య సమీకరణాలకు సంకేతంగా చూడాలి. తాలిబాన్లు అనేవారిని సోవియట్ రష్యయాకు వ్యతిరేకంగా పాక్,అ అమెరికా, ఇరాన్, ఇరాక్ లాంటి దేశాలు పెంచి పోషించాయి. అఫ్ఘానిస్తాన్‌లో సోవియట్ సేనలకు వ్యతిరేకంగా పోరాటం చేయడానికి అమెరికాతో సహా పాశ్చాత్య దేశాలన్నీ కలిసికట్టుగా పాక్ సహకారంతో తాలిబాన్లను రూపొందించారు. వీరంతా తిరుగుబాటు చేసి ఆనాటి దేశ అధ్యక్షుడు నజీబుల్లాను పదవీచ్యుతిడిని చేసి ఉరితీసి చంపారు. తాలిబాన్లకు వ్యతిరేకంగా పోరాడిన అహ్మద్ షా మసూద్‌కు భారత్ అన్ని విధాలుగా సహాయమందించింది. తాలిబాన్ల మొదటి ప్రభుత్వం 1996-2001లో అఫ్ఘానిస్తాన్‌లో పాకిస్థాన్‌కు ఆడింది ఆటగా సాగింది. ఆ తర్వాత అమెరికా, నాటో దేశాల చేతుల్లో కీలు బొమ్మలు అయిన పాలకులు 2021 వరకు అఫ్ఘానిస్తాన్‌ను పరిపాలించినా తాలిబాన్లను నిర్మూలించలేకపోయారు. అమెరికా నిష్క్రమణ అనంతరం 2021లో అఫ్ఘానిస్తాన్‌లో మళ్లీ అధికారాన్ని స్వాధీనం చేసుకున్న తాలిబాన్లు ఈ సారి పాక్ పాలకుల కనుసన్నలలో కాకుండా స్వతంత్రంగా బాహ్య ప్రపంచం వైపు చూడడం మొదలుపెట్టారు. పాకిస్థాన్‌తో విబేధిస్తూ తమ దేశ ప్రయోజనాలకే ప్రాధాన్య మివ్వడం ప్రారంభించారు. దీనికితోడు వారి సరిహద్దు సమస్య తీవ్రంగా ఉంది. ఫక్తూన్ ప్రాంతం తమదని వారు బ్రిటిష్ కాలం నుంచే పోరాడుతున్నారు. ఓ రకంగా బ్రిటిష్ గీసిన సరిహద్దును అఫ్గాన్లు ఎప్పుడూ సమర్థించడం లేదు. అంగీకరించడం లేదు. దాయాది దేశానికి ఊపిరాడనివ్వకుండా చేస్తోన్న తాలిబాన్లతో భారత్ వ్యూహాత్మక స్నేహం మన దేశ ప్రయోజనాలు లక్ష్యంగా ఉన్ననడంలో ఎలాంటి సందేహం లేదు. భారత్‌కు చెప్పుకోదగ్గ ఈ దౌత్య విజయం డోనాల్డ్ ట్రంప్ చేసిన గాయాల తర్వాత ఒక ఉపశమనంగా చూడాలి. గతంలో పాకిస్థాన్ చెప్పినట్లుగా తాలిబాన్ల అధినాయకుడు ముల్లా ఉమర్ నడువగా ఇప్పుడు అతని కుమారుడు, ప్రస్తుత రక్షణమంత్రి ముల్లా యాఖూబ్ మాత్రం భిన్నంగా నడుచుకుంటున్నాడు. అఫ్ఘానిస్తాన్ విదేశీ వ్యవహారాల మంత్రి ముత్తఖీ భారత విదేశాంగ మంత్రి జైశంకర్‌తో సమావేశం కావడం పాకిస్తాన్‌ను కలవరపరిచిందనే చెప్పాలి. ఓవైపు అంతర్గత దాడులు, వేర్పాటు వాదలు విజృంభణ వంటి సమస్యలు ఎదుర్కొంటున్న పాక్ ఈ పరిణామాన్ని ఊహించలేదు. అమెరికాతో జతకట్టిన సంబంరంలో భారత్‌కు పక్కలో బల్లెంగా మారాలని కలలు కంటున్న తరుణంలో ఇది ఓ కొత్త తలనొప్పి అని చెప్పక తప్పదు. ఇకపోతే పహల్గాంలో ఉగ్రదాడిని పాకిస్థాన్ పేరు ప్రస్తావిస్తూ అఫ్ఘానిస్తాన్ మాత్రం నిర్ద్వంద్వంగా ఖండించింది. ఇది మాములు విషయం కాదు. భారత దౌత్యనీతికి విజయం. మొత్తంగా మనకు వ్యతిరేకంగా అమెరికా పాక్‌ను దువ్వడం, అఫ్గాన్ మనకు చేరువ కావడం అన్నది ప్రపంచంలో మారుతున్న సమీకరణాల కు సంకేతంగా చూడాలి. ఇందులో దేశ ప్రయోజనాలే తప్ప మరోటి ఎంతమాత్రం లేదు. అఫ్గాన్ ద్వారా మనం లబ్ది పొందే అవకాశం దక్కడంతో పాటు, పాక్‌కు చెక్ పెట్టేందుకు మరింత బలం చేకూరిందనే చెప్పాలి.

# దేశంలోనే పెద్ద రైల్వేస్టేషన్..



చంద్రబాబు సీఎంగా ఉంటే అంతే.. భారీ ప్రాజెక్టులు.. కొత్త కొత్త రంగాలు.. పరిశ్రమల, పెట్టుబడులు.. దీనికైతే కొదవ ఉండదు. విజనరీ అని అందుకే అంటారు. ముందుగానే ఆలోచించుకొని చంద్రబాబు చేస్తోన్న ఈ పనులు ఏపీ రూపురేఖలే మార్చబోతున్నాయి.ఇప్పటికే విశాఖలో గూగుల్ డేటా సెంటర్ తో ఏఐ హబ్ ను ఏర్పాటు చేయబోతున్న చంద్రబాబు ఇప్పుడు దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ ను కేంద్రం సాయంతో ఏపీలో నెలకొల్పబోతుండడంతో మన అందరికీ గర్వకారణంగా మారింది..భారత రైల్వే చరిత్రలో ఒక నూతన అధ్యాయం రూపుదిద్దుకుంటోంది. ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర రాజధాని అమరావతి సమీపంలో దేశంలోనే అతిపెద్ద రైల్వే స్టేషన్ నిర్మాణానికి కేంద్ర ప్రభుత్వం గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. రాష్ట్ర అభివృద్ధి దిశలో ఇది ఒక కీలకమైన మైలురాయిగా భావిస్తున్నారు.ఈ ప్రతిష్ఠాత్మక రైల్వే స్టేషన్ డిజైన్ అమెరికాలోని న్యూయార్క్ గ్రాండ్ సెంట్రల్ టెర్మినల్, లండన్ సెయింట్ పాంక్రాస్ వంటి ప్రపంచ ప్రసిద్ధ కేంద్రాల నమూనాలో రూపొందించబడుతోంది. ఎయిర్‌పోర్ట్ తరహాలో అత్యాధునిక టెర్మినల్స్, సౌకర్యాలతో స్థాపించనున్న ఈ స్టేషన్ సుమారు 1,500 ఎకరాల విస్తీర్ణంలో నిర్మించబడనుంది. మొత్తం 24 ప్లాట్‌ఫామ్స్, 4 టెర్మినల్స్ ఉండగా, రోజుకు దాదాపు 3 లక్షల ప్రయాణికులు ఈ స్టేషన్ ద్వారా రాకపోకలు సాగించే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు కోసం కేంద్ర ప్రభుత్వం రూ. 2,245 కోట్లు కేటాయించింది. రైల్వే మౌలిక సదుపాయాల విస్తరణలో భాగంగా 57 కిలోమీటర్ల బ్రాడ్ గేజ్ లైన్, అలాగే 3.2 కిలోమీటర్ల మేర కృష్ణా నదిపై కొత్త బ్రిడ్జ్ నిర్మాణం ప్రణాళికలో ఉంది.

చెన్నై, కోల్కతా, హైదరాబాద్, బెంగళూరు వంటి ప్రధాన మెట్రో నగరాలతో నేరుగా రైల్వే లింకులు ఏర్పాటు చేయడం ద్వారా అమరావతి దేశవ్యాప్తంగా కీలక ట్రాన్సిట్ హబ్‌గా ఎదగనుంది.రాజధాని ప్రాంతంలో ఏర్పడనున్న ఈ ప్రాజెక్టు 2-3 సంవత్సరాల్లో పూర్తి కానుంది. రానున్న కాలంలో ఈ కొత్త రైల్వే స్టేషన్ ప్రాంతీయ రవాణా, వ్యాపార వృద్ధి, ఉపాధి అవకాశాలకు గణనీయమైన ఉత్సాహాన్ని అందిస్తుందని అధికార వర్గాలు అంచనా వేస్తున్నాయి. ప్రపంచస్థాయి మౌలిక సదుపాయాల ఏర్పాటు ద్వారా అమరావతి నగరం దేశంలోని ఆధునిక రైల్వే నెట్‌వర్క్‌లో ఒక కీలక కేంద్రంగా రూపుదిద్దుకోనుందనే విశ్లేషణ నిపుణులది.ప్రధానమంత్రి నరేంద్ర మోదీ నాయకత్వంలోని కేంద్ర ప్రభుత్వం చేపట్టిన ఈ ప్రాజెక్టు, సీఎం చంద్రబాబు నాయుడు ప్రతిపాదించిన "విశ్వ స్థాయి నగరం అమరావతి" స్వప్నానికి కొత్త ఊపు తీసుకురానుంది. ఆంధ్రప్రదేశ్ ప్రజలకు ఇది ఒక చారిత్రాత్మక మౌలిక సదుపాయాల బహుమతిగా నిలిచిపోనుంది.

# ఏపీకి గేమ్ ఛేంజర్.. ఏఐ హబ్

విశాఖపట్టణం, : నారా చంద్రబాబు నాయుడు నాయకత్వం మరోసారి జాతీయ స్థాయిలో చర్చనీయాంశమైంది. ఢిల్లీలో జరిగిన "భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో ఆయనకు లభించిన గౌరవం, ప్రశంసలు.. గూగుల్-రైడెన్ ఒప్పందం ద్వారా విశాఖపట్నంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ హబ్ స్థాపన..ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌కు చారిత్రాత్మక మలుపును సూచిస్తున్నాయి.ఐటీ రంగంలో చంద్రబాబు నాయుడుకున్న దూరదృష్టి మరోసారి నిరూపితమైంది. గతంలో హైదరాబాద్‌ను ఐటీ రాజధానిగా తీర్చిదిద్దిన ఆయన, ఇప్పుడు విశాఖపట్నాన్ని ఏఐ రాజధానిగా మలచే దిశగా బలమైన అడుగులు వేశారు.మైక్రోసాఫ్ట్‌ను హైదరాబాద్‌కు తీసుకురావడంలో చూపిన అసాధారణమైన దార్శనికత, ఇప్పుడు గూగుల్ ఏఐ డేటా సెంటర్‌ను విశాఖకు తీసుకురావడంలో స్పష్టంగా ప్రతిఫలించింది.ఏఐ హబ్: ఈ ఒప్పందం ద్వారా ఆంధ్రప్రదేశ్‌లో ఏఐ, డేటా సెంటర్లఅభివృద్ధికి బలమైనపునాది పడుతోంది."భారత్ ఏఐ శక్తి" కార్యక్రమంలో కేంద్ర మంత్రులు నిర్మలా సీతారామన్, అశ్విని వైష్ణవ్‌లు చంద్రబాబు నాయకత్వాన్ని ప్రశంసించడం, ఆయనకు జాతీయ స్థాయిలో ప్రత్యేక గుర్తింపును ఇచ్చింది. ఢిల్లీ వేదిక చంద్రబాబుకు ఒక కీర్తి పీఠంగా మారింది. తెలుగు నేతకు జాతీయ స్థాయిలో లభించిన ఈ అరుదైన గౌరవం, ఆయన అనుభవానికి, విజన్‌కు నిదర్శనం. దేశ భవిష్యత్తు కోసం సాంకేతిక రంగంలో ఆయనకున్న విజన్ మరియు నిబద్ధతను కేంద్ర మంత్రులు కొనియాడారు.నారా లోకేష్ వ్యాఖ్యల ప్రకారం, విశాఖలో స్థాపించబోయే ఈ ఏఐ హబ్ ద్వారా రాష్ట్రానికి బృహత్తర ప్రయోజనాలు చేకూరనున్నాయి. వేల సంఖ్యలో కొత్త ఉపాధి అవకాశాలు సృష్టించబడతాయి, ముఖ్యంగా యువతకు. ప్రపంచ స్థాయి ఆవిష్కరణలకు.. సాంకేతిక అభివృద్ధికి రాష్ట్రం కేంద్రంగా మారుతుంది. రాష్ట్రంలోని యువతకు ప్రపంచ స్థాయిప్రమాణాలతో కూడినఅవకాశాలు లభించనున్నాయి.ఇది రాష్ట్ర భవిష్యత్తుకుబలమైన బాట.ఈ ఒప్పందం చంద్రబాబునాయకత్వాన్ని తిరిగి జాతీయచర్చకు తీసుకురావడమే కాకుండా, రాష్ట్రానికి పెట్టుబడులు..అభివృద్ధిని ఆకర్షించడంలోకీలకపాత్ర పోషిస్తుంది. రాజకీయంగా ఆయనకు మళ్లీ జాతీయ స్థాయిలో ప్రాధాన్యతను కలిగించే ఘట్టంగా ఇది నిలుస్తోంది.చంద్రబా బు నాయుడు భవిష్యత్తును ఆలోచించే నేతగా మరోసారి నిరూపించుకున్నారు. విశాఖలో ఏఐ హబ్ స్థాపన మరియు ఢిల్లీ వేదికపై ఆయనకు లభించిన 'కింగ్ సైజ్' ఎలివేషన్? ఇవన్నీ కలిపి ఆంధ్రప్రదేశ్‌ను దేశ సాంకేతిక పటంలో గేమ్ చేంజర్‌గా మార్చే దిశగా సాగుతున్నాయి. ఇది తెలుగు ప్రజలకు మరియు ఆంధ్రప్రదేశ్ భవిష్యత్తుకు గర్వించదగిన ఘట్టం.

# సేవా కార్యక్రమాలను మరింత విస్తరిస్తాం

## – ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్

పెద్దపల్లి :యాదవ్ చారిటబుల్ ట్రస్ట్ మరోసారి తమ దాతృత్వాన్ని చాటుకుంది. పెద్దపల్లి జిల్లా ప్రధాన ఆసుపత్రిలో ఎలాంటి వేతనం లేకుండా స్వచ్ఛందం గా సేవలందిస్తున్న నలుగురు వాలంటీర్లకు గౌరవ వేతనం అందించే కార్యక్రమం గురువా రం నిర్వహించారు. వారి అంకితభావాన్ని గుర్తించిన ట్రస్ట్ ఒక్కొక్కరికి రూ.4,500 చొప్పున మొత్తం రూ.18వేల ఆర్థిక సహాయం అందించింది. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా మాజీ జెడ్పిటిసి గంట రాములు యాదవ్, అఖిల భారత యాదవ మహాసభ జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్ హాజరయ్యారు. వాలంటీర్ల సేవలను వారు ప్రత్యేకంగా అభినందించారు. ఈ సంద ర్భంగా ట్రస్ట్ అధ్యక్షుడు మారం తిరుపతి యాదవ్ మాట్లాడు తూ ప్రజా సేవలో వాలంటీర్లు చూపుతున్న అంకితభావం నిజంగా ప్రశంసనీయమని కొనియాడారు. సమాజానికి నిస్వార్థంగా సేవ చేస్తున్న వారికి తోడుగా నిలబడడం మనందరి బాధ్యత అన్నారు. వారి సేవలకు ప్రోత్సాహంగానే ఈ చిన్న సహాయాన్ని అందిం చామని పేర్కొన్నారు. భవిష్యత్తులో కూడా సేవా కార్య క్రమాలను మరింత విస్తృతం గా, ముఖ్యంగా ఆరోగ్య, విద్యా రంగాల్లో కొనసాగించే సంక ల్పాన్ని ఆయన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో సహకరించి న గంట




రాములు యాదవ్, మేకల మల్లేశం యాదవ్ తో పాటు సందనవేని రాజేందర్ యాదవ్, గొడుగు రాజకుమార్ యాదవ్ లకు ట్రస్ట్ తరపున ఆయన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్ట్ ప్రధాన కార్యదర్శి గొడుగు రాజ్ కుమార్ యాదవ్,ట్రస్టీలు బత్తిని లక్ష్మణ్ యాదవ్,మేకల కొమురయ్య యాదవ్, మల్లె త్తుల నాగరాజు యాదవ్ తదితరులు పాల్గొన్నారు.

# రాజస్థాన్‌లో ఘోర రోడ్డు ప్రమాదం




## కారును ట్రక్కు ఢీకొనడంతో మంటలు మంటల్లో నలుగురు సజీవ దహనం

జయపుర: రాజస్థాన్‌లో బార్మర్ జిల్లాలో గురువారం ఉదయం ఘోర రోడ్డు ప్రమాదం చోటు చేసుకుంది. స్కార్పియో కారు ఓ ట్రక్కు ఢీకొట్టడంతో ఒక్కసారిగా మంటలు చెలరేగి.. కారులో ఉన్న నలుగురు సజీవ దహనమయ్యారు. ఈ దుర్ఘటనలో మరొకరు తీవ్రంగా గాయపడ్డారు. అతన్ని స్థానికులు ఆసుపత్రిలో చేర్పించి చికిత్స అందిస్తున్నారు. ఈ ఘటనపై పోలీసులు తెలిపిన వివరాల ప్రకారం.. గూడమలానీ తహసీల్‌లోని డాబర్ గ్రామానికి చెందిన ఐదుగురు యువకులు పని నిమిత్తం సింధారీకి వెళ్లారు. పని ముగించుకుని అర్ధరాత్రి దాటాక తమ స్కార్పియో వాహనంలో ఇంటికి తిరుగు ప్రయాణమయ్యారు. వారి గమ్యస్థానానికి ఇంకా 30కిలోమీటర్ల దూరంలో ఉండగా, సింధారీ పోలీస్ స్టేషన్ పరిధిలోని సదా గ్రామ సమీపంలో మెగా హైవేపై ఎదురుగా వస్తున్న ఓ ట్రైలర్‌ను వారి కారు బలంగా ఢకొ?ట్టింది. ప్రమాదం జరిగిన తీరు ఎంత తీవ్రంగా ఉందంటే, ఢకొ?న్న వెంటనే కారులో పెద్ద ఎత్తున మంటలు చెలరేగాయి. దీంతో లోపల ఉన్నవారు బయటకు వచ్చే అవకాశం లేకుండా పోయింది. ఈ ఘటనలో మోహన్ సింగ్ (35),శంభు సింగ్ (20), పంచారామ్ (22), ప్రకాశ్ (28) అనేనలుగురు యువకులు తీవ్రమైన గాయాలతో అక్కడికక్కడే మంటల్లో కాలిపోయి మరణించారు. కారు నడుపుతున్న దిలీప్ సింగ్ ప్రాణాలతో బయటపడ్డాడు. అతడికి తీవ్ర గాయాలు కావడంతో స్థానిక ఆసుపత్రికి తరలించి చికిత్స అందిస్తున్నారు. ప్రస్తుతం అతని పరిస్థితి విషమంగా ఉన్నట్లు వైద్యులు తెలిపారు.

# సాదా బైనామా ప్రక్రియ వేగవంతం

**హైదరాబాద్,తెలంగాణ దిశ:**తెలంగాణలో తెల్లకాగితాలపై జరిగిన భూముల క్రమబద్ధీకరణ ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. 2014కు ముందు జరిగిన ఒప్పందాలకు అధికారిక గుర్తింపు లభించనుంది. అయితే పూర్తి ఆధారాలు లేకపోవడం, విక్రేతల అభ్యంతరాలు, ధరల డిమాండ్ వంటి సవాళ్లను రెవెన్యూ అధికారులు ఎదుర్కొంటున్నారు. తెలంగాణ రాష్ట్రంలో తెల్లకాగితాలపై ( సాదాబైనామా ) జరిగిన భూ కొనుగోళ్లను క్రమబద్ధీకరించే ప్రక్రియ మళ్లీ ఊపందుకుంది. దశాబ్దాలుగా పెద్దల సమక్షంలో కొనుగోలు చేసిన భూములకు అధికారిక గుర్తింపు లభిస్తుం డటంతో లక్షలాది మంది రైతులు, వారి కుటుంబాలు హర్షం వ్యక్తం చేస్తున్నాయి. అయితే సుదీర్ఘ కాలం క్రితం జరిగిన ఈ లావాదేవీలకు సంబంధించి పూర్తిస్థాయి ఆధారాలు చూపడంలో రైతులు ఎదుర్కొంటున్న సవాళ్లు ఇప్పుడు రెవెన్యూ అధికారుల క్షేత్రస్థాయి విచారణను అత్యంత కీలకంగా మార్చాయి.రాష్ట్రవ్యాప్తంగా సుమారు 10 లక్షల ఎకరాలకు సాదాబైనామా ఒప్పందాలు జరిగినట్లు అంచనా. ప్రభుత్వం 2020 అక్టోబరు నుంచి నవంబరు వరకు దరఖాస్తులను స్వీకరించగా.. 8.90 లక్షల అర్జీలువచ్చాయి. అదే ఏడాది ఆర్వోఆర్-1971 చట్టం రద్దు కావడంతో న్యాయ వివాదం కారణంగా దరఖాస్తుల పరిశీలన నిలిచిపోయింది.ఈ ఏడాది ఆగస్టులో హైకోర్టు దరఖాస్తుల పరిశీలనకు, క్రమబద్ధీకరణకు అనుమతి ఇవ్వడంతో ఈ ప్రక్రియకు మోక్షం లభించింది. ప్రస్తుతం ఆర్వోఆర్ 2025 చట్టం ప్రకారం క్రమబద్ధీకరణ ప్రక్రియ జరుగుతోంది. దీని ప్రకారం, 2014 జూన్2వ తేదీకి ముందు తెల్లకాగితాలపై జరిగిన ఒప్పందాలను మాత్రమే పరిగణనలోకి తీసుకుంటున్నారు. భూ భారతి చట్టం సెక్షన్-6 ప్రకారం సాదాబైనామా క్రమబద్ధీకరణ అధికారాలు ఆర్డీవోకు కల్పించారు. తహసీల్దార్లు క్షేత్రస్థాయి విచారణ నిర్వహించి దస్త్రాన్ని ఆర్డీవోకు పంపాల్సి ఉంటుంది. అర్హత ఉన్న వారికి క్రమబద్ధీకరించి పట్టాలు అందజేస్తారు. ఇందులో భాగంగా, కొనుగోలుదారులకు, విక్రయదారులకు



నోటీసులు జారీ చేస్తున్నారు.చాలామంది రైతుల వద్ద ఒప్పంద పత్రం మినహా ఇతర పహాణీలు లేదా శిస్తు రసీదులు వంటి పక్కా ఆధారాలు లేవు. 2016 తర్వాత జిల్లాల్లో జమాబందీ నిలిచిపోవడంతో పహాణీల్లోనూ సరైన సమాచారం అందుబాటులో లేకుండా పోయింది. చాలాచోట్ల భూములు కొనుగోలుదారుల ఆధీనంలో ఉన్నా, రెవెన్యూ రికార్డుల్లో మాత్రం విక్రయించిన యజమానుల పేర్లే కొనసాగుతున్నాయి. ఉమ్మడి వరంగల్, ఖమ్మం, నల్గొండ, ఆదిలాబాద్ వంటి జిల్లాల్లో ఈ యజమానులు ఇప్పుడు క్రమబద్ధీకరణకు అభ్యంతరం చెబుతున్నారు.కొనుగోలు జరిగిన తర్వాత యజమానులు చనిపోయిన కేసుల్లో, వారి కుటుంబ సభ్యులు భూముల క్రమబద్ధీకరణపై అభ్యంతరాలు వ్యక్తం చేస్తున్నారు. రికార్డుల్లో యజమానులుగా ఉన్న వ్యక్తులు క్రమబద్ధీకరణకు సహకరించడానికి ఎకరాకు కొంత ధర ఇవ్వాలని డిమాండ్ చేస్తున్నట్లు తెలుస్తోంది. ఈ క్లిష్ట పరిస్థితుల్లో, రెవెన్యూ అధికారులు సాక్షుల వాంగ్మూలం తీసుకోవడం, క్షేత్రస్థాయి పరిశీలన ద్వారా వాస్తవాలను నిర్ధారించడంపైనే ఆధారపడి ఉన్నారు. ఈ క్రమబద్ధీకరణ ప్రక్రియ లక్షలాది మంది రైతులకు అధికారిక హక్కులు కల్పించడంలో ఎంతవరకు విజయవంతమవుతుందో వేచి చూడాలి.

# చిచ్చు పెడుతున్నాడని.. పొగ బెట్టారు!

**వరంగల్,తెలంగాణ దిశ:** తెలంగాణ రాష్ట్రంలో రెవెన్యూ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, దేవాదాయ శాఖ మంత్రి కొండా సురేఖ మధ్య విభేదాలు తారాస్థాయికి చేరినట్లు కనిపిస్తోంది. నిన్న మేడారం అభివృద్ధి పనులకు సంబంధించిన నిర్వహించిన సమీక్ష సమావేశానికి సురేఖ హాజరు కాలేదు. అంతకుముందు అభివృద్ధి పనులకు సంబంధించి తను చెప్పిన వారికి కేటాయింపు జరగడంలేదని సురేఖ అంతర్గతంగా వ్యాఖ్యానించినట్టు మీడియాలో వార్తలు ప్రసారమయ్యాయి. దీనికి తోడు కొండా దంపతులు ఈ వ్యవహారంపై అధిష్టానానికి ఫిర్యాదు చేసినట్టు కూడా వార్తలు వచ్చాయి. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి రంగ ప్రవేశం చేశారని.. కొండా దంపతులతో సీరియస్ గా మాట్లాడారని ప్రచారం కూడా జరిగింది. గులాబీ పార్టీకి చెందిన మీడియా ఈ వార్తలకు విరితమైన ప్రయారిటీ ఇచ్చింది. ఇవన్నీ నిజం కాదని.. ఊహాగానాలు మాత్రమేనని కొండా క్యాంప్ పేర్కొంది.ఇదంతా జరుగుతుండగానే కొండా సురేఖకు రాష్ట్ర ప్రభుత్వం షాక్ ఇచ్చింది. సురేఖ ప్రైవేట్ ఓ ఎస్ డి సుమంత్ ను ఆ పదవి నుంచి తొలగించింది. సురేఖ ప్రాతినిధ్యం వహిస్తున్న దేవాదాయ, అటవీ శాఖలో డిప్యూటేషన్లు, బదిలీలు మొత్తం సుమంత్ చెప్పినట్టే జరుగుతున్నాయని తెలుస్తోంది.

దీనికి సంబంధించి కూడా కొన్ని ఆరోపణలు వినిపించాయి. సుమంత్ ఏకంగా ఐఏఎస్ స్థాయి వ్యక్తులకు ఆర్డర్లు వేసేంతగా ఎదిగారని ఆరోపణలు వినిపించాయి. పాలనాపరమైన వ్యవహారాలలో సుమంత్ కలగచేసుకుంటున్న నేపథ్యంలో ప్రభుత్వం ఇంటలిజెన్స్ ద్వారా నివేదిక తెప్పించుకొని సుమంత్ ను పక్కన పెట్టారు.సుమంత్ ను పీసీబీ టెర్మినేట్ చేసేది. దేవాదాయ, అటవీ శాఖలలో తన స్థానాన్ని ఆయన దుర్వినియోగం చేసినట్టు అధికారులు గుర్తించారు. ముఖ్యంగా మేడారం అభివృద్ధికి సంబంధించి ప్రభుత్వం చేపడుతున్న పనుల విషయంలో సురేఖ, శ్రీనివాస రెడ్డికి మధ్య విభేదాలు ఏర్పడేందుకు కారణం అతడేనని తేలింది. సరిగ్గా 2023లో డిసెంబర్ నెలలో సుమంత్ ఓ ఎస్ డి గా నియమితులయ్యారు. ఆయన కాంట్రాక్ట్ ను 2025 వరకు పొడగించారు. తనకు ఉన్న అధికారాన్ని దుర్వినియోగం చేయడంతో పాటు.. తెర వెనుక ఇతర వ్యవహారాలకు పాల్పడుతున్న నేపథ్యంలో ప్రభుత్వం అతనిపై వేటువేసింది.

సుమంత్ ను తక్షణమే విధుల నుంచి తప్పుకోవాలని ప్రభుత్వం ఆదేశాలు జారీ చేసింది. అటవీ శాఖలో సుమంత్ ఇష్టానుసారంగా వ్యవహరిస్తున్న నేపథ్యంలో.. ఆ శాఖలో పనిచేస్తున్న ఉన్నత సిబ్బంది ఇబ్బంది పడుతున్నారు. చివరికి ఆ శాఖలో పనిచేస్తున్న పెద్ద పెద్ద స్థాయి అధికారులకు కూడా సుమంత్ ఆదేశాలు ఇచ్చేంతగా ఎదిగిన నేపథ్యంలో.. వారంతా కూడా ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లినట్టు తెలుస్తోంది. అందువల్లే సుమంత్ మీద ప్రభుత్వం వేటు వేసినట్టు సమాచారం. అయితే సుమంత్ ను తొలగించిన నేపథ్యంలో కొండ సురేఖ ఇంతవరకు ఒక్క మాట కూడా మాట్లాడలేదు. మరి దీనిపై ఆమె ఏ విధంగా స్పందిస్తారో చూడాల్సి ఉంది.

# కులగణన సర్వేకు నారాయణమూర్తి దంపతులు దూరం

## ఎలాంటి సర్వేతో తమవద్దకు రావద్దని తెలిపినట్లు సమాచారం

బెంగళూరు: కర్ణాటక ప్రభుత్వం ఇటీవల చేపట్టిన సామాజిక, ఆర్థిక సర్వేకు దూరంగా ఉండాలని, అందులో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ నారాయణమూర్తి దంపతులు స్పష్టం చేసినట్లు సమాచారం. సర్వేలో భాగంగా రాష్ట్రవ్యాప్తంగా ప్రతి ఇంటికి వెళ్లి సిబ్బంది వివరాలు సేకరిస్తున్నారు. అయితే, ఈ సర్వే లో తాము పాల్గొనబోమని ఇన్ఫోసిస్ సహ వ్యవస్థాపకుడు నారాయణమూర్తి దంపతులు చెప్పినట్లు తెలుస్తోంది. తాము వెనకబడిన వర్గానికి చెందిన వ్యక్తులం కాదని వారు అధికారులతో తెలిపినట్లు సమాచారం. ఈ మేరకు పలు ఆంగ్ల మీడియా కథనాలు వెల్లడించాయి. సామాజిక, ఆర్థిక గణనలో భాగంగా బెంగళూరు లోని జయానగర్‌లోని నారాయణమూర్తి నివాసానికి ఇటీవల సిబ్బంది వెళ్లారు. అయితే తమ వివరాలు చెప్పేందుకు నారాయణ మూర్తి, ఆయన సతీమణి, రాజ్యసభ ఎంపీ సుధామూర్తి నిరాకరిం చినట్లు తెలుస్తోంది. మా నివాసంలో ఎలాంటి సర్వే నిర్వహించొద్దు. మేం వెనకబడిన సామాజిక వర్గానికి చెందిన వ్యక్తులం కాదు. అందువల్ల ఈ సర్వేలో పాల్గొనాల్సిన అవసరం లేదని వారు చెప్పారని తెలుస్తోంది. ఇదే విషయాన్ని వారు సర్వే పత్రంపై రాసి సంతకాలు చేసినట్లు సదరు కథనాలు పేర్కొన్నాయి.

తమ ఇంట్లో ఈ సర్వే చేయడం వల్ల ప్రభుత్వానికి ఏ ఉపయోగం ఉండబోదని పేర్కొంటూ నారాయణమూర్తి దంపతులు స్వీయ ధ్రువీకరణ పత్రాలను కూడా సమర్పించినట్లు సమాచారం. కాగా.. ఈ పరిణామాలపై కర్ణాటక ఉప ముఖ్యమంత్రి డీకే శివకుమార్ స్పందించారు. సర్వేలో పాల్గొనాలని తాము ఎవరినీ బలవంతం చేయడం లేదని ఆయన పేర్కొన్నారు. ఇది పూర్తిగా స్వచ్ఛందంగా చేపడుతున్న గణన అని స్పష్టంచేశారు. సెప్టెంబరు 22 నుంచి రాష్ట్రంలో ఈ సర్వే జరుగుతోంది.

# రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం

## దుండగుడిని అరెస్ట్ చేసిన పోలీసులు

**గుంటూరు,తెలంగాణ దిశ:** రైల్లో ప్రయాణికురాలిపై అత్యాచారం చేసిన నిందితుడిని రైల్వే పోలీసులు అరెస్టు చేశారు. రెండు రోజుల క్రితం గుంటూరు స్టేషన్‌కు చేరుకున్న సంత్రగాచి స్పెషల్ రైలులోని మహిళా బోగీలో ఈ ఘటన చోటు చేసుకుంది. దీనిపై కేసు నమోదు చేసిన పోలీసులు.. సీసీ కెమెరాల సాయంతో నిందితుడిని గుర్తించారు. తెనాలి స్టేషన్‌లో గుంటూరు రైల్వే పోలీసులు నిందితుడిని పట్టుకున్నారు. ఓ మహిళ సోమవారం రాజమహేంద్రవరం రైల్వే స్టేషన్‌లో సంత్రగాచి స్పెషల్ రైలు మహిళా బోగీలో ఎక్కారు. గుంటూరు వచ్చేసరికి ఆ భోగిలో ప్రయాణికులు ఎవరూ లేరు. ఆమె మాత్రమే మిగిలారు. రన్నింగ్ ట్రైన్‌లో మహిళ భోగికి ప్రవేశించాడు. కొద్దిసేపటికే తలుపు మూసివేసి ఆమెను కత్తితో బెదిరించాడు. ఆమె వద్ద ఉన్న రూ.5,600, సెల్‌ఫోన్, హ్యాండ్‌బ్యాగును లాక్కొని దాడి చేసి అత్యాచారానికి పాల్పడ్డాడు. పెదకూరపాడులో ఫలకనామ ఎక్స్‌ప్రెస్ క్రాసింగ్ కోసం రైలును నిలిపివేశారు. అదే అదునుగా



పెదకూరపాడు రైల్వే స్టేషన్ దిగి పారిపోయాడు. రైలు చర్లపల్లి స్టేషన్‌కు చేరుకున్న అనంతరం బాధితురాలు సికింద్రాబాద్ జీఆర్పీ పోలీసులకు ఫిర్యాదు చేయగా కేసు నమోదు చేసి నడికుడి జీఆర్పీ పోలీసులకు బదిలీ చేశారు దీంతో రంగంలోకి దగిన పోలీసులు దర్యాప్తు చేపట్టి నిందితుడుని పట్టుకున్నారు.

# లిక్కర్ స్కామ్ వైసీపీ వైపు టర్న్ అవుతుందా?




**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ లో కల్తీ మద్యం కేసులో మాజీమంత్రి జోగి రమేష్ చుట్టూ ఉచ్చు బిగుసుకుంటున్నట్లు కనిపిస్తుంది. జోగి రమేష్ ఈ కేసులో ప్రధాన కారకుడుగా ఏ1 నిందితుడు జనార్ధన్ రావు చేసిన ఆరోపణలు ఇప్పుడు ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయి. తాను వైసీపీ హయాంలోనే నకిలీ మద్యాన్ని తయారు చేశానని జనార్ధన్ రావు ఎక్సైజ్ విచారణలో తెలిపారు. అలాగే టీడీపీ అధికారంలోకి వచ్చిన వెంటనే తాను ఆ కార్యక్రమాన్ని మానేశానని చెప్పుకొచ్చారు. అయితే జోగి రమేష్ ఫోన్ చేసి టీడీపీ ప్రభుత్వాన్ని రాజకీయంగా ఇరకాటంలో పెట్టేందుకు తిరిగి నకిలీ మద్యం తయారు చేయాలని చెప్పడంతోనే తాను తిరిగి ఈ పనికి పూనుకున్నానని నిందితుడు జనార్ధన్ రావు చెప్పడం వైసీపీని ఇబ్బందుల్లోకి నెట్టేలా కనిపిస్తుంది. ములకలచెరువు మద్యం కల్తీ మద్యం కేసులో జనార్ధన్ రావు సంచలన విషయాలు వెల్లడించారు. జనార్ధన్ రావు వీడియో ఒకటి బయటకు రావడంతో సంచలనంగా మారింది. మాజీ మంత్రి జోగి రమేష్ ప్రోద్బలంతోనే తాను నకిలీ మద్యం తయారు చేశానని, టీడీపీ అధికారంలోకి రాగానే ఆపానని జనార్ధన్ రావు విచారణలో వెల్లడించినట్లు తెలిసింది. తనకు ఈ ఏడాది ఏప్రిల్ నెలలో జోగి రమేష్ ఫోన్ చేసి నకిలీ మద్యాన్ని తయారు చేయాలని కోరినట్లు జనార్ధన్ ఎక్సైజ్ అధికారుల విచారణలో తెలిపినట్లు ఆ వీడియోలో జనార్ధన్ రావు చెప్పడాన్ని బట్టి చూస్తే జోగి రమేష్ చుట్టూ కల్తీ మద్యం ఉచ్చు ఆయన చుట్టూ బిగుసుకుంటుందని చెప్పొచ్చు. మరొకవైపు జనార్ధన్ రావు ఫోన్ పోయిందని చెప్పినా సిమ్ ను యాక్టివ్ చేసే పనిలో ఎక్సైజ్ అధికారులున్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు నకిలీ మద్యం కేసులో డైవర్షన్ పాలిటిక్స్ చేస్తున్నారని మొన్ననే జోగి రమేష్ అన్నారు. కొందరిని ఇరికించే కుట్ర చేస్తున్నారని ఆయన అన్నారు. దానికి తగినట్లుగానే జనార్ధన్ రావు కూడా జోగి రమేష్ పేరు చెప్పడంతో ఆయనను విచారించేందుకు ఎక్సైజ్ శాఖ అధికారులు సిద్ధమవుతున్నట్లు సమాచారం. జోగి రమేష్ ను ఎప్పుడైనా అదుపులోకి తీసుకోవచ్చన్న ప్రచారం జరుగుతుంది. 2021లోనే విజయవాడకు సమీపంలోని ఇబ్రహీంపట్నంలో నకిలీ మద్యం తయారు చేశానని జనార్ధన్ ఒప్పుకోవడం, జోగి రమేష్ ప్రమేయం ఉందని చెప్పడంతో నకిలీ మద్యం కేసు వైసీపీ వైపు టర్న్ అయ్యే సూచనలు స్పష్టంగా కనిపిస్తుంది. వైసీపీ నేతలు మాత్రం జనార్ధన్ రావు వీడియో చూస్తుంటే కుర్చీలో కూర్చోబెట్టి కావాలని చెప్పించినట్లు కనపడుతుందని అంటున్నారు. తమపై బురదను కడుక్కోలేక వైసీపీపైకి నెట్టే ప్రయత్నం చేస్తున్నారని వారు ఆరోపిస్తున్నారు.

చాట్ లీక్... కలకలం: ఆంధ్రప్రదేశ్‌లో నకిలీ మద్యం కేసు మరో సంచలన ఘట్టానికి చేరుకుంది. ఈ కేసులో ఏ1 నిందితుడు జనార్దన్ రావు , మాజీ మంత్రి జోగి రమేష్ మధ్య జరిగిన వాట్సాప్ చాట్ లీక్ అవ్వడంతో ఈ వ్యవహారం కొత్త మలుపు తిరిగింది. ఈ చాట్ ప్రస్తుతం సోషల్ మీడియాలో వైరల్ అవుతూ, రాజకీయ వర్గాల్లో పెను కలకలం సృష్టిస్తోంది.

చాట్‌లో వెల్లడైన సంచలన విషయాలు: వాట్సాప్ చాట్ ప్రకారం.. వైసీపీ పాలనలో జోగి రమేష్ ఆధ్వర్యంలోనే నకిలీ మద్యం తయారీకి పాల్పడినట్లు నిందితుడు జనార్దన్ రావు అంగీకరించాడు. ఈ చాట్‌లో బయటపడిన కీలక అంశాలు ఇవీ.వ్యాపారం ఆపమని ఆదేశం: టిడిపి ప్రభుత్వం అధికారంలోకి రాగానే, జోగి రమేష్ ఆదేశాల మేరకే నకిలీ మద్యం వ్యాపారం ఆపేశామని జనార్దన్ రావు వెల్లడించారు. తిరిగి ప్రారంభించమని ఆదేశం: ఏప్రిల్ 2025లో జోగి రమేష్ ఫోన్ చేసి, "టిడిపి ప్రభుత్వంపై చెడ్డపేరు తెచ్చేలా మళ్లీ తయారీ మొదలు పెట్టు" అని చెప్పినట్లు చాట్‌లో స్పష్టంగా ఉంది. తంబళ్లపల్లి నియోజకవర్గంలో సూచన: అక్కడి నుంచి మొదలుపెడితే చంద్రబాబు ప్రభుత్వంపై బురద జల్లవచ్చు అని జోగి రమేష్ సూచించినట్టు వివరించారు. వేర్వేరు పేర్లతో గదులు అద్దెకు తీసుకుని, మద్యం తయారీకి యంత్రాలు ఏర్పాటు చేశారు. దీని తర్వాత సాక్షి మీడియా ముందు ఉంచి లీక్ ఇచ్చి రైడ్ చేయించడం, తద్వారా ప్రభుత్వానికి చెడ్డపేరు తెచ్చే ప్లాన్‌ను ఈ చాట్‌లో స్పష్టంగా వెల్లడించారు. జనార్దన్ రావు ఫిర్యాదు ప్రకారం, జోగి రమేష్ చిన్నప్పటి పరిచయాన్ని అడ్డుపెట్టుకుని నమ్మించి మోసం చేశాడని పేర్కొన్నాడు. అలాగే, ఈ వ్యవహారంలో జై చంద్రారెడ్డికి అసలు సంబంధం లేదని స్పష్టం చేశాడు.

జోగి రమేష్‌స్పందన..: ఈ వ్యవహారంపైజోగి రమేష్‌మొదట స్పందిస్తూ, జనార్దన్ రావు ఎవరో తనకు తెలియదని, తనపై కుట్ర జరుగుతోందని ఆరోపించారు. ఆ తర్వాత, పరిచయం ఉన్నప్పటికీ స్నేహితుడేమీ కాదని, జనార్దన్ తన ఇంటికి రాలేదని, సంబంధం లేని విషయాలను వెల్లడించాడని తెలిపారు. ఈ కేసును దర్యాప్తు చేయడానికి ఏలూరు రేంజ్ ఐజీ నేతృత్వంలో ఒక ప్రత్యేక దర్యాప్తు బృందం (సిట్) ఏర్పాటుచేయబడింది. సిట్ అధికారులుఇప్పటికే సీసీ ఫుటేజీలను సేకరించినట్లు సమాచారం. జోగి రమేష్‌పై ఆరోపణలు, అసలు కుట్రదారులు ఎవరు అనే కోణంలో విచారణ కొనసాగుతోంది.

రాజకీయ పరిణామాలు, ప్రభుత్వం స్పందన: మాజీ మంత్రి జోగి రమేష్ పేరు తెరపైకి రావడం, ప్రభుత్వ ప్రతిష్ఠను దెబ్బతీయడానికి కుట్ర జరిగిందన్న ఆరోపణలు రాజకీయ వర్గాల్లో పెద్ద సంచలనం సృష్టించాయి. ప్రభుత్వం ఈ వ్యవహారంపై కఠినంగా ఉండాలని, ఇందులో ఎవరెవరి ప్రమేయం ఉన్నా తగిన చర్యలు తీసుకోవాలని అధికారులను ఆదేశించినట్లు తెలుస్తోంది. నకిలీ మద్యం కేసు రాజకీయంగా పెను దుమారం రేపనుంది. జనార్దన్ రావు?జోగి రమేష్ చాట్ లీక్, ఇతర సాక్ష్యాలు సిట్ దర్యాప్తుకు మార్గం చూపుతున్నాయి. ఈ కేసులో వచ్చే రోజుల్లో రాజకీయ పరిణామాలు, అధికారుల చర్యలు రాష్ట్రంలో ప్రధాన అంశాలుగా మారనున్నాయి.

# ఆల్ ఈజ్ వెల్ కాదే...

**విజయవాడ,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు పదే పదే తాను 1995 ముఖ్యమంత్రిని అని ప్రకటించుకుంటున్నారు. అయితే టీడీపీ కార్యకర్తలు మాత్రం మళ్లీ తమ కథ మొదటికే వచ్చిందని సోషల్ మీడియాలో బాధను వెళ్లగక్కుతున్నారు. టీడీపీ అధికారంలో ఉన్నా, ప్రతిపక్షంలో ఉన్నప్పటికీ కార్యకర్తలకు మాత్రం న్యాయం జరగడం లేదని వారు బహిరంగ వ్యాఖ్యలు చేస్తున్నారు. తమకు పదవుల విషయంలోనూ, ఇతర పనుల అంశంలోనూ అన్యాయం జరుగుతుందని తెలుగు తమ్ముళ్లు ఆక్రోశిస్తున్నారు. ఎమ్మెల్యేలు తమకు లాభం వచ్చిన వారికే అన్ని రకాలుగా ప్రయోజనా లు అందిస్తున్నారని, గత ఐదేళ్లు జెండా పట్టుకుని వైసీపీ ప్రభుత్వంలో తెగించి పోరాటం చేసినా అధికారంలోకి వచ్చిన తర్వాత కూడాపట్టించుకోవడం లేదంటున్నారు. అనేక మంది తెలుగు తమ్ముళు సోషల్ మీడియాలో ఇదే రకమైన అభిప్రాయాలను వ్యక్తం చేస్తున్నారు. అప్పటికీ ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, మంత్రి నారా లోకేశ్ లు జిల్లాల పర్యటనకు వెళ్లినప్పుడు ఖచ్చితంగా అక్కడ నేతలు, కార్యకర్తల సమావేశం ఏర్పాటు చేస్తున్నారు. కానీ తమ అభిప్రాయాలను చెప్పుకునేందుకు అవసరమై సమయాన్ని ఇవ్వకపోవడంతో తాము నిజాలు వెల్లడించలేకపోతున్నామని కార్యకర్తలు సోషల్ మీడియాలో పోస్టు చేస్తున్నారు. టీడీపీ అధికారంలోకి వచ్చిన తర్వాత కార్యకర్తలను ప్రాణంలా చూసుకుంటా నని ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలను పార్టీ నాయకత్వం మర్చిపోయిందని కొందరు తెలుగు తమ్ముళ్లు సూటిగా పార్టీ సోషల్ మీడియా వేదిక ద్వారానే ప్రశ్నిస్తున్నారు. ఇటీవల కాలంలో ప్రభుత్వం అనేక అంశాల విషయంలో వివాదాలు ఎదుర్కొన్నప్పటికీ టీడీపీ సోషల్ మీడియా యాక్టివ్ గా లేకపోవడం అందుకు నిదర్శనమని చెబుతున్నారు. మెడికల్ కళాశాలలను పీపీపీ పద్ధతిలో చేసిన ప్రకటన విషయంలో గాని, ములకలచెరువు కల్తీ మద్యం కేసులో టీడీపీ కార్యకర్తల నుంచి పార్టీకి అండగా స్పందన లేకపోవడా న్ని గుర్తించాలంటున్నారు. ఇప్పటికీ చంద్రబాబు నాయుడు గతంలో మాదిరిగా అధికారుల నుంచి ఫీడ్ బ్యాక్ తీసుకుని ఆల్ ఈజ్ వెల్ అనుకుంటే వచ్చే ఎన్నికల్లో ఇబ్బందులు పడతామని, గ్రౌండ్ లెవెల్ రియాలిటీని తెలుసుకోవాలనుకుంటే కార్యకర్తల మనోభిప్రాయాన్ని తెలుసుకోవాలని వారు సూచిస్తున్నారు. మరి పార్టీ నాయకత్వం క్యాడర్ గోడు పట్టించుకుంటుందా? లేదా? అన్నది చూడాలి.

# ప్రజాపాలనలో జిల్లా అధ్యక్ష పదవిపై కార్యకర్తల అభిప్రాయ సేకరణ



**హుజురాబాద్,తెలంగాణ దిశ:** సంఘటన్ శ్రీజన్ అభియాన్ కార్యక్రమం ద్వారా దేశంలో కాంగ్రెస్ పార్టీ నూతన ఒరవడిని తీసుకొచ్చిందని కర్ణాటక రాష్ట్ర హంగల్ శాసన సభ్యుడు మానే శ్రీనివాస్ అన్నారు. గురువారం హుజూరాబాద్ పట్టణంలో ఓ ఫంక్షన్ హాల్ లో స్థానిక కాంగ్రెస్ పార్టీ నియోజకవర్గ ఇంచార్జి వొడితల ప్రణవ్ ఆధ్వర్యంలో జరిగిన కార్యక్రమంలో మానకొండూర్ శాసనసభ్యుడు కవ్వంపల్లి సత్యనారాయణ, టీపీసీసీ ఉపాధ్యక్షుడు చిట్ల సత్యనారాయణ, టీపీసీసి పరిశీలకులు మ్యాడం బాలకృష్ణ మీడియా సమావేశాన్ని నిర్వహించారు. అనంతరం వారు మాట్లాడుతూ గతానికంటే బిన్నంగా ఈ సారి జిల్లా అధ్యక్షుల

ఎంపికను వార్డు,గ్రామం, మండల,నియోజక వర్గ స్థాయి నాయకుల అభిప్రాయాలు తీసుకొని జిల్లా అధ్యక్షున్ని ఎన్నుకోవడం జరుగుతుందని,దేశంలోనీ ఐదు రాష్ట్రాల్లో పూర్తి చేసుకొని దక్షిణ భారతదేశంలోని తెలంగాణకు ఈ కార్యక్రమాన్ని తీసుకువచ్చామని అన్నారు. జిల్లాల వారిగా పరిశీలకులు నాయకుల అభిప్రాయాలు తీసుకుంటున్నారని అన్నారు. ప్రజల మధ్య ఉండి ప్రజలతో మమేకమయ్యే నాయకులకు అవకాశం దక్కుతుందని,రాబోయే రోజుల్లో జిల్లా అధ్యక్షులకే కాదు మండల నాయకులను కూడా ఇదే విధంగా ఎన్నుకుంటామని తెలిపారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# ఎమ్మెల్సీలు సేఫ్...

**విశాఖపట్టణం,తెలంగాణ దిశ:** వైసీపీ అధికారంలో ఉండగా ఎమ్మెల్సీగా ఎన్నికయిన వారు ఇద్దరు పార్టీ నుంచి సస్పెండ్ అయ్యారు. అయితే వీరిద్దరూ ఏ పార్టీ వైపు ఉన్నారంటే వైసీపీకి మద్దతుదారులు గానే ఉన్నారు. పార్టీ నుంచి సస్పెండ్ అయినప్పటికీ వీరిపై అనర్హత వేటు పడలేదు. దీంతో వీరు సస్పెండ్ అయినా వైసీపీ నేతలుగానే శాసనమండలిలో కొనసాగుతుండటం చర్చనీయాంశమైంది. శ్రీకాకుళం జిల్లాకు చెందిన దువ్వాడ శ్రీనివాస్, తూర్పు గోదావరి జిల్లా అనంతబాబులను గత వైసీపీ హయాంలో ఎమ్మెల్సీ పదవి వరించింది. వారు పార్టీ కోసం చేసిన పనితీరును గమనించి నాడు జగన్ వీరిద్దరికీ ఎమ్మెల్సీ పదవి ఇచ్చారు. దువ్వాడ శ్రీనివాస్ అయితే టెక్కలి సీటు కూడా కేటాయించారు.. రంపచోడవరంలో పట్టున్న నాయకుడిగా పేరున్న అనంతబాబు డ్రైవర్ హత్య కేసులో నిందితుడిగా మారి కొన్నాళ్ల పాటు జైలులో ఉండి బెయిల్ పై బయటకు వచ్చారు. అయితే డ్రైవర్ ను హత్య చేసి ఇంటికి పార్సిల్ చేశారన్న ఆరోపణలను గతంలో టీడీపీ చేసిన విమర్శలు జనంలోకి వెళ్లాయి. ఈ ఘటన కూడా గత ఎన్నికల్లో వైసీపీ ఓటమికి కారణమయిందని చెప్పాలి. అందుకే వెంటనే వైసీపీ నష్టనివారణ చర్యల్లో భాగంగా అనంతబాబును పార్టీ నుంచి సస్పెండ్ చేసింది. అయితే సస్పెండ్ చేసి ఇన్నేళ్లవుతున్నా పదవి మాత్రం పదిలంగానే ఉంది. దీంతో ఆయన అనధికారికంగా వైసీపీ నేతగానే చలామణి అవుతున్నారు. . ఫ్యాన్ పార్టీని షేక్ చేస్తున్నాయా? టెక్కలి నుంచి పోటీ చేసి... ఇక మరొకనేత దువ్వాడ శ్రీనివాస్ గత అసెంబ్లీ ఎన్నికల్లో టెక్కలి నియోజకవర్గంలో వైసీపీ అభ్యర్థిగా పోటీ చేసి టీడీపీ నేత, ప్రస్తుత మంత్రి అచ్చెన్నాయుడు చేతిలో ఓటమి పాలయ్యారు. తర్వాత దువ్వాడ శ్రీనివాస్ కుటుంబంలో విభేదాలు తలెత్తాయి. దువ్వాడ జీవితంలోకి దివ్వెల మాధురి ఎంట్రీతో ఆయన ఫ్యామిలీ ట్రబుల్స్ లో ఇరుక్కున్నారు. ఈ విషయం మీడియాలో హైలెట్ కావడంతో వెంటనే దువ్వాడ శ్రీనివాస్ ను కూడా వైసీపీ సస్పెండ్ చేసింది. అయితే ఆయన కొన్నాళ్ల నుంచి రాజకీయాలకు దూరంగానే ఉంటున్నారు. వ్యాపారాలకు పరిమితమయ్యారు. హైదరాబాద్ లోనే ఎక్కువ సమయం ఉంటున్నారు. ఎమ్మెల్సీ పదవికి మాత్రం రాజీనామా చేయలేదు. అయితే బహిరంగంగా ఇద్దరూ వైసీపీకి మద్దతు పలకపోతున్నప్పటికీ ఇద్దరు ఎమ్మెల్సీలు పరోక్షంగా వైసీపీకి అండగా నిలుస్తుండటం ఇప్పుడు ఏపీ రాజకీయాల్లో చర్చనీయాంశంగా మారింది.

## కొడుకు వర్ధంతిని పురస్కరించుకొని ఆసుపత్రిలో పండ్లు పంపిణీ

**పెద్దపల్లి,తెలంగాణ దిశ:** తన కొడుకు బొంకూరి సంతోష్ ప్రథమ వర్ధంతిని పురస్కరిం చుకొని పెద్దపల్లి జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో రోగులకు దళిత లేబర్ వెల్ఫేర్ అసోసియేషన్ వ్యవస్థాపక అధ్యక్షులు బొంకూరి కైలాసం, నిఖిత్ ఆద్వర్యంలో గురువారం పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేశారు. ఈ సందర్భంగా కైలాసం మాట్లాడుతూ తన కొడుకు ప్రథమ వర్ధంతి సందర్భంగా పండ్లు, బ్రెడ్లు పంపిణీ చేయడం ద్వారా తన కుమారుడి ఆత్మకు శాంతి కలగాలని కోరుకున్నారు. ఈ కార్యక్రమంలో పలువురు కుటుంబ సభ్యులు పాల్గొన్నారు.



# గురుకులాలలో సీట్ల భర్తీకి దరఖాస్తుల స్వీకరణ

## జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్



**మంచిర్యాల,తెలంగాణ దిశ:** జిల్లాలోని అన్ని సాంఘిక సంక్షేమ గురుకుల విద్యా లయాల్లో 2025-26 విద్యా సంవత్సరానికి గాను 5వ తరగతి నుంచి 9వ తరగతి వరకు ఖాళీగా ఉన్న సీట్లను భర్తీ చేసేందుకు అభ్యర్థుల నుండి దరఖాస్తులు స్వీకరించడం జరుగుతుందని జిల్లా కలెక్టర్ కుమార్ దీపక్ ఒక ప్రకటనలో తెలిపారు. ఈ విద్యా సంవత్సరంలో గురుకుల ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థినీ విద్యార్థులు గతంలో దరఖాస్తు చేసుకున్న వారితో పాటు ఆసక్తి ఉన్న వారు దరఖాస్తు చేసుకోవచ్చని తెలిపారు. లక్షెట్టిపేట బాలికల గురుకుల విద్యాలయంలో దరఖాస్తులు సమమర్పించాలని తెలిపారు. కుల ధ్రువీకరణ పత్రంతో పాటు ప్రవేశ పరీక్ష రాసిన విద్యార్థులు హాల్ టికెట్ ర్యాంకు ధ్రువీకరణ పత్రాల నకలు ప్రతులు జత పరచాలని సూచించారు. లక్షెట్టిపేట చెన్నూరు మందమర్రి బెల్లంపల్లి (బాలికలు) బెల్లంపల్లి కాసిపేట కోటపల్లి మంచిర్యాల జైపూర్ (బాలుర) సాంఘిక సంక్షేమ గురుకులాలలో ఖాళీగా ఉన్న సీట్లను ఈ నెల 18న లాటరీ పద్ధతిలో విద్యార్థులను ఎంపిక చేసి, భర్తీ చేయడం జరుగుతుందని తెలిపారు.

బాలికల గురుకులాలలోని 6వ తరగతిలో ఎస్ సి 6 ఎస్టి 2 బీసీ 3 జనరల్ 3 మైనారిటీ 2 సీట్లు ఉన్నాయని 7వ తరగతిలో బీ సి 5 సీట్లు 8వ తరగతిలో ఎస్ సి 4 ఎస్టి 1బీసీ 10 జనరల్ 6 మైనారిటీ 5 9వ తరగతి లో ఎస్ సి 3%ఎ% ఎస్టి 4 బీసీ 4 జనరల్ 5 మైనారిటీ 3 సీట్లు ఉన్నాయని తెలిపారు.

బాలుర గురుకులాలలో 5వ తరగతిలో ఎస్టి 3 జనరల్ 3 మైనారిటీ 2 సీట్లు 6వ తరగతిలో ఎస్ సి 9 ఎస్టి 5 జనరల్ 1 మైనారిటీ 6 సీట్లు 7వ తరగతిలో ఎస్ సి 5 సీట్లు 8వ తరగతిలో ఎస్ సి 8 బీసీ 8 జనరల్ 6 మైనారిటీ 8, 9వ తరగతి లో ఎస్ సి 11 బీసీ 4 ఓసీ 7 మైనారిటీ 5 సీట్లు ఉన్నాయని తెలిపారు

# కూటమి మధ్య ఫిలిం కార్పొరేషన్ రచ్చ



**అనంతపురం,తెలంగాణ దిశ:** ఆంధ్రప్రదేశ్ ఉప ముఖ్యమంత్రి పవన్ కల్యాణ్, హిందూపురం ఎమ్మెల్యే నందమూరి బాలకృష్ణల మధ్య మరో వివాదం తలెత్తినట్లు కనిపిస్తుంది. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో మళ్లీ మెలిక పడినట్లే కనిపిస్తుంది. టూరిజం, సినిమాటోగ్రఫీ మంత్రిగా జనసేన నేత కందుల దుర్గేష్ ఉన్నారు. అందులోనూ జనసేన అధినేత పవన్ కల్యాణ్ సినిమా రంగానికి చెందిన వారు. కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చి పదిహేడు నెలలవుతున్నప్పటికీ ఇప్పటి వరకూ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా ఎవరినీ నియమించకపోవం రాష్ట్ర రాజకీయాల్లో చర్చనీయాంశమైంది. ఇది ఇద్దరి మధ్య నెలకొన్న వివాదమే కారణమని తెలుస్తోంది. దీంతో ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఈ నామినేటెడ్ పదవిని హోల్డ్ లో పెట్టినట్లు పార్టీ వర్గాలే గుసగుసలాడుకుంటున్నాయి.

అనుకుంటున్నట్లు మరోసారి ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవి విషయంలో పవన్ కల్యాణ్, నందమూరి బాలకృష్ణల మధ్య విభేదాలు తలె?తాయని అంటున్నారు. ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ పదవికి పవన్ కల్యాణ్ పేరును ఎప్పుడో ఖరారు చేశారు. బహిరంగంగా కూడా చెప్పారు. ప్రముఖ నిర్మాత ఎ.ఎం. రత్నం ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ గా అవుతారని ఆయన బహిరంగంగానే వెల్లడించారు. పవన్ కల్యాణ్ ప్రకటన తర్వాత అది కార్యరూపం దాల్చకపోవడానికి నందమూరి బాలకృష్ణ మెలిక పెట్టడమే కారణమన్న వార్తలు పార్టీ వర్గాల్లో హల్ చల్ చేస్తున్నాయి. దీంతో చంద్రబాబు నాయుడు ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకంలో ఆచితూచి వ్యవహరించాలని నిర్ణయించుకున్నట్లు తెలిసింది. బాలకృష్ణ వ్యతిరేకించడంతో... నిర్మాత ఎ.ఎం రత్నం పేరును నందమూరి బాలకృష్ణ వ్యతిరేకించినట్లు తెలిసింది. అదే సమయంలో తాను ఒక పేరును అధినాయకత్వం ముందుంచినట్లు సమాచారం. అయితే పవన్ కల్యాణ్ కు చెందిన జనసేన పార్టీ నేత సినిమాటోగ్రఫీ మంత్రిగా ఉన్నప్పటికీ ఇప్పటి వరకూ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం జరగకపోవడం ఈ ఊహాగానాలను బలపరుస్తున్నాయి.

అదే సమయంలో నందమూరి బాలకృష్ణ కూడా ఇటీవల అసెంబ్లీలో ఫ్రస్టేషన్ కు లోనయింది అందుకేనంటున్నారు. అదే సమయంలో ఇటీవలజరిగిన మంత్రివర్గ సమావేశంలో లూలూ గ్రూపు విషయంలో తన అభ్యంతరాలను పవన్ కల్యాణ్ కుండ బద్దలు కొట్టినట్లు తెలిసింది. దీంతో ఇటు పవన్ కల్యాణ్, అటు నందమూరి బాలకృష్ణ ఆంధ్రప్రదేశ్ ఫిలిం డెవలెప్ మెంట్ కార్పొరేషన్ ఛైర్మన్ నియామకం విషయంలోపట్టుబట్టడం వల్లనే నియామకం ఇప్పటి వరకూ జరగలేదఒటున్నారు. విజయవాడ దుర్గ గుడి దేవస్థానం కమిటీ ఛైర్మన్ పదవిని తనమనిషికే ఇప్పించుకోవడంలో నందమూరి బాలకృష్ణ సక్సెస్ అయ్యార. మరి ఈ విషయంలో ఏం జరుగుతుందో చూడాలి.

# వెట్రిమారన్ తెలుగు సామ్రాజ్యం

## ఎన్టీఆర్ వాయిస్‌తో ప్రోమో విడుదల



తమిళ దర్శకులలో వెట్రిమారన్ ది ఓ ప్రత్యేక శైలి. బడుగు, బలహీన వర్గాల పక్షాన నిలిచి, వారి సమస్యలను తెరకెక్కించడంలో వెట్రిమారన్ దిట్ట. అంతేకాదు... వేరే దర్శకులతోనూ ఇలాంటి కథలనే సినిమాలుగా నిర్మించిన వ్యక్తి వెట్రిమారన్. తెలుగులోని స్టార్ దర్శకులతో సినిమాలు చేయాలని ఆయన కొంతకాలంగా అనుకుంటున్నారు. కానీ ఏ ప్రాజెక్ట్ కూడా సెట్ కావడం లేదు. ఎన్టీఆర్ తోనూ వెట్రిమారన్ సినిమా చేస్తే బాగుంటుందని భావిస్తున్న అభిమానులు చాలా మందే ఉన్నారు. ఆ మధ్య సూర్య హీరోగా వెట్రిమారన్ ఓ సినిమా చేస్తాడని వార్తలు వచ్చాయి. కానీ ఆ మూవీ అనివార్య కారణాలతో ఆగిపోవడం తో ఇప్పుడు శింబుతో 'అరసన్' మూవీని చేస్తున్నాడు వెట్రిమారన్. ఈ సినిమా తెలుగు వర్షన్ కు ఎన్టీఆర్ సైతం తన గొంతుతో చేయూతనివ్వబోతున్నాడు. శిలంబరసన్, వెట్రిమారన్ కాంబోలో తెరకెక్కుతున్న 'అరసన్'ను తెలుగులో 'సామ్రాజ్యం' పేరుతో డబ్ చేస్తున్నారు. దీని ప్రోమో శుక్రవారం ఉదయం ఎన్టీఆర్ వాయిస్ ఓవర్‌తో రాబోతోంది. ఈ మధ్య ఎన్టీఆర్ 'కింగ్ డమ్' మూవీకి వా యిస్ ఓవర్ అందించాడు. ఆ సినిమాను హిందీలో 'సామ్రాజ్య' పేరుతో డబ్ చేశారు.

ఇప్పుడు 'అరసన్' మూవీని తెలుగులో 'సామ్రాజ్యం'గా డబ్ చేయడం, దాని ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇవ్వడం విశేషం. మొత్తానికి 'సామ్రాజ్యం' అనే టైటిల్ కు ఎన్టీఆర్ కు ఏదో అవినాభావ సంబంధం ఉన్నట్టుగా అనిపిస్తోంది. ఈ సినిమాను సీనియర్ నిర్మాత థాను ప్రొడ్యూస్ చేస్తున్నారు. ఇదిలా ఉంటే ఎన్టీఆర్ కు, హీరో శింబుకు మధ్య కూడా మంచి అనుబంధం ఉంది. బేసికల్ గా మంచి సింగర్ అయిన శింబు తెలుగు సినిమాల్లో కొన్ని పాటలు పాడాడు. అందులో ఎన్టీఆర్ 'బాద్ షా' మూవీ కూడా ఒకటి. ఇటు దర్శకుడు, అటు కథానాయకుడు ఇద్దరితో ఉన్న అనుబంధం కారణంగా 'సామ్రాజ్యం' ప్రోమోకు ఎన్టీఆర్ వాయిస్ ఓవర్ ఇచ్చాడని అంటున్నారు.

# 'వేదం 2'పై డైరెక్టర్ క్రిష్ కీలక వ్యాఖ్యలు..!



2010లో డైరెక్టర్ క్రిష్ తెరకెక్కించిన క్లాసిక్ ఫిల్మ్ 'వేదం' ప్రేక్షకుల మనసుల్లో ఎంతగా నిలిచిపోయిందో ప్రత్యేకంగా చెప్పనక్కర్లేదు. అల్లు అర్జున్, మంచు మనోజ్, అనుష్క లు ముఖ్య పాత్రల్లో నటించిన ఈ చిత్రానికి అప్పట్లో మిక్స్‌డ్ రెస్పాన్స్ వచ్చినా, కాలక్రమంలో అది ఒక కల్ట్ క్లాసిక్‌గా మారింది. ఈ సినిమాలోని పాత్రలు హీరోల కెరీర్‌లో ప్రత్యేక గుర్తింపు తెచ్చుకున్నాయి. అయితే ఈ సినిమాకు సీక్వెల్ రాదని అందరూ భావించారు. ఎందుకంటే సినిమా క్లైమాక్స్‌లో బన్ని (కబీర్) మరియు మనోజ్ (విజయ్) పాత్రలు మరణిస్తాయి. కానీ తాజాగా, డైరెక్టర్ క్రిష్ ఇచ్చిన ఇంటర్వ్యూలో వేదం 2 గురించి ఆసక్తికర విషయాలు బయటపడ్డాయి. అనుష్క ప్రధాన పాత్రలో రూపొందుతున్న ఘాటి సినిమా ప్రమోషన్స్‌లో భాగంగా ఓ మీడియా ఇంటర్వ్యూలో క్రిష్ మాట్లాడుతూ.. "వేదం క్లైమాక్స్‌లో అనుష్క ట్రైన్ ఎక్కుతుంది. బయట వర్షం పడుతుంది. జీవితం మీద ఆశ ఉంది అన్నట్టు ముగింపు ఉంటుంది. అయితే అప్పుడే సరోజ పాత్రకి సీక్వెల్ ప్లాన్ చేయాలని అనుకున్నాను. తిలక్ గారు రాసిన 'ఊరి చివర ఇల్లు' అనే నవలలో 'రమ' అనే వేశ్య పాత్ర నన్ను చాలా ఆకట్టుకుంది. దాన్ని ప్రేరణగా తీసుకుని, సరోజ పాత్ర ఆధారంగా ఓ గొప్ప లవ్ స్టోరీ రాసాను. అనుష్కకు కథ చెప్పగానే ఆమె చాలా ఇష్టపడింది. అప్పటి నుంచి ఎప్పుడూ అడుగుతుంటుంది – 'సరోజ సినిమా ఎప్పుడు?' అని. కానీ దానికి సరైన సమయం కావాలి." క్రిష్ వ్యాఖ్యల ద్వారా స్పష్టంగా అర్థమవుతోంది – ఈసారి 'వేదం 2' ఒక డైరెక్ట్ సీక్వెల్ కాకపోయినా, అనుష్క పోషించిన "సరోజ" పాత్ర ఆధారంగా కొత్త కథగా తెరకెక్కనుంది. అదే 'సరోజ' అనే టైటిల్‌తో వచ్చే అవకాశం ఎక్కువ. ఈ సినిమాలో అనుష్క మళ్లీ వేశ్య పాత్రలో నటిస్తుండగా, కథ మొత్తం ఒక ఇంటెన్స్ లవ్ స్టోరీగా మలచబడనుందన్న విషయం కూడా ఆయన చెప్పిన మాటల ద్వారా తెలుస్తోంది. ఇప్పుడు అసలైన ప్రశ్న.. ఈ సరోజ కథ ఎప్పుడు తెరపైకి వస్తుంది? అనేది.

# 'అమ్మ మరణం కొందరికి ఎంటర్‌టైన్‌మెంట్ అయ్యింది..



బాలీవుడ్ యంగ్ బ్యూటీ జాన్వీకపూర్ తన తల్లి, దివంగత నటి శ్రీదేవి మృతిని గుర్తు చేసుకుంటూ చేసిన భావోద్వేగపూరిత వ్యాఖ్యలు చేసింది. ఒక ఇంటర్వ్యూలో జాన్వీ చేసిన ఈ వ్యాఖ్యలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. ఈ సందర్భంగా ఆమె తన కుటుం బం ఎదుర్కొన్న బాధలు, అవమానాలను ఇంటర్వ్యూలో వివరిచారు. 'ఒకానొక సమయంలో మా కుటుంబ సభ్యులను మనుషుల్లా కూడా చూడలేదు. మమ్మల్ని ఏదోలా చూశారు. కొందరు మా మీద బురద జల్లాలని ప్రయతించారు. ఎవరూ సానుభూతి చూపలేదు' అని ఆవేదన వ్యక్తం చేసింది. శ్రీదేవి 2018లో దుబాయిలో చనిపోయిన విషయం తెలిసిందే. అదే సమయంలో జాన్వీ తన తొలి సినిమా 'ధడక్'కి సిద్ధమవుతోంది. తల్లి మరణవార్త ఇంకా తానూ మానసికంగా ఇబ్బంది ఎదుర్కొంటున్న సమయంలో సినిమా ప్రమోషన్స్, మీడియా ఈవెంట్లకు హాజరుకావాల్సి రావడం తనపై తీవ్రమైన ఒత్తిడిని తెచ్చిందని జాన్వీ ఆవేదన వ్యక్తం చేసింది. 'అమ్మ మరణం నాకు వ్యక్తిగతంగా ఎంతటి కోపం, బాధ కలిగించిందో.. కొంతమందికి అది ఒక గాసిప్ అయింది. ఓ ఎంటర్‌టైన్‌మెంట్ అయింది.

# సినిమా..

## ఆలియా, దీపికా లిస్ట్ లోకి

# కియారా కూడా..!




అమ్మతనం లైఫ్ మొత్తాన్ని మార్చేస్తుంది. అప్పటివరకు ఒకలా ఉంటే ఓ బిడ్డకు జన్మనిచ్చి తల్లిగా మారాక తమ జీవితం మొత్తం మారిపోతుంది. ప్రతీ విషయాన్ని చాలా క్షుణ్ణంగా ఆలోచించి, ఎంతో జాగ్రత్తలుగా నిర్ణయాలు తీసుకుంటూ ఉంటారు. సెలబ్రిటీలు కూడా అందుకు అతీతులు కాదు. ఈ విషయాన్ని ఇప్పటికే పలువురు స్టార్ హీరోయిన్లు బహిరంగంగా వెల్లడించిన విషయం తెలిసిందే. కూతురు పుట్టాక చాలా మార్పులొచ్చాయని ఆలియా భట్ చెప్తే, కూతురు పుట్టిందనే కారణంతో పర్సనల్ లైఫ్ కు మరింత టైమ్ కేటాయించాలని దీపికా పదుకొణె ఆలోచించి, తన కూతురు కోసం సినిమాల ఎంపిక విషయంలో కూడా ఎన్నో జాగ్రత్తలు తీసుకుంటున్న విషయం తెలిసిందే. అయితే ఇప్పుడు ఆ లిస్ట్ లోకి బాలీవుడ్ బ్యూటీ కియారా అద్వానీ కూడా వచ్చింది. మాకొద్దు బాబోయ్ కియారా అద్వానీ- సిద్ధార్థ్ మల్హోత్రా జులైలో ఓ ఆడబిడ్డకు జన్మనిచ్చిన విషయం తెలిసిందే. ప్రస్తుతం మదర్‌హుడ్ ను ఎంజాయ్ చేస్తున్న కియారా కూతురు పుట్టాక తన జీవితమే మారిపోయినట్టు రీసెంట్ గా ఓ పోస్ట్ చేశారు. కూతురితో ఎంతో విలువైన సమయాన్ని గడుపుతున్న కియారా తన కూతురి గురించి చేసిన పోస్ట్ సోషల్ మీడియాలో వైరల్ అవుతుంది. నేను నీ డైపర్లు మారుస్తున్నాను. నువ్వేమో నా ప్రపంచాన్నే మార్చేశావ్.. ఈ డీల్ చాలా బావుందంటూ ఓ కొటేషన్ ఉన్న ఫోటోని తన ఇన్‌స్టా స్టోరీలో షేర్ చేయడమే కాకుండా హ్యాండ్స్ తో హార్ట్ సింబల్, కళ్లలో నీళ్లు తిరిగే ఎమోజీలను షేర్ చేశారు. షేర్షా సినిమా టైమ్ లో బాలీవుడ్ హీరో సిద్ధార్థ్ మల్హోత్రాతో ఏర్పడిన పరిచయం ఆ తర్వాత ప్రేమగా మారగా 2023లో వీరిద్దరూ పెళ్లితో ఒక్కటయ్యారు. పెళ్లైన రెండేళ్లకి రీసెంట్ గా వారికి ఓ పాప పుట్టింది. సినిమాల విషయానికొస్తే ప్రస్తుతం కూతురితో బిజీగా ఉన్న కియారా నటించిన వార్2 సినిమా ఆగస్ట్ 14న ప్రేక్షకుల ముందుకు రానుంది. హృతిక్ రోషన్, ఎన్టీఆర్ ప్రధాన పాత్రల్లో తెరకెక్కిన ఈ సినిమాలో హృతిక్ కు జోడీగా కియారా నటించారు. దీంతో పాటూ యష్ హీరోగా తెరకెక్కుతున్న టాక్సిక్ సినిమాలో కూడా కియారా నటిస్తున్నారు. సిద్ధార్థ్ మల్హోత్రా నటించిన పరమ్ సుందరి ఆగస్ట్ 29న రిలీజ్ కానుంది.

# రష్మిక మరో బిగ్ స్టెప్..



స్టార్ హీరోయిన్ రష్మిక మందన్న కెరీర్ లో ఇప్పుడు ఓ రేంజ్ లో దూసుకుపోతుందని చెప్పడంలో ఎలాంటి డౌట్ అక్కర్లేదు. వరుస సినిమాల్లో నటిస్తున్న అమ్మడు.. అదే సమయంలో హిట్స్ కూడా అలాగే అందుకుంటోంది. బ్లాక్ బస్టర్ సినిమాలతో అందరినీ మెప్పిస్తున్న రష్మిక.. మరిన్ని సినిమాల్లో ఛాన్స్ లు సొంతం చేసుకుని సత్తా చాటుతోంది. మొత్తానికి మోస్ట్ వాంటెడ్ హీరోయిన్ గా బిజీగా ఉన్న ఆమె.. షూటింగ్స్ తో తీరిక లేకుండా గడుపుతుందనే చెప్పాలి. ఇప్పుడు సౌత్ టు నార్త్.. అనేక ఆఫర్స్ ఆమె చేతిలోనే ఉన్నాయి. అలా తక్కువ టైమ్ లో ఎక్కువ డబ్బులు సంపాదిస్తున్నట్లే ఉంది. అదే సమయంలో ఇప్పుడు రష్మిక మందన్న వ్యాపార రంగంలోకి అడుగుపెట్టింది. ఆ విషయాన్ని ఆమెనే చెబుతూ పోస్ట్ చేసిన వీడియోస్ ఇప్పుడు సోషల్ మీడియాలో వైరల్ గా మారాయి. తొలుత ఓ వీడియో షేర్ చేస్తూ.. "నేను చివరకు దీన్ని రికార్డ్ చేస్తున్నానని నేను నమ్మలేకపోతున్నాను. మీకు ఇప్పటికే తెలిసినట్లుగా, నేను నా హృదయానికి చాలా దగ్గరగా ఉన్న దానిపై పని చేస్తున్నాను" అంటూ చెప్పుకొచ్చింది. "మీరు దానిని అనుభవిస్తారని నేను ఆశిస్తున్నాను, మీరు దానినిఇష్టపడతారని నేను ఆశిస్తున్నాను.దానినిమీతో పంచుకోవడానికి వేచి ఉండలేను. చాలా చాలా చాలా ఉత్సాహంగా ఉన్నాను. ఆందోళనగా ఉన్నాను. కృతజ్ఞతతో ఉన్నాను" అని చెప్పిన రష్మిక.. ఆ తర్వాత తన తల్లితో జరిగిన సంభాషణ వీడియోను పోస్ట్ చేసింది. అందులో రష్మిక "నేను ఇప్పుడు చాలాముఖ్యమైన షూట్‌కువెళ్తున్నాను. మీరు చెప్పిన వ్యాపారాన్ని నేను ప్రారంభిస్తాను" అని తల్లితో చెప్పగా.. ఆమె బెస్ట్ విషెస్ చెబుతారు. అయితే రష్మిక ఏ బిజినెస్ స్టార్ట్ చేయనుందో వెల్లడించలేదు. ప్రస్తుతం ఆమెకు సోషల్ మీడియాలో బెస్ట్ విషెస్ వెల్లువెత్తుతున్నాయి. బిజినెస్ లో కూడా సక్సెస్ అవ్వాలని అంతా కోరుకుంటున్నారు. కాగా, ఇప్పటికే అనేక మంది స్టార్ హీరోయిన్స్..సొంత ఫ్యాషన్ బ్రాండ్‌ను స్టార్ట్ చేసిన విషయం తెలిసిందే. తమ బిజినెస్ తో రాణిస్తున్నారు. ఇప్పుడు రష్మిక కూడా వారి బాటలోనే వెళ్తున్నారని తెలుస్తోంది.

# బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో..



టాలీవుడ్ స్టార్ యాక్టర్ రాంచరణ్ ప్రస్తుతం బుచ్చిబాబు సాన డైరెక్షన్‌లో పెద్ది సినిమా చేస్తున్నాడని తెలిసిందే. పాన్ ఇండియా రూరల్ స్పోర్ట్స్ డ్రామా నేపథ్యంలో వస్తోన్న ఈ మూవీలో జాన్వీకపూర్ ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తుండగా.. కన్నడ సూపర్ స్టార్ శివ రాజ్ కుమార్ కీలక పాత్ర పోషిస్తున్నాడు. ఏఆర్ రెహమాన్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు. ఈ మూవీ షూటింగ్ దశలో ఉంది.కాగా పెద్ది సెట్స్‌పై ఉండగానే రాంచరణ్ నయా ప్లాన్‌కు సంబ ంధించిన న్యూస్ అభిమానుల్లో జోష్ నింపుతోంది. ఇంతకీ విషయమేంటంటే రాంచరణ్ ఇక బ్యాక్ టు బ్యాక్ సినిమాలకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చేలా ప్లాన్ చేసుకున్నాడట. ఇందులో భాగంగానే కేజీఎఫ్, సలార్ డైరెక్టర్ ప్రశాంత్ నీల్ డైరెక్షన్‌లో సినిమా చేసే అవకాశాలు న్నాయని వార్తలు హల్ చల్ చేస్తున్నాయి. ఈ ప్రాజెక్ట్ లాంచ్ కంటే ముందు రాంచరణ్ చేతిలో చాలా సమయం ఉండనుండగా.. ఈ టైంలో పలువురు పాపులర్ డైరెక్టర్లతో కథా చర్చలు జరుపాలని నిర్ణయించుకున్నాడని ఫిలింనగర్ సర్కిల్‌లో న్యూస్ ఒకటి టాక్ ఆఫ్ ది టౌన్‌గా మారింది. అన్నీ అనుకున్నట్టు కుదిరితే రాంచరణ్ మరికొన్ని రోజుల్లో తన కొత్త ప్రాజెక్ట్‌పై ప్రకటన కూడా చేయబోతున్నాడని జోరుగా టాక్ నడుస్తోంది. రాంచరణ్ నటిస్తోన్న పెద్ది మార్చి 27న 2026న థియేటర్లలో గ్రాండ్‌గా విడుదల కానుంది.

Published, printed and Owned by Merugu Chandra Mohan Printed at Sahaja publications, H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana.
Published from H.No. 3-455, Journalist Colony, Dammaiguda, Nagaram, Keesara, Medchal Malkajgiri District, Telangana. rni. no: TELTEL/2023/88215